16-8Pg1exHMNWJQE.qxdo/p:16-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:41 AM Page 1


16-8-2025
శనివారం సంపుటి: 31
సంచిక: 196 పేజీలు: 16 వెల: 6.50

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem




శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటనుంచి ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# 'సుదర్శనం' శత్రు దుర్భేద్యం

### బహుళ అంచెలతో దేశ రక్షణ కవచం
### ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్, అమెరికా గోల్డెన్ డోమ్ కంటే ఇది అధునాతనం
### 100 గంటల పాటు పాక్‌ను వణికించిన 'సూపర్ చక్రం'
### స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:** ఇతర అభివృద్ధిచెందిన దేశాల తరహాలోనే దేశ రక్షణ కవచంగా సుదర్శన్‌చక్ర బహుళ అంచెల రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోట బురుజునుంచి మాట్లాడిన మోడీ అత్యాధునిక సమీకృత నిఘా వ్యవస్థ, సైబర్ రక్షణ, భౌతిక దాడులనుంచి ఈ రక్షణ వ్యవస్థ పరిరక్షిస్తుందని పేర్కొన్నారు. మన పౌరుల భద్రతతోపాటు, మన మౌలికవనరుల పరిరక్షణ, శతృదాడులను చాకచక్యంగా ఎదుర్కొనడం వంటివి ఈ రక్షణ వ్యవస్థ మూలశక్తులని అన్నారు. ఉగ్రదాడులుసైతం ఎదుర్కొనే శతృదుర్భేధ్యంగా ఈసుదర్శన చక్ర వ్యవస్థ ఉంటుందన్నారు. ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్, అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ >>2

## దేశ యువతకోసం లక్ష కోట్లతో ప్రణాళిక 2లో


శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు

సూపర్‌సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం
ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి, అభివృద్ధికి అడ్డులేదు
2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి
స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో సీఎం చంద్రబాబు

# బనకచర్లకు కట్టుబడి ఉన్నాం

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమిప్రభుత్వంలోసంక్షేమానికి సాటి లేకపోవటంతో పాటు, అభివృద్ధికి అడ్డు, సుపరిపాలనకు పోటీ కూడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది ఆల్ టైం రికార్డ్ అని అభివర్ణించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ స్వా తంత్ర్య దినోత్సవ వేదిక నుంచి చంద్రబాబు సగర్వంగా ప్రకటించారు. తన ఉద్వేగ >>2

## ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ ఓ పటిష్ట పునాది

### హైకోర్టు సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్
### జాతీయ జెండాను ఆవిష్కరించిన సిజె




**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఉదయం జరిగిన ఈవేడుకలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిధిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చేందుకు ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావులకు శిరస్సు వంచి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ స్వరాజ్యం, స్వపరిపాలన భారతీయుల జన్మహక్కు అంటూ నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య సాధనకై ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వలస వాదుల పాన నుండి భారత దేశాన్నికి విముక్తి కలిగించారన్నారు. నేడు అటువంటి మహానుభావుల అందరినీ స్మరించుకుంటూ శిరస్సు వంచి ప్రణామాలు చేయాల్సిన శుభదినం అన్నారు. ఆ మహానుభావులు దేశానికి చెందిన సేవలను ప్రశంసిస్తూ వారి అడుగుజాడల్లో రాష్ట్ర ప్రజలు అందరూ నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. వారి దేశభక్తి, జాతీయవాదం ప్రస్తుత మరియు రానున్న తరాలవారికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. దేశ సమైఖ్యతను, సమగ్రతను కాపాడేందుకు సరిహద్దుల్లో నిరంతరం పాటుపడుతున్న సాయుధ ధళాల సేవలకు మనం అందరం ఎల్లవేళలా కృతజ్ఞులై ఉండాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ ఒక పట్టిష్టమైన పిల్లరు అని, సమాజంలో ఉత్పన్నమయ్యే వివిధ సమస్యలు, పోటీలు, అంతర్రాష్ట్ర హక్కుల వివాదాలు వంటి సంక్లిష్ట అంశాలను న్యాయవ్యవస్థ ఎంతో సమర్ధవంతంగా పరిష్కరిస్తోందన్నారు. దీంతో న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం విపరీతంగా పెరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగా దేశ ప్రజలందరికీ సమాన న్యాయం, సమానత్వం , స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందజేయాలనే లక్ష్యంలో భాగంగా న్యాయ వ్యవస్థ ఎంతగానో కృషి చేస్తున్నది అన్నారు. ఈ శుభ సందర్భంగా బలమైన, ఐక్యమైన, ప్రగతిశీల భారతదేశ నిర్మాణానికి మనమంతా అంకితమై ఉన్నామనే సంకల్పాన్ని పునరుద్ఘాటించు కోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. >>2

# అన్నగా ఇచ్చే వరం 'ఉచిత బస్సు'

### 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు, మహిళలకు ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం
### 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా కొత్త పథకం అమలు, పాల్గొన్న డి.సిఎం పవన్, మంత్రి లోకేష్ ప్రభృతులు

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు మహర్దశ కల్పించేందుకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శుక్రవారం మరో పథకానికి అంకుర్పాణ చేసారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 'స్త్రీ శక్తి పథకం' శ్రావణ శుక్రవారం అందుబాటులోకి వచ్చింది. దీంతో రాష్ట్రంలో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మానవవనరులశాఖా మంత్రి నారా లోకేష్ పాతి నిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి గుహాల వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు పాల్గొన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ జారీని సీఎం ప్రారంభించారు. ఈ బస్సులో సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్‌లు టిక్కెట్లు కొనుక్కొని ప్రయాణించారు. మొదట టిక్కెట్లు పవన్ కల్యాణ్ కండెక్టరు డబ్బు చెల్లించారు. అయితే ఆ డబ్బు వెనక్కు ఇచ్చేయమని చెప్పి, లోకేష్ తాను ఫేయిర్ చెల్లించారు. అనంతరం మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్‌లు కండెక్టర్ ఇచ్చారు. వారితో కలిసి విజయవాడ పండిట్ నెహ్రూ ఆర్టీసీ బస్‌స్టేషన్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లు బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు.



శుక్రవారం ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి ఓ మహిళకు తొలి టిక్కెట్ ఇస్తున్న సిఎం చంద్రబాబు

**ఉండవల్లి నుంచి విజయవాడ వరకు:** అడుగడుగునా మంగళ హారతులతో మహిళలు ఘనస్వాగతం పలికారు. డీజే, తీన్ మార్ నృత్యాలతో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరిపి కార్యకర్తలు పక్కా జాతర చేశారు. ఉండవల్లి గుహలు, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలెస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి మీదుగా సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సు ప్రయాణం సాగింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ బస్సు ప్రయాణ మార్గంలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. బస్సు ప్రయాణించే ప్రయాణించే మార్గంలో మూడు పార్టీల జెండాలతో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ప్రతీ >>2



## ట్రంప్-పుతిన్ చరిత్రాత్మక భేటీ

### ఉక్రయిన్‌పై రష్యా దండయాత్రకు స్వస్తి పలికేయత్నం
### శాంతి ఒప్పందం దిశగా చర్చలు

**అలాస్కా, ఆగస్టు 15:** మూడేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను నిలిపివేసి శాంతిని నెలకొల్పేందుకు అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేస్తున్న కసరత్తులు షురూ అయ్యాయి. అలాస్కాలోని మారుమూల యాంకరేజి పట్టణంలో ఈ చర్చలు జరుగుతున్నాయి. అటునుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌ఫుతిన్ తన ప్రతినిధిబృందంతో చేరుకోగా ఇటునుంచి ట్రంప్‌తోపాటు పలువురు మంత్రులు సిఐఎ డైరెక్టర్ జనరల్ తదితరులు అలాస్కాకు చేరుకున్నారు. యుద్ధవిరమణ, శాంతినెలకొల్ప డం ఏకైక లక్ష్యంగా జరిగే ఈచర్చలపై ఇపుడు ప్రపంచదేశాలు ఎంతో ఆసక్తితో ఉన్నాయి. జాయింట్‌బేస్ ఆండ్రూస్‌నుంచి అలాస్కాకు బయలు దేరిన ట్రంప్ చర్చలపై తనకు >>2

## మోడీ, చంద్రబాబు బాటలో
# రాష్ట్రం ముమ్ముందుకు..

### వచ్చే నాలుగేళ్లలో రాష్ట్రప్రగతిని మరింత పరుగులు పెట్టిస్తాం
### కాకినాడ వేడుకల్లో డి.సిఎం పవన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 15 ప్రభాతవార్త:** కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిధి గా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. జిల్లా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ పరేడ్ ను తిలకించారు. వివిధశాఖల శకట ప్రదర్శన,చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, విన్యాసాలు చూశారు.సూపర్ సిక్స్ పథకాలు నిరాటంకంగా అమలుకావాలి. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి అంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బలంగా ఉండాలి.అందుకు సుస్థిరతతో కూడిన పాలన అవసరం. కూటమి ప్రభుత్వానికి శాంతి భద్రతల నిర్వహణ మీద,దేశ సుస్థిరత మీద సమగ్ర అవగాహన ఉంది. దేశం లోపల అంతర్గత సుస్థిరతను దెబ్బతీసేవారిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. ఈ విషయంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అర్.డబ్ల్యూ.ఎస్, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఉన్న చీకటి రోజులను స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఎదుర్కొన్నామన్నారు. విభజించు, పాలించు అన్న బ్రిటీష్‌రూల్‌ని వారు అమలు చేస్తే కూటమి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో యునైటెడ్ రూల్ అమలు చేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి-సంక్షేమాలను రెండుకళ్లుగా ముందుకు తీసుకువెళ్తోందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన ఆయన సతీమణి >>2

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'



### సిఎం, డి.సిఎం, ప్రజాప్రతినిధులు హాజరు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్ భవన్‌లో "ఎట్ హోం" కార్యక్రమం ఆహ్లాదక రంగా జరిగింది. రాజ్‌భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికగా సాయంత్రం ఈ కార్యక్రమం కొనసాగింది. ఆహ్వానితులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి >>2

## మన దేశ పవర్ ఫుల్
# మిస్సైల్ మోడీ

### గాంధీజీ మనకిచ్చిన ఆయుధం అహింస
### డబుల్ ఇంజన్ సర్కారుతో విజయవంతంగా తొలిఅడుగు
### స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి నారా లోకేష్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 15:** నేడు మహాత్మా గాంధీ చెప్పిన ఒక్క గొప్ప విషయం నాకు గుర్తుకు వస్తోందని, ప్రపంచంలో ఏ మార్పురావాలని కోరుకుంటున్నావో ఆ మార్పు నీ నుండే మొదలవ్వాలని గాంధీజీ చెప్పారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో మార్పు మన నుండే మొదలు కావాలని లోకేష్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. దేశమంతా కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. జెండా పండుగ నాకు ఒక ఎమోషన్. ఇండిపెండెన్స్ డే అనగానే నాకు నా స్కూల్ డేస్ గుర్తొస్తాయి. ఫ్రెండ్స్ అంతా కలిసి స్కూల్ ను డెకరేట్ చేసే వాళ్ళం. స్కూల్‌లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి తెలుసుకునే వాళ్ళం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బమ్స్‌వచ్చేవి. ఆ మూమెంట్ ఈ రోజు మళ్ళీ నాకు గుర్తొచ్చింది. ప్రపంచంలో ఒకే ఒక్క పవర్ ఫుల్ వెపన్ ఉంది. ఆ వెపన్ పేరే అహింస. ఆ వెపన్ మనకు ఇచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ తాత. అహింస, సత్యం, సహాయ నిరాకరణ, సత్యా గ్రహం అనే సిద్ధాంతాలతో స్వాత్రంత్ర్యం సాధించారు. తెలుగునేలది ప్రత్యేక చరిత్ర >>2

16-8pg2exHMNWJQE.qxd:16-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1





శుక్రవారం విజయవాడలో స్త్రీశక్తి పథకం బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు,చిత్రంలో డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ తదితరులు

# అన్నగా ఇచ్చే వరం 'ఉచిత బస్సు'

>> సెంటర్‌లో థాంక్యూ సీఎం సర్ అంటూ మహిళల నినాదాలతో మంగళగిరి నియోజక వర్గం మార్మోగింది. మహిళలు తాడేపల్లి ప్యాలెస్ వద్దకు పెద్దఎ త్తున చేరుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లు ప్రయా ణించే బస్సుకు ఘన స్వాగతంపలికారు. తాడేపల్లి జగన్ నివాసం సమీపంలో చంద్రబాబు, నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.

ఇక విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ప్రయాణించేందుకు నిర్దేశించిన నూతన బస్సులను డీసీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌తో కలిసి సీఎం ప్రారం భించారు. ఈ బస్సులకు ఆయన జెండా ఊపి ప్రయాణానికి ముందుకుపంపించారు. గతప్రభుత్వ హయాంలో ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయిందన్నారు. మీ సత్యాగ్రహంతో ఆ ప్రభుత్వం కొట్టుకుని పోయిందన్నారు. తమ ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ హిట్ అయిందన్నారు. తమ కీలక వాగ్దానాల్లో మహిళ ఉచిత బస్సు ప్రయాణాన్ని నేటి నుంచి అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

**ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను గౌరవించండి:** ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను మనం గౌరవించాలని, ఏంచేసినా వెనక్కి లాగేందుకు చాలామంది చూస్తున్నారని విమర్శించారు. అమరావతిని ఎడారి అన్నారుని, శ్మశానం అన్నారని మండిపడ్డారు. అమరావతిని గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామన్న సీఎం చంద్రబాబు, త్వరలోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందన్న సీఎం, ప్రభుత్వ కార్యక్రమాలకు పూర్తిగా సహకరించిన బాధ్యత మీదేనని అన్నారు. పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ఓటేశానని ఒకరు కాగితం రాశారని, పులివెందుల ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామన్న తృప్తి ఉందన్న సీఎం, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అన్ని సేవలూ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

**8,458 బస్సుల్లో ఈ పథకం అమలు: డీసీఎం పవన్ కల్యాణ్:** ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్ మాట్లాడుతూ తమది ఇచ్చిన మాట మీద నిలిచే ప్రభుత్వమన్నారు. 8,458 బస్సుల్లో ఈ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఏటా రూ.2,000 కోట్లు ప్రభుత్వం భరించనుందన్నారు. ఎన్నికలహామీని నిలబెట్టుకున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తమ కీలక ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని మహిలలకు మంచిచేయాలనే లక్ష్యంతో తీసుకుని వచ్చామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.

# మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ మోడీ

>>ఉంది. బ్రిటిష్ వాడి తుపాకీకి గుండె చూపిన యోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారు. 'మాకొద్దీ తెల్లదొరతనం" అని నినదించారు గరిమెళ్ల సత్యనారాయణ అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు లాంటి ఎంతో మంది దేశభక్తులు, స్వాతంత్ర్యం సమరయోధులు మన తెలుగు నేలపైనే పుట్టారు. మన సమరయోధుల ఘనకీర్తి దేశానికి తెలిసేలా చేద్దాం. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంకోసం పనిచేద్దాం. గుంటూరు జిల్లాలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మన జిల్లాలోని పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం జరిగింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో ఆందోళనలు జరిగాయి. క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొని తెనాలికి చెందిన ఏడు గురు ప్రాణ త్యాగం చేసారు. మంగళగిరిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు, ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ ఒక మ్యూజియంను ఏర్పాటు చేయబోతున్నాం. స్వాతంత్రోద్యమంలో చెరగని ముస్వతంత్ర పోరాటంలో గుంటూరు నేలది చెరగని ముద్ర. మన జిల్లాకు చెందిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కన్నెగంటి హనుమంతు, పర్వతనేని వీరయ్య చౌదరి, తమనంపల్లి అమృతరావు వంటి ఎంతోమంది దేశభక్తులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. వారందరి సేవలను మనం గుర్తు చేసుకోవాలి. కులం, మతం, ప్రాంతం కంటే దేశం గొప్పది. అందరిలోనూ దేశ భక్తి ఉండాలి. దేశం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఒక్కటి అవ్వాలి. ఈ సందర్భంగా పెహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి మాట్లాడుకోవాలి. పాకిస్థాన్ ఉగ్రవాదులు పెహల్గామ్ లో దాడులు చేసి 26 మంది అమాయకుల్ని చంపేసారు. గత ప్రభుత్వాల మాదిరి మనం కన్నీరు పెట్టుకొని ఇతర దేశాల సహాయం కోసం వెళ్ళలేదు. మన దేశ పవర్‌ఫుల్ మిస్సైల్ మన ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కి సరైన శిక్ష వేసారు. ఆపరేషన్ సిందూర్ తో మన పవర్ ఏంటో ప్రపంచానికి తెలియజేసారు. ఆపరేషన్ సిందూర్ జరిగేప్పుడు కొంతమంది సైనికులను కూడా మనం కోల్పోయాం. అందులో మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్‌ను కూడా కోల్పోయాం. మురళీ నాయక్ తల్లితండ్రిని నేను కలిసాను. వారికి ఒక్కడే కొడుకు. మురళి నాయక్ సైన్యంలోకి వెళ్లడం వారికి ఇష్టం లేదు. మురళి నాయక్‌ను ఆర్మీకి వెళ్లొద్దు, నీకు ఏమైనా అయితే మేము తట్టుకోలేం అన్నారు. అప్పుడు మురళి నాయక్ ఒక్కటే చెప్పాడు. నేను యుద్ధంలో చనిపోతే దేశం మొత్తం మీ కోసం నిలబడుతుంది అని మురళి నాయక్ లాంటి సైనికులు బోర్డర్ లో పోరాడుతున్నారు కాబట్టే మనం ఇక్కడ స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. 5ఏళ్ల అరాచకపాలనలో 30ఏళ్లు వెనక్కి2019 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో చీకటి రోజులు చూసాం. గత ప్రభుత్వం ఐదేళ్ల లో 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడ్రెస్స్ లేకుండా పోయింది. 2024 లో ప్రజలు చరిత్ర సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్ల లో ఎన్డీయే ను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, డిఐజి సర్వశ్రేష్టి త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నజీరుద్దీన్, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లకు కట్టుబడి ఉన్నాం

>> భరిత ప్రసంగంలో సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అమలు చేసిన సామాజిక భద్రత ఫించన్లు మొదలుకుని శుక్రవారం ప్రారంభించిన స్త్రీ శక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వరకు ప్రతి అంశాన్ని వివరించారు. ఫించన్లు, తల్లికి వందనం, దీపం2.0, అన్నదాత సుఖీభవ వంటి పథకాల గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో పాటు తాను చేసిన తొలి సంతకాల అమలును ముఖ్యమంత్రి వివరించారు. అలాగే ఏపీ బ్రాండ్ గురించి పెట్టుబడుల సాధనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు అందించిన సేవలను ఆయా రంగాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోందని తెల్చిచెప్పారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించామన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు. 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా భారతీయులకు, ప్రపంచంలోని తెలుగు వారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన 8దశాబ్దాల కాలంలో దేశంలో అనేక మార్పులు జరిగాయన్నారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా అనేక ఎత్తుపల్లాలను చూసిందని గుర్తు చేశారు. సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు. 2014లో రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడటంతో కొత్త సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగిందని వివరించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీఏ నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చి నిశబ్ద విప్లవాన్ని సృష్టించారని సీఎం తెలిపారు. పేదల సేవల్లో కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూ. 10వేల కోట్లతో అమలు చేస్తున్నామని ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. 47లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు మేర ఈ పథకం ద్వారా అందించామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ, ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరకు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని చెప్పారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చి, 204 అన్నా క్యాంటిన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపుతున్నామన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచి ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించామని చెప్పారు. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించామని చంద్రబాబు వెల్లడించారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తూ, మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించామన్నారు. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చామని స్పష్టం చేశారు. అడవితల్లి బాటల్లో కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టిన మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. ఇమామ్‌లకు 10,000, మోజన్లకు 5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నామన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని చెప్పారు.

ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. నవ్యాంధ్రకు దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని వివరించారు. మన మిత్ర ద్వారా పరిపాలనలో కొత్తదనాన్ని తీసుకొచ్చి 700 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిస్సైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు.

రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లిస్తూ, సముద్రంలోకి వృధాగాపోయే నీటినే వినియోగిస్తామని వివరించారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. బనకచర్ల విషయంలో ప్రభుత్వ విధానాన్ని మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. వరద వచ్చినప్పుడు కిందకు వదిలేస్తున్న వాళ్లు. అదే వరద నీటిని వాడుకుంటే అభ్యంతరం చెప్పడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల విషయంలో చేస్తున్న వాదనల నేపథ్యంలో ఏపీ వాదనను రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా మరోసారి స్పష్టం చేయడం ఆసక్తి పరిణామంగా నిలిచింది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని చంద్రబాబు పంద్రాగస్టు ప్రసంగంలో వెల్లడించారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సీఎం సతీమణి నారా భువనేశ్వరి గ్యాలరీ ఉండి. వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు వేడుకల్లో సీఎం చంద్రబాబును అనుసరించి ఉన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మొత్తం 25 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందచేశారు.

## రాష్ట్రం ముమ్ముందుకు..

>> అన్నా లెజినోవా కొణిదెల అతిథుల గ్యాలరీ నుంచి ఈ వేడుకలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ఉత్తమ సేవా పతకాలు అందజేశారు. గడచిన ఏడాది కాలంలో నా పిఠాపురం నియోజకవర్గంలో రూ.308 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అభివృద్ధి పనులు గురించి వివరించారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వచ్చే నాలుగేళ్లలో మరింత ప్రగతి పదంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

ఈ వేడుకల్లో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, ఇతర ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓ పటిష్ట పునాది

>> భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, ఆదునిక ప్రపంచ దృక్కోణం, దృఢమైన ప్రజాస్వామ్య స్తంభాల బలం ఆధారంగా, ప్రపంచ శక్తిగా అవతరించి, తన అభివృద్ధి మార్గాన్ని స్వయంగా సృష్టించుకుంటూ ముందుకు సాగుతోంది అనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారుఈ వేడుకల్లో భాగంగా అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి మరియు హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పిస్తూ, రాజ్యాంగం ప్రకారం పౌరులందరి హక్కులను పరిరక్షించడంలో మరియు వారికి సమన్యాయాన్ని అందించడంలో న్యాయ వ్యవస్థ చేస్తున్న కృషిని వివరించారు. ఈ వేడుకల్లో పలువురు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, ఏపీ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఏపి లీగల్ సర్వీసెస్ అధారిటీ, ఏపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ యువత కోసం లక్ష కోట్లతో ప్రణాళిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో యువతకోసం రూ.లక్ష కోట్లతో కొత్తప్రణాళిక రూపొందించామని ప్రధాని మోడీ వెల్లడించారు. వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనకింద ఈ పథకం అమలుచేస్తామన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని ప్రైవేటు కంపెనీల్లో కొత్తగాచేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ.15 వేలు ఇస్తామన్నారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదని, సమున్నతంగా నిలబడటం అన్నారు. ఎగుమతిదిగు మతులు, ఆదాయ వ్యయాలేకాదని, మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చెప్పిందన్నారు. భారత్ తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్‌మోడ్‌లో ఉందని, టెక్నాలజీకోసమో, సాయంకోసమే భారత్ అర్థించడంలేదని, సెమికండక్టర్లుసహా అనేక విషయాల్లో సొంతకాళ్లపై నిలుస్తాందన్నారు. 50-60 ఏళ్లక్రితమే వీటి తయారీ ఆలోచన ఉందని, త్వరలో మేడిన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తుతాయని మోడీ వివ రించారు. అన్ని రంగాల్లోను సంస్కరణలు తెస్తున్నామని, జిఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి సవరణచేసామని, దీపావళిలోపు కొత్త సంస్కరణలు వస్తాయన్నారు.

## నీట్ ర్యాంక్ సాధించిన దివ్యాంగ విద్యార్థికి లోకేష్ సాయం

**విజయవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో ఐటీ, ఎన్ఐటీ ర్యాంకర్లకు ఇంటర్ మార్కుల మెమో విషయంలో తలెత్తిన ఇబ్బందులపై తక్షణమే స్పందించి 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు నీట్ ర్యాంకర్‌కు అండగా నిలిచారు. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్‌లో ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ కింద ఇంగ్లీష్ ఎంచుకోకుండా మినహాయింపు ఉంది. వైద్య విద్యాకోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీ యస్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో దివ్యాంగ కేటగిరీలో 1174వ ర్యాంక్ సాధించిన హరిహర బ్రహ్మరెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించే అవకాశం ఉంది. ఈనెల 19న కౌన్సిలింగ్ కు హాజరుకావాల్సి ఉంది. అయితే నీట్ నిబంధనల ప్రకారం ఇంటర్‌లో తప్పనిసరిగా ఇంగ్లీష్‌ను ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్‌గా ఎంచుకోవాలి. ఇంటర్ మార్కుల మెమోలో ఫస్ట్ లాంగ్వేజ్ అనే కాలమ్ వద్ద (ఎగ్జెంప్టెడ్) అని ఉండటంతో మెడికల్ సీటు కోల్పోతామని విద్యార్థితో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ మంత్రి లోకేష్ ను ఆశ్రయించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి గతంలో ఐటీ, ఎన్ఐటీ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీస మార్కులు 35 కలుపుతూ జారీ చేసిన ప్రత్యేక జీవోద్వారానే బైపీసీ విద్యార్థికి కూడా మార్కుల మెమోలో కూడా కనీస మార్కులు కలిపి సమస్యను పరిష్కరించారు.



శుక్రవారం ఎట్‌హోం కార్యక్రమంలో పాల్గొని ముచ్చటించుకొంటున్న సిఎం, డిసిఎం సతీమణులు

# 'సుదర్శనం' శత్రు దుర్భేద్యం

>> డోమ్ వ్యవస్థలకంటే అధునాతన వ్యవస్థలతో సుదర్శన్‌చక్ర వ్యవస్థ ఉండగదలని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పటికే సమీకృత ఎయిర్‌కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఎసిసిఎస్) పనిచేస్తోందని, అందువల్లనే 100 గంటలపాటు ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్ క్షిపణులు మనల్ని ఏమీచేయలేకపోయా యయన్నారు. అయితే సుదర్శన్‌చక్ర మిషన్ ఒక హిందూ సైద్ధాంతిక వ్యవస్థల ప్రకారం ఏర్పాటయింది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు జయద్రుడిని వధించేం దుకు వీలుగా సూర్యునిపైకి సుదర్శన చక్రాన్ని రక్షణ వలయంగా శ్రీకృష్ణుడు ప్రయోగించారని, ఇపుడు అదే తరహా రక్షణ వ్యవస్థలో మన రక్షణ వ్యవస్థకు సుదర్శన చక్ర నిలుస్తుందన్నారు. అందుకే ఈ మిషన్‌కు 'సుదర్శన్ చక్ర' అని పేరుపెట్టామన్నారు. 2035నాటికి మనం ఈ సుదర్శన చక్ర వ్యవస్థను మరింత విస్తరించి శక్తివంతంచేసి మరింత ఆధునీకకరణచేసే రక్షణ చక్రంగా మారుస్తామన్నారు. ఈ మొత్తం వ్యవస్థ భారత్‌లోనే తయారీ అనంతరం రూప కల్పన, ఏర్పాటు ఉంటుందని, ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనంగా సుదర్శన్‌చక్ర నిలుస్తుందన్నారు. ఈ వ్యవస్థతో ప్రతిపౌరుడు కూడా పూర్తిభద్రతతో ఉంటాడన్న భరోసా ఇచ్చారు. ఒక రక్షణ కవచంగానే కాకుండా శత్రుదాడులను శక్తివంతంగా అడ్డుకుంటుందన్నారు. సైబర్ ముప్పునుకూడా అరికడుతుంది. హ్యాకింగ్; పిషింగ్ వంటివి ఇక ఎంతమాత్రం వీలుకాదు. రక్షణరంగ పరిశోధన ఏజెన్సీలు, మిలి టరీ, ప్రైవేటు రంగ సృజనాత్మక పరిశోధనలతో కూడుకుని ఈ వ్యవస్థ ఉందని మోడీ చెప్పారు. పహల్గావ్ ఉగ్రదాడి తర్వాత నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో సుమారు 100 గంటలపాటు పాకిస్తాన్ మన మిలిటరీబేస్‌లను ధ్వంసచేయాలని చూసిందని, భారత్ యుద్ధవిమానాలను కూల్చాలని చూసిం దని, భారత పట్టణాలు, నగరాలను ధ్వంసంచేసే కుట్రలుచేస్తే భారత్ ప్రస్తుతం ఉన్న గగనతల రక్షణ వ్యవస్థతో నిర్వీర్యంచేసిందన్నారు. ఇపుడు వస్తున్న సుదర్శన చక్ర వ్యవస్థవల్ల మన విద్యుత్‌గ్రిడ్‌లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, ఆహార జలవనరుల సరఫరా, మెడికల్‌కేర్, రక్షణ వ్యవస్థలు వంటివాటికి పూర్తి రక్షణ లభిస్తుందన్నారు. ఆపరేషన్‌సిందూర్‌లో ఐఎసిసిఎస్ కీలకపాత్ర పోషించింది. పాకిస్థాన్ కుట్రలను నిర్వీర్యంచేసిందని ప్రధానిమోడీ చెప్పారు. ఆర్మీలోని గగనతల రక్షణ వ్యవస్థలను జోడించడం, ఎయిర్‌పోర్స్, నేవీని ఒకే వ్యవస్థగొడుగులోకి తీసుకువచ్చింది. ట్రాకింగ్, నిర్మూలించడం ఇపుడు తేలిక అయింది. రాడార్లు, నిఘా వ్యవస్థలైన అవాక్స్, యుద్ధవిమానాలను సైతం ట్రాక్‌చేసే సత్తా ఈ ఐఎసిసిఎస్‌కు ఉంది. ముప్పు తీవ్రతను బట్టి ఆర్మీ, ఇతర వ్యవస్థలన్నింటినీ అప్పటికప్పుడు సిద్ధంచేయగల సత్తా ప్రస్తుత ఐఎసిసిఎస్‌కు ఉందన్నారు. మన సుదర్శనచక్ర తరహాలోనే అమెరికా గోల్డెన్‌డోమ్ ఏర్పాటు చేస్తోంది. గగనతల క్షిపణి రక్షణవ్యవస్థను రూపొందిస్తుంది. అమెరికాతోపాటు కెనడాకూడా ఇదే డోమ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నది. అమెరికా 175 బిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని చెపుతున్నారు. ఇప్పటికే ఇలాంటి వ్యవస్థలు రష్యా, చైనాలకు ఉంది. హెచ్‌ఆర్9 దీర్ఘకాలిక ఉపరితలంనుంచి గాలిలోనికి, యాంటి బాలిస్టిక్ క్యాపబల్ సిస్టమ్‌లు పాక్, మొరాకో, ఈజిప్టు, తుర్క్‌మెనిస్తాన్; ఉజ్బెకి స్తాన్‌లకు విక్రయించింది. అయితే వీటన్నింటికంటే మరింత శక్తివంతంగా భారత్ సుదర్శన్ చక్ర వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నట్లు ప్రధానిమోడీ అన్నారు.

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

>> సమీరా నజీర్ తేనీటి విందు ఇచ్చారు. సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయన సతీమణి అన్నా లెజినివాసహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ దంపతులు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు గద్దె రామోహన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఇతర సీనియర్ అధికారులు, పద్మ పురస్కార గ్రహీతలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ జీ. లక్ష్మీశ, ఇతర క్రీడాకారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, కళాకారులు, ఇతర ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు. ఆహుతులందరిని గవర్నర్ స్వయంగా ఒక్కొక్కరి దగ్గరకు వెళ్ళి గవర్నర్ పలుకరించారు. ఈ కార్యక్రమం జాతీయగీతం నేపథ్య సంగీతంగా ఆరంభమైంది.

## ట్రంప్-పుతిన్ చరిత్రాత్మక భేటీ

>> ఎంతో నమ్మకం ఉందని ఇదే ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు జరుపుతున్న కీలక చర్చలని పేర్కొన్నారు. చర్చలు సజావుగా సాగకుంటే ఒక్కనిమిషానికే వెనక్కి వచ్చేస్తామని, అలాకాని పక్షంలో 20 గంటలపాటు అయిన చర్చలు కొనసాగుతాయన్నారు. ఆయనతోపాటు ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్, విదేవాంగ మంత్రి మార్కో రుబియో, వాణిజ్యమంత్రి హోవర్డ్ లుత్నిక్, సిఐఎ డైరెక్టర్ జాన్ ర్యాట్‌క్లిఫ్ తదితరులున్నారు. నిపుణుల అంచనాలప్రకారం కనీసం ఆరేడు గంటలపాటు సాగుతాయని రష్యా క్రెమ్లిన్‌ప్రతినిధి తెలిపారు. సమావేశం సామరస్యంగానే కొనసాగుతుందని భావిస్తున్నట్లు క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రి పెష్కోవ్ అన్నారు. పుతిన్; ట్రంప్ ముఖాముఖి చర్చలు ఏడేళ్లలో మొదటిసారి జరుగుతున్నాయి. అంతకుముందుఐదుగురు అమెరికా అధ్యక్షులతో భేటీ అయిన అనుభవం పుతిన్‌కు ఉంది. ట్రంప్ లక్ష్యం ముందు ఉక్రెయిన్‌పై దాడులు వెంటనే నిలిపివేయాలని భావిస్తున్నారు. అనంతరం రష్యా ప్రతిపాదనలు, డిమాండ్లు, ఉక్రెయిన్‌వైపు నుంచి వచ్చే డిమాండ్లు, ప్రతిపాదనలపై చర్చలుకొనసాగుతాయని చెపుతున్నారు. యుద్ధవిరమణకు ఇదే సరైన అదను అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటనపైనే ఎంతో ఆసక్తిగా ఉన్నామని అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్స్కీ అన్నారు. ముఖాముఖి చర్చల్లో యుద్ధవిరమణపైనే కీలకంగా ఉంటుంది. అలాస్కాలోని మారుమూల యాంకరేజి పట్టణంలో జరుగుతున్నాయి. యుద్ధం ప్రారంభించిన తర్వాత మొదటిసారి పుతిన్ పాశ్చాత్యదేశ పర్యటనకు వస్తున్నారు. పుతిన్ అంగీకరించని పక్షంలో పరిస్థితులు వెనువెంటనే మారిపోతాయని మరిన్ని ఆంక్షలు ఉంటాయని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అలాగే పుతిన్ అంగీకరించకపోతే భారత్‌పై మరిన్ని సుంకాలు వేస్తామని ఆర్థికమంత్రి బెస్సెంట్‌కూడా హెచ్చరించిన సంగతి తెలిసిందే. అలాగే జెలెన్స్కీ కూడా రష్యా ఆక్రమించిన ప్రాదేశిక ప్రాంతాన్ని అప్పగించేందుకు జెలెన్స్కీ కూడా అంగీకరించడంలేదు. ఈతరుణంలో ఇపుడు ఫేస్‌టుఫేస్ జరిగే చర్చలపైనే ప్రపంచమంతా ఆసక్తితో ఎదురుచూస్తోంది.

## ప్రకాశం బ్యారేజ్ వద్దన తగ్గుతున్న వరద

**విజయవాడ. ఆగస్టు 15, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆనకట్టకు 5,39,473 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.

## వారం - వర్జ్యం

16-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
అష్టమి రా.9.35
భరణి ఉ.6.05, కృత్తిక తె.4.38
వర్జ్యం : మ.12.14-మ.3.14
దు.తె.5.52-7.31
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**మిథునం:** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. పెద్దల సలహాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** సెంటిమెంటు వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. వస్తు కొనుగోలు చేస్తారు.

**సింహం:** ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు అనుకూలంగా వుంటుంది.

**కన్య:** ఇంటా బయటా మీదే పైచేయిగా వుంటుంది. నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు.

**తుల :** సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి. రెండు మూడు విధాలుగా ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం.

**మీనం:** ఎన్ని సమస్యలు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగి అనుకున్న కార్యాన్ని విజయవంతంగా పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-08Pg3exHMNWJQEL.qxd:16-08Pg3exHMNWJQEL.qxd 1/1/02 6:32 AM Page 1



# నెల్లూరులో 492 ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం



బస్సుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు

ఉచిత బస్సులు ప్రారంభించిన మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త-విద్య :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వి ఆర్ సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా కొనసాగిన ర్యాలీలో దారిపొడుగున ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు హర్షద్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్ టి సి జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ తదితరులు బస్ లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించిన 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో సరాసరిన ప్రతిరోజు 61 వేలమంది మహిళలు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ పథకం అమలు ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు సంక్షేమం అందించే ప్రక్రియలో వెనుకాడేది లేదన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రివర్యులు లోకేష్ నాయకత్వంలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకోసమే పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూసామన్నారు.

## ఉత్తమ అధ్యాపక అవార్డుల మార్గదర్శకాల్లో మార్పులు

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుల మార్గదర్శకాలను ఉన్నత విద్యాశాఖ సవరించింది. కొత్తగా నామినేట్ చేసే విధానాన్ని తీసుకొచ్చింది. ముగ్గురు రెగ్యులర్ అధ్యాపకులు ఎవరి పేరునైనా ఈ అవార్డుకు ప్రతిపాదించేందుకు అవకాశం కల్పించింది. మొత్తం వెయ్యి మార్కులకు ప్రతిభను లెక్కించి ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఇందులో 800 మార్కులు భోధన,ఇతర కార్యక్రమాలకు, 200 మార్కులు ఇంటర్వ్యూలు ఉంటాయి. విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఈ అవార్డుల కమిఈకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. జెఎన్‌టీయూ(అనంతపురం), ఆదికవి నన్నయ వీసీలు సభ్యులుగా ఉంటారు. కళాశాల అధ్యాపకుల కమిటీలో కళాశాల విద్యాశాఖ డైరెక్టరేట్ జేడీ తదితరులు ఉంటారు.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభం

### బస్సులో ప్రయాణించిన మంత్రి 'కొండపల్లి'

**గజపతినగరం (విజయనగరం జిల్లా), ఆగస్టు 1 ప్రభాతవార్త :** "కూటమి ప్రభుత్వ తమ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా శుక్రవారం 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. విజయనగరం నుంచి ఉచిత బస్సులో మహిళ ప్రయాణికులతో పాటు ప్రయాణం చేసి సాయంత్రం గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేరుకున్నారు. మహిళలు కాంప్లెక్స్ ఆవరణంలో పెద్ద ఎత్తున ప్లే కార్డ్స్‌తో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మహిళలు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం ఒక్కొక్క హామీను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రయాణ ఖర్చు తగ్గి, రోజువారీ జీవనంలో ఎంతో మేలు జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు నిర్భయంగా, ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చన్నారు.ఇది మహిళల ఆర్థిక భారం తగ్గించడమే కాక, వారి స్వావలంబనకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యులు పడాల అరుణ, బిజెపి జాతీయ సభ్యుల రెడ్డి పావని,పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, జి.గోవింద, వైకుంఠం ప్రదీప్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇఎపి సెట్ ఇంజినీరింగ్ రెండో విడత ప్రవేశాల కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానికత అంశంపై న్యాయస్థానం ఆదేశాలు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఈఏపీ సెట్ ఇంజనీరింగ్ రెండో విడత ప్రవేశాల కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. ఇంజనీరింగ్‌లో మొత్తం 77.72% సీట్లు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో కలిపి 1,53,964 సీట్లు ఉండగా 1,19,666 సీట్లు నిండాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 8,112 సీట్లకు గాను 6,751 సీట్లు భర్తీ కాగా ప్రైవేటు వర్సిటీల్లో,12,126 సీట్లలో 11 వేలు నిండాయి. ప్రైవేటు కళాశాలల్లో 1,33,726 సీట్లు ఉండగా 1,01,915 సీట్లు భర్తీ అయ్యాయి. అన్నింటిలో కలిపి 34,298 సీట్లు మిగిలాయి. క్రీడా కోటాకు సంబంధించి 677 సీట్లను కేటాయించలేదు.

శాప్ నుంచి సర్టిఫికెట్ల పరిశీలన పూర్తికానందున దీన్ని వాయిదా వేశారు. రెండో విడత కౌన్సిలింగ్‌లో కోర్సులు,కళాశాలలను మార్చుకునేందుకు 28,735 మంది సైడింగ్ తీసుకున్నారు. తుది విడత కౌన్సిలింగ్‌లో 14,409 మందికి సీట్లు కేటాయించారు.

## సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్

### మహిళలకు వరం ఉచిత బస్సు ప్రయాణం: మంత్రి మండిపల్లి



**కడప, ఆగస్టు 15, ప్రభాతవార్త బ్యూరో** ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు వరం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకాన్ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం రాయచోటిలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం మహిళలకు తమ ప్రభుత్వం ఇచ్చే గౌరవమని అభిప్రాయపడ్డారు. మహిళ సాధికారత కోసమే సిఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా వెలుగు, ఆర్టీనరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్ ఐడిలలో ఏదో ఒకటి చూపించి కండెక్టర్ ఇచ్చే జిరో ఫేర్ టికెట్‌తో ప్రయాణం చేయవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలోని మొత్తం 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చని మంత్రి తెలిపారు. ప్రయాణాలకు అయ్యే ఖర్చును మహిళలు ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. అందుబాటులో ఉన్న బస్సులతో మొదలుపెట్టి అవసరం మేరకు భవిష్యత్తులో పల్లెవెలుగు కొత్త ఏసి బస్సుల్లో కూడా ప్రయాణించేందుకు వీలుగా సిఎం చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లులకు తల్లికి వందనంతో పాటు దీపం2లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని తెలిపారు. ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మహిళలు రథసారదులుగా ఉండాలన్న ఉద్దేశంతో మహిళల అభివృద్ధి కోసమే అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు.

## స్వాతంత్ర్యదినోత్సవాన ఆకట్టుకున్న అశ్వప్రదర్శన

**తిరుపతి,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో 79వ స్వాతంత్ర్యదినోత్సవాన శుక్రవారం ఉదయం టిటిడి కళాశాలల ఎన్‌సిసి విద్యార్థులు అశ్వాలతో ప్రదర్శన ఆకట్టుకున్నాయి. లెఫ్టనంట్ కల్నల్ అనుఫ్ ఆధ్వర్యంలో గుడ్‌లక్, రోమన్‌ఫ్లేమ్, గగన్, ఫైటర్, రాణిఝాన్సీ, బ్లోరి పేర్లున్న అశ్వాలతో ఎన్‌సిసి క్యాడెట్లు పలు విన్యాసాలు చేశారు. మొదటగా జాతీయజెండా, టిటిడిజెండాలను ప్రదర్శించారు. క్యాడెట్లు అశ్వాలపై పరేడ్‌మైదానం చుట్టూ తిరుగుతూ చేసిన విన్యాసాలు అలరించాయి. టిటిడి నిఘాభద్రత విభాగం ఆధ్వర్యంలో పోలీసు జాగిలాల ప్రదర్శన కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# తిరుమల సమాచారం

## సాంకేతిక ప్రపంచంలో ఆధ్యాత్మిక మానవీయ విలువలు పెంపొందించాలి

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సాంకేతిక ప్రపంచంలో ఆధ్యాత్మిక మానవీయ విలువను పెంపొందించాల్సిన బాధ్యత ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంపై ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. అందుకనుగుణంగా టిటిడి లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి విలువలతో వ్యవస్థను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల్లో శుక్రవారం ఉదయం గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి స్ఫూర్తితో విలువలతో కూడిన వ్యవస్థలో భక్తులందరికీ నిస్వార్థంగా సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో టిటిడి ఎన్నో నూతన కార్యక్రమాలు చేపట్టిందని, భక్తుల కోసం నిరంతరాయంగా కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే పనిచేస్తూ భక్తుల నుండి మన్ననలు చూరగొనాలని ఆయన సూచించారు. అంతకుముందు అదనపు ఇఒ వెంకయ్యచౌదరి టిటిడి భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన విద్యార్థులుకు, సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, వెంకటయ్య, సోమన్నారాయణ, విఎస్ఒ రామ్‌కుమార్, పిఆర్ఒ నీలిమ, ఉద్యోగులు, భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తులకు అందుబాటులోకి పద్మావతిసదనం వసతిగృహాం

### - ప్రారంభించిన ఛైర్మన్ నాయుడు



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దాతల సహకారంలో విరాళాలతో నిర్మించిన పద్మావతి సదనం అతిధిగృహాన్ని శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రప్రభుత్వ స్పెషల్ సిఎస్ ఎంటి కృష్ణబాబుతో కలసి ప్రారంభించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం వెనుకవైపు 6 గదులతో నిర్మితమైన ఈ విశ్రాంతి భవనం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. విశాఖపట్నంకు చెందిన దాత మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ టి.శ్రీనివాసరావు ఈ అతిదిగృహాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దాతను టిటిడి ఛైర్మన్ నాయుడు అబినందించారు.

## అంకితభావంతో భక్తులకు సంతృప్తికర సేవలు

### - టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు అత్యంత అంకితభావంతో ఉద్యోగులు సేవలందించాలని, తిరుమల యాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కలిగించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. సామాన్యభక్తులకు సాంకేతిక పరిజ్ఞానంతో మరింత తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. టిటిడి సమాచారాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు భక్తులకు చేరవేయడంలో మీడియాప్రతినిధుల పాత్ర కీలకంగా ఉందని అభినందనలు తెలిపారు.

## సర్వదర్శనానికి 24గంటలుపైనే



**తిరుమల,ఆగస్ట్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం వరుససెలవుల రద్దీ నేపధ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వారాంతసెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. శుక్రవారం ఉదయానికి తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్ లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 24గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. వెలుపల క్యూలైన్లలో భక్తులకు భద్రతతోబాటు సౌకర్యాల కల్పనలో సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారిసేవకులు నిమగ్నమయ్యారు. సాయంత్రానికి 43వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు సంతృప్తికరంగా వీలైనంత త్వరగా ఆలయంలోపల దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వీయపర్యవేక్షణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్ సహకారంతో ప్రశాంతంగా దర్శనం చేసుకుంటున్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులందరికీ అందాలి: సిఎస్ విజయానంద్



జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న సిఎస్ కె.విజయానంద్

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలోని పేదల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేయడం జరుగుతోందని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు.ఆయా పథకాల ప్రయోజనం గ్రామ స్థాయి వరకూ అర్హులైన వారందరికి అందాలన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన వేడుకలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతిపిత మహాత్మాగాంధి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన తదుపరి మువన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సిఎస్ మాట్లాడుతూ ముందుగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభా కాంక్షలు తెలిపారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు అనేకమంది తమ ప్రాణ త్యాగాలు చేశారని ఆ మహనీయులందరి త్యాగాలను మనందరం ఒకసారి స్మరించుకోవాల్సిన శుభదినం నేడని పేర్కొన్నారు.జాతిపిత మహాత్మాగాంధి,రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్,త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య,అల్లూరి సీతారామ రాజు వంటి మహనీయులతో పాటు ఆనాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు వారి త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిద్దామని చెప్పారు. సమాజంలోని పేదల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేయడం జరుగుతోందని ఆయా పథకాల లబ్దిని గ్రామ స్థాయి వరకూ అర్హులైన ప్రతి లబ్దిదారునికు సక్రమంగా చేరేలా మనం అందరం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని సిఎస్ విజయానంద్ పిలుపునిచ్చారు.పేదరికం నిర్మూలనే లక్ష్యంగా సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించే ఉద్యేశ్యంతో ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ ను ప్రారంభించడం జరిగిందని ఆకార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు,ఉద్యోగులు కృషి చేయాలని సిఎస్ సూచించారు.

పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళి మనుగడకు ముప్పుగా తయారౌతున్న ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారీగా తగ్గించేందుకు 2026 జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఎపిని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.

## ఆలయాలు, మసీదుల వద్ద రెప రెప లాడిన 'తిరంగా ఝుండా'

### సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శుక్రవారం ఆలయాలు, మసీదుల వద్ద తిరంగాఝుండా ఊంచా రహే హమారా' అన్నట్లు మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులు,కార్యకర్తలతో కలసి ఆనందోత్సాహాలతో నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉలమ నాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ వారం రోజులుగా విద్యావంతులతో సమావేశాలు జరిపి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది.వారం రోజుల పాటు జమియతుల ఉలమ సేవా సమాజం తరఫున నిర్వాహకులు ముఫ్తీనయిం సాహెబ్ ప్రతి మసీదు వద్ద జాతీయ జెండాను ఎగుర వేయాలని సూచించారు. సమయం సూచించారు. తరువాత జామియా మస్‌జిద్ వద్ద కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని అక్కడకు అన్ని మసీదుల ముస్లింలు హాజరు కావాలని సూచించారు. రామచంద్రాపురంలోని మదరసాలో నిర్వాహకులు హాఫీజే ఖుర్ ఆన్ నసీం అఖ్తర్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురు వేసి వందన స్వీకారం చేసారు.జామియా మస్‌జిద్ వద్ద జరిగిన కార్యక్రమాలు విన్నూత్నంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు జిల్లా సదర్ ముఫ్తీ నయిం సాహెబ్‌లు పర్యవేక్షణలో జెండా ఎగురవేసారు.ఈ ప్రాంతం మువ్వన్నెల జెండాలతో,బెలూన్‌లతో రెప రెప లాడించారు.ఈ కార్యక్రమాల్లో జామియా మస్‌జిద్ అధ్యక్షులు బిఎస్ అక్రమ్‌సాహెబ్,శ్రీకాళహస్తి ఖాజీ సాహెబ్ మొహిద్దీన్ షరీఫ్ మౌలానా రైహాన్‌సాహెబ్ మౌలాన మహబూబ్‌బాషాసాహెబ్ మౌలాన ముహమ్మద్ అలి,అంజద్‌సాహెబ్,అబ్దుల్ కలాం చాన్‌బాషా,ఎస్ ఆర్ రఫీల సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## జల వివాదాల కమిటీకి పేర్లు ప్రతిపాదించండి

### - రాష్ట్రానికి కేంద్ర జలశక్తి శాఖ లేఖ

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేసే కమిటీ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి సభ్యుల పేర్లు తెలియచేయాలని కేంద్ర జలశక్తి శాఖ కోరింది. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌కు కేంద్ర జలశక్తి శాఖ సంయుక్త కార్యదర్శి ప్రదీప్‌కుమార్ అగర్వాల్ గురువారం లేఖ రాశారు.'జులై 16న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తాజా జల వివాదాలపై చర్చించారు. పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు అధికారులు,నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని అంగీకరించారు. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాలతో పాటు కేంద్రం నుంచి సభ్యులను నామినేట్ చేయాలని నిర్ణయించారు. కాని సభ్యులుగా ఎవరిని నియమించాలో ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. ఏపీ వెంటనే కమిటీ సభ్యుల పేర్లను తెలియచేయాలి' అని లేఖలో కోరారు.

## ఎఐ సాంకేతికతతో మరింత త్వరగా శ్రీవారి దర్శనం

### - ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఎస్వీమ్యూజియం అభివృద్ధి

#### - స్వాతంత్ర్యదినోత్సవాన టిటిడి ఛైర్మన్ నాయుడు, ఇఒ శ్యామలరావు



**తిరుపతి,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న తరుణంలో,కృత్రిమమేధ(ఎఐ)సాంకేతిక సహాయంతో మరింత త్వరగా భక్తులకు గోవిందుని దర్శనం చేయించేలా కార్యాచరణ సిద్ధంచేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. అశేషసంఖ్యలో భక్తులకు సేవలందిస్తున్న టిటిడి అధికారులు, ఉద్యోగులు, భద్రత సిబ్బంది,అర్చక సిబ్బంది,శ్రీవారిసేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి యావత్ ప్రపంచానికి శాంతిసౌఖ్యాలు ప్రసాదించాలని ప్రార్థించానన్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం టిటిడి పరిపాలనభవనం ప్రాంగణంలో టిటిడి ఇఒ శ్యామలరావుతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయుడు తెలిపారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు చూస్తున్నామన్నారు. భారగతదేశం ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడుతుందని తెలిపారు. ఈ శుభసమయంలో శ్రీనివాసుడు అందరికీ సకలశుభాలు కలగజేయాలని ప్రార్థిస్తున్నానన్నారు. తిరుమలలో అన్నప్రసాదాల నాణ్యత, లడ్డూల నాణ్యత పెంచి ఎక్కువమంది భక్తులకు అందిస్తున్నామన్నారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో ప్రతి మూడుగంటలకు ఒకసారి అన్నప్రసాదాలు, చిన్నపిల్లలకు పాలు అందిస్తున్నామన్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలోని ఎస్వీమ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామన్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఉదయం జారీచేసి సాయంత్రం దర్శనం చేయిస్తున్నామని తెలిపారు. తిరుమలలో కల్యాణకట్టను అత్యాధునికంగా దశలవారీగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామాన్నారు. యాంటీడ్రోన్ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. నాలుగుకేంద్ర పాలిత ప్రాంతాలు, 15 రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదాల మేరకు ఆయారాష్ట్రాల రాజధానుల్లో ఆలయాల నిర్మాణం చేపడతామన్నారు. శ్రీవారిసేవ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు .నిత్యకైంకర్యాలను జీయ్యంగార్ల, ఆగమశాస్త్రనిపుణుల సలహా మేరకు ఆగమోక్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

16-08pg6exHMNWJQE.qxd:16-08pg6exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1



# రైల్వేలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 15,ప్రభాతవార్త** దేశ స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన త్యాగధనుల,మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరిగాయి. డిఆర్ఎం సిఎస్ గుప్తా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి రైల్వే రక్షకదళం, రైల్వే పాఠశాల విద్యార్థులు, భారత స్కౌట్,గైడ్స్ సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ కార్మికులకు పంపిన సందేశాన్ని, డివిజన్ సాధిస్తున్న ప్రగతి ఫలాలను వివరించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ జివి గోపాల్ రెడ్డి,డిఎస్‌సి ఆకాష్ కుమార్ జైశ్వాల్, రైల్వే మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు మమతా గుప్తా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, హెచ్ఎల్ఎన్ ప్రసాద్,మనోజ్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, వీరయ్య,వై. సందీప్,మంగాచార్యులు, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్,డిఆర్ఎం పేషీ సిబ్బంది టి.సాయి ప్రసాద్ రావు,గిరీష్ కుమార్,రవీంద్ర, సాయి,భాస్కర్ రావు, వివిధ విభాగాల సీనియర్ సబార్డినేట్లు,డిపో ఇంచార్ జ్‌లు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రైల్వే ఎస్‌సి కార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో రైల్వే ఎస్‌సి రాహుల్ మీనా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఐఆర్‌పిలు బివి నాగేష్‌బాబు,బివి రమణ తదితరులు పాల్గొన్నారు. రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో డివిజనల్ కార్యదర్శి యస్ విజయ కుమార్,ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో డిఎస్ ప్రభాకర్,రైల్వే ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్‌లో అధ్యక్షుడు సాయిబాబా,డీజిల్ షెడ్, రైల్వేకోర్టు,స్టేషన్,రైల్వే ఉన్నత పాఠశాలలతో పాటు రైల్వేకు చెందిన విభాగాలకు చెందిన డిపోలలో త్రివర్ణ పతాకాని న్ని ఆవిష్కరించారు.

# పక్కాగా సూపర్ సిక్స్ పథకాలు అమలు

## - మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## - ఆర్టీసి బస్టాండ్ నుండి కాణిపాకం వరకు ప్రయాణించిన మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు



చిత్తూరులో స్త్రీ శక్తి మహిళల ఉచిత అర్టీసీ ప్రయాణం పథకంను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు

**చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేయడానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. చిత్తూరు అర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలతలతో కలిసి స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మహిళలతో కలిసి చిత్తూరు అర్టీసీ బస్టాండ్ నుండి బస్సులో కాణిపాకం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం మహిళలు, ఆడపిల్లలు, ట్రాన్స్‌జెండర్లకు అర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ కార్యక్రమంను ప్రారంభిస్తున్నామన్నారు.

ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.8 కోట్ల మంది మహిళలు, ఆడపిల్లలు, ట్రాన్స్ జెండర్లకు ఐదు రకాల అర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, ఇతర తెలుగుదేశం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నీట్ యూజి తాత్కాలిక ప్రాధాన్య జాబితా విడుదల

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని ప్రభుత్వ,ప్రైవేటు వైద్య,దంత కళాశాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్/బీడీఎస్ కోర్సుల ప్రవేశానికి విజయవాడ లోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తాత్కాలిక ప్రాధాన్య జాబితాను గురువారం రాత్రి విడుదల చేసింది. ప్రవేశాలకు దాదాపు 14వేల పైచిలుకు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో విశ్వవిద్యాలయానికి రాగా,ఇందులో అర్హత లేని అభ్యర్థుల జాబితా,రుసుము చెల్లించి, ధరఖాస్తులు సమర్పించని వారి జాబితా,ధరఖాస్తుల పరిశీలన పెండింగ్‌లో ఉన్న అభ్యర్థుల జాబితాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఈ తాత్కాలిక ప్రాధాన్యక్రమంలో అభ్యంతరాలుంటే అభ్యర్థి లాగిన్ ఐడీ ద్వారా తెలియచేయాలని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. పీజీ డెంటల్ (ఎండీఎస్) సీట్ల కేటాయింపు రాష్ట్రం లోని దంత వైద్య కళాశాల్లో పిజీ డెంటల్ (ఎండీఎస్) కోర్సుల ప్రవేశానికి ఎన్టీ ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్వహించిన మూడో విడత కౌన్సిలింగ్(మాప్‌అప్) సీట్ల కేటాయింపుల వివరాలను గురువారం వెల్లడించారు. కన్వీనర్ కోటా కౌన్సిలింగ్‌కు 198 సీట్లను అందుబాటులో ఉంచగా 183 కేటాయించామని, యాజమాన్య కోటాలో 232 సీట్లను అందుబాటులో ఉంచగా 136 సీట్లు కేటాయించినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. సీట్లు పొందిన అభ్యర్థులు ఆయా కళాశాలల్లో ఈ నెల 20న మధ్యాహ్నం 3 గంటల్లోగా చేరాల్సి ఉంటుంది.

# మద్యం బార్లకు టెండర్లలో పాల్గొనం

## - మద్యం దుకాణాలకు పర్మిట్‌రూమ్‌లిస్తే నష్టమే

## - తిరుపతిలో రాష్ట్ర బార్ల అసోసియేషన్ నేతలు



**తిరుపతి,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మద్యం బార్ల విధానం అమలువల్ల బార్లు ఏర్పాటుచేసుకునే వ్యాపారులు తీవ్రంగా నష్టపోవడం తప్పదని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం షాపుల్లో 200 రూపాయలు ఎంఆర్పి ఉండే మద్యం సీసా ,బార్లలో అదనంగా 10 రూపాయలు 210 రూపాయలుకు అందిస్తారు. ఈ ధరలపై అధిక ధరకు విక్రయిస్తేనే బార్లు నడపడానికి వీలవుతుందని లేకుండా నూతన మద్యం పాలసీతో మద్యంషాపులకు అనుబంధంగా పర్మిట్‌రూమ్‌లు ఇవ్వడంతో బార్ల వ్యాపారం పడిపోతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం బార్ల ఏర్పాటు పాలసీలో ఒక సీరియల్ నంబర్‌కు 4 టెండర్లు వేస్తేనే 20లక్షలు రూపాయలు అదనంగా భారం పడుతుందన్నారు. బార్లకు సరఫరా అయ్యే మద్యంసీసాలు ధరలు కూడా పెంచి విక్రయించేందుకు వీలులేదన్నారు .ప్రస్తుతం మద్యంబార్‌ల పాలసీలో గోడౌన్‌ల ఉండి సరుకు షాపులకంటే 15శాతం అదనంగా భారం పడుతుందన్నారు. నెలసరి ఆదాయం సుమారు 15లక్షలు నష్టం వస్తుందన్నారు. గతంలో 20శాతం మార్జిన్ అనిచెప్పిన ప్రభుత్వం ఇప్పుడు 13శాతం మాత్రమే వస్తుందన్నారు.ఎవరూ కూడా బార్లకు దరఖాస్తులు వేయకూడదని నిర్ణయించారు .టెండర్లను బాయ్‌కాట్ చేయాలని శుక్రవారం తిరుపతిలో జరిగిన బార్ల యజమానుల సంఘం తీర్మానించారు. కొత్తవ్యక్తులు కూడాతొందరపడి టెండర్లు వేసేముందు ఆలోచన చేయాలని ఈ సంఘం కోరారు.

# పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అరాచకాలు సృష్టించింది

## వైసిపి నేలను టార్గెట్‌గా చేసి దాడులకు తెగబడ్డారు

## వైఎస్సార్సీపి ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచకాలు సృష్టించిందని వైఎస్సార్సీపీ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "ప్రతి పౌరుడికి ఉన్న ఆస్తి ఓటు.. నిజమైన స్వాతంత్రం అంటే నచ్చిన నాయకుడిని ఎన్నుకోవడమే నన్నారు. పులివెందులలో టీడీపీ వాళ్ళు మరణాయుధాలతో దాడులు చేసి చాలామందిని గాయపరిచారు. ఎస్పీని కలిసి పులివెందుల వచ్చే లోపే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాముపై దాడి చేశారు. వారు ఉన్న కారుపై పెట్రోల్ పోసి చంపడానికి యత్నించారు. ఇప్పటికీ వేల్పుల రాము ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు. తిరిగి మా వాళ్లపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు" అంటూ సతీష్ రెడ్డి నిప్పులు చెరిగారు."గ్రామాల్లో ఉన్న వైఎస్సార్సీపీ నేతలపై కూడా తప్పుడు కేసులు పెట్టారు. 11న అర్ధరాత్రి ఎంపీ అవినాష్‌రెడ్డిని అక్రమ అరెస్ట్ చేశారు. వందల కిలోమీటర్లు తిప్పుతూ వేధించారు. నన్ను కూడా అక్రమంగా నిర్బంధించారు. జడ్పీటీసీ ఎన్నిక కోసం 700 మంది పోలీసులను పెట్టారు. 3 వేల మందికిపైగా టీడీపీ గూండాలను పులివెందులలో దింపారు. వారికి పోలీసులు కొమ్ము కాశారు. పోలింగ్ బూతులకు ఓటర్లను రాకుండా అడ్డుకున్నారు. వచ్చిన ఓటర్లను బెదిరించి స్లిప్పులు లాక్కున్నారు. 13 బూత్లోకి మీడియాను కూడా అనుమతించలేదు 'పులివెందుల్లో స్వేచ్ఛగా ఎన్నిక జరిగిందని ఎల్లో మీడియా రాయడం విడ్డూరం. వైఎస్ జగన్ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి పులివెందుల్లో ఏనాడు ఎన్నికల్లో అక్రమాలు జరగలేదు. టీడీపీ ఏనాడు ఎన్నికల్లో పులివెందుల్లో అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదు చేయలేదు. 700 మంది పోలీసులు బూత్లను స్వాధీనం చేసుకుని దొంగ ఓటర్లతో పోలింగ్ చేయించారు. దొంగ ఓట్లతో గెలిచిన వ్యక్తిని సీఎం సతీమణి అభినందించడం దారుణం" అని సతీష్‌రెడ్డి మండిపడ్డారు.

# నేటి నుంచి సీమలో రైల్వే ట్రాక్ వేగ నిర్ధారణ పరీక్షలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 15,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పలు సెక్షన్‌లలో రైళ్ల గరిష్ట వేగాన్ని పెంచేందుకు రైలు మార్గం పటిష్టత, సామర్థ్య, నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ నెల 16న సికింద్రాబాద్-వాడి-గుంతకల్లు మధ్య ఈనెల 18న గుంతకల్లు- ధర్మవరం-19న గుంతకల్లు-రేణిగుంట-గుంతకల్లు,
20న గుంతకల్లు- వాడి- సికింద్రాబాద్ మార్గాలలో ప్రస్తుతం ఉన్న రైళ్ల గరిష్ట వేగం 110కి.మీ నుండి 130కి.మీలకు పెంచేందుకు ముందుగా రైలు ట్రాక్ సామర్థ్యాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేక బోగీలో అమర్చిన ఓఎంఎస్ యాంత్ర సహాయంతో రైలు మార్గం సామర్థ్యాన్ని నిర్ణయించేందుకు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ట్రాక్ ఇంజనీర్, సంబంధిత అధికారులు ప్రత్యేక రైలులో పర్యటించి గరిష్ఠ వేగాన్ని నిర్ణయించిపై అధికారులకు నివేదించారు. ఈ నివేదిక ఆధారంగా సంబంధిత ఉన్నతాధికారులు ఆయా సెక్షన్లలో రైళ్ల గరిష్ఠ వేగాన్ని పెంచేందుకు నిర్ణయం తీసుకుంటారు.

# నేడు కృష్ణాష్టమి వేడుకలు - క్యూలైన్లన్నీ ఉచితం



హారం అందించిన దాతకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం



దుర్గమ్మకు బంగారు హారం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త** శనివారం శ్రావణబహుళ అష్టమి పర్వదినం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను దుర్గమ్మ ఆలయంలో వేడుకగా నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు అనివేటి మండపము నందు శ్రీకృష్ణభగవానునికి పూజాదికాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు దేవస్థాన పురాణపండితులు ప్రవచనం చెబుతారన్నారు. సాయంత్రం 6.30 ఉట్టికొట్టే కార్యక్రమం వుంటుందన్నారు. భక్తులెల్లరు పాల్గొని శ్రీ స్వామివార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు. - క్యూలైన్లన్నీ ఉచితం: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని క్యూలైన్లు ఉచితం అంటూ ఇఓ నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 3 వరకు భక్తుల సౌకర్యార్ధం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇఓ తెలిపారు. - దుర్గమ్మవారికి బంగారుహారం: దుర్గమ్మవారికి విజయవాడకు చెందిన వి శ్రవణ్‌కుమార్ శుక్రవారం నాడు 82గ్రాముల బంగారు హారాన్ని కానుకగా సమర్పించారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేసి, అనంతరం వేదపండితులచే వేదాశీర్వచనం, శ్రీఅమ్మవారి వస్త్రం, శ్రీఅమ్మవారి చిత్రపటం అందచేశారు.

# మంత్రిచే గోడపత్రికలు, బ్రోచర్ల ఆవిష్కరణ



కాణిపాకం బ్రహోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే మురళిమోహన్‌లు.

**కాణిపాకం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి ముద్రించిన గోడపత్రికలు, బ్రోచర్లను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా గురువారం రాత్రి ఆవిష్కరించారు. దేవస్థానంలో ఈనెల 27 నుండి సెప్టెంబర్ 16 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. తిరుపతి పద్మావతి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, కాణిపాకం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా దేవస్థానం ముద్రించిన గోపడపత్రికలు, బ్రోచర్లను మంత్రి రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, వేద పండితులు పాల్గొన్నారు. కాణిపాకం బ్రహ్మోత్సవాలు భక్తి ఆధ్యాత్మికతలకు ప్రతీకగా నిలుస్తాయని బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు కాణిపాకం వచ్చి వినాయకుని దర్శించుకుంటారని తెలిపారు.

వినాయక చవితి పర్వదినం అనేది ఐక్యత, శ్రద్ధ, శుభారంభానికి సంకేతమని ప్రజల జీవితాల్లో సద్గుణాలను పెంపొందించే పర్వదినమని మంత్రి పేర్కొన్నారు. కాణిపాకం ఆలయ ప్రత్యేక చరిత్ర, ఆలయంలో స్వయంభువుగా వెలసిన వినాయకుని విశిష్టత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తోందని చెప్పారు.

# అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయి: మంత్రి నారా లోకేష్

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆవకాయ పట్టాలన్నా. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందన్నారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసింది కూడా సీఎం చంద్రబాబే అన్నారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్ల ,చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారన్నారు. ప్రజలు ఆనందంగా ఉంటే చాలు.. అదే కోటి వరాల జల్లు అని సీఎం చంద్రబాబు భావిస్తారని తెలిపారు. హ్యాపీనెక్స్ ఇండెక్స్‌ను అమలు చేస్తున్నది సీఎం చంద్రబాబేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మహిళలకు ప్రత్యేక వర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని తెలిపారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ..జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి,చెల్లిని పట్టించుకోని వ్యక్తి..ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి చెల్లికి న్యాయం చేశాకే నా గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇవ్వడమే కానీ.. తీసుకోవడం తెలియని గొప్ప వారు మహిళలని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. స్త్రీ లకు ఎంతగానో ఉపయోగపడే పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి వచ్చిన నారా లోకేష్‌ను విద్యార్థినిలు చుట్టూముట్టి ఆయనకు థ్యాంక్స్ చెప్పారు.ఆయన వారిని అనురాగంతో రాఖీలు కట్టారు.ఆయనకు రాఖీలు కట్టారు.

# స్వాతంత్ర్యదిన వేడుకల్లో ప్రతి శకటం.. ప్రగతి రథానికి మకుటం

## -స్వర్ణాంధ్ర 2047 సంకల్పాన్ని చాటిచెప్పిన శకటాలు..



ప్రథమ బహుమతి పొందిన పట్టు పరిశ్రమశాఖ శకటం



ద్వితీయ బహుమతి పొందిన మహిళాభివృద్ధి శాఖ శకటం



తృతీయ బహుమతి పొందిన మెప్మా శకటం

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో శుక్రవారం ఘనంగా జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల జరిగాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన వివిధ శాఖల అలంకృత శకటాలు అలరించాయి. స్వర్ణాంధ్ర 2047 సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రగతిని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన సాగింది.

మొత్తం 21 శాఖలు, విభాగాలకు చెందిన శకటాలు అతిథులను ఆకట్టుకున్నాయి. పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక శాఖ పీ4 (పబ్లిక్, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం, పేదరిక నిర్మూలన కార్యక్రమం) శకటం సుసంపన్న, ఆరోగ్య, ఆంధ్ర దార్శనికతను ప్రతిబింబించింది. అదేవిధంగా వేడుకల్లో సీఆర్‌డీఏ, అమరావతి (కాలాతీత వారసత్వం నుంచి ప్రపంచ స్థాయి భవిష్యత్తు వరకు), పరిశ్రమల శాఖ (స్వర్ణాంధ్ర 2047 ప్రతి భాగస్వామ్యం పెట్టుబడులను పెంచే చోట), పౌరసరఫరాల శాఖ (దీపం2), ఆర్‌టీజీఎస్ (రియల్‌టైమ్ ఇంటెలెజెన్స్ ద్వారా స్మార్ట్ గవర్నెన్స్, క్వాంటం వ్యాలీ, వాట్సాప్ గవర్నెన్స్), జల వనరుల శాఖ (హంద్రీనీవా సుజల స్రవంతి పోలవరం), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పేదల సేవలో అడవితల్లి బాట), స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏఎస్ఏ వృత్తాకార ఆర్థిక వ్యవస్థ వ్యర్థ పదార్థాలు, చెత్త నుంచి రీ సైక్లింగ్, పునర్వినియోగం), అటవీ శాఖ (హరితాంధ్ర వన్యప్రాణుల సంరక్షణ, సుస్థిర అభివృద్ధి), రవాణా శాఖ (స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), మౌలిక వసతులు, పెట్టుబడులు, మారిటైమ్ బోర్డు (ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్ హబ్ ఆఫ్ ఈస్ట్), ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ (యోగాంధ్ర ఆరోగ్యాంధ్ర), విద్యా శాఖ (ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్), వ్యవసాయ శాఖ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ సహజ వ్యవసాయ నిర్వహణ), సెర్ప్ (25 వసంతాల వెలుగు ప్రస్థానం పేదరికం నుంచి పారిశ్రామికవేత్తగా), మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ (మహిళల రక్షణ భద్రత సాధికారత మా ప్రభుత్వ ధ్యేయం), చేనేత మరియు జౌళి శాఖ (ఒక జిల్లా ఒక ప్రొడక్ట్), పట్టుపరిశ్రమ శాఖ (మేరా రేషం మేరా అభియాన్ ఆకు నుంచి వస్త్రం వరకు స్థిరమైన పట్టు వైపు), పర్యాటక శాఖ (క్రాఫ్టింగ్ అనుభవం, జ్ఞాపకాలను సృష్టించడం), మెప్మా (డిజిటల్ ప్రేరణతో సమష్టిగా సాధికారత పొందిన ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు), ఇంధన శాఖ (పునరుత్పాదక శక్తి హైడ్రోజన్ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ శక్తి) శకటాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నా పట్టు నా అభిమానం నినాదంతో పట్టుశాఖ రూపొందించిన శకటం మొదటి బహుమతి సాధించింది. స్వర్ణాంధ్ర లక్ష్య మార్గంలో మహిళల సాధికారతను పెంపొందిస్తూ, పారిశ్రామిక రంగంలో యువతను ప్రోత్సహిస్తూ, గిరిజనుల జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తూ, పట్టు పరిశ్రమ గ్రామీణ ముఖచిత్రాన్ని మారుస్తోంది.

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటానికి రెండో బహుమతి లభించింది. తెలుగువీర మహిళా జయహో.. నినాదంతో ఆడబిడ్డకు భద్రత కల్పిస్తూ, వారి జోలికి వస్తే శిక్ష తప్పదంటూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటాన్ని ప్రదర్శించింది. మెప్మా శకటానికి తృతయ బహుమతి లభించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త నినాదంతో 30 వేల మంది పట్టణ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, వారు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధించేందుకు మెప్మా కృషిచేస్తోంది.

# తిరుమల ఆలయ అధికారులకు వెండి డాలర్లు




**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో పలు రకాలుగా భక్తులకు సేవలందిస్తున్న వివిధ హోదాల్లోని అధికారులు, విజిలెన్స్, ఉద్యోగులకు గుర్తింపుగా వెండి డాలర్లు,ప్రశంసాపత్రాలు అందజేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒ వీరబ్రహ్మం ఐదుగ్రాముల వెండి డాలర్ అందజేశారు. వీరిలో విజిలెన్స్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, శ్రీవారి ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఏవిఎస్ఒ శ్రీనివాసరావు, ఛైర్మన్ పిఎస్ ప్రసన్నకుమార్ ఉన్నారు.

# భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు



**వాషింగ్టన్, ఆగస్టు 15:** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు.
తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున శుభాకాంక్షలు అని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన్య భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యుఎస్ మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని, ఉభయ దేశాల సంబంధాలు ఎంతో దృఢమైనవని ఆయన అన్నారు. భారత్, అమెరికా మరింత శక్తిమంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురుచూస్తున్నాయని రూబియో అన్నారు.
భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, న్యూఢిల్లీ సామాజిక-ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాల్లో విజయన్ని సాధిస్తూ.. శరవేగంగా ముందుకు సాగుతోందని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ప్రపంచ వేదికపై తగిన గౌరవాన్ని పొందుతోందన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోందని, భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తాము విలువైనదిగా భావిస్తున్నామని ఆయన అన్నారు. తమ ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నామని పుతిన్ అన్నారు.
భారత్‌కు ఇజ్రాయెల్ ఎంబసీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపింది. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నామని పేర్కొంది.
భారత ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ మాల్దీవులకు ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని ఆకాంక్షిస్తున్నట్లు మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.
భారత ప్రజలకు సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు తమ ఉభయ దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయన్నారు. మరిన్ని దౌత్య సంబంధాల కోసం ఎదురుచూస్తున్నామని ఆయన అన్నారు.
దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు.



## 100 మీటర్ల జాతీయ పతాకంతో సైనికుల తిరంగా యాత్ర

**తవాంగ్(అరుణాచల్), ఆగస్టు 15:** హిమాలయ పర్వత శిఖరాలు జాతీయ జెండాలోని మూడు రంగులతో నిండిపోయాయి. 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానిక గిరిజనులు కలిసి 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని చేతబూని కదం తొక్కారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లా చునా సరిహద్దు ప్రాంతంలో ఈ అద్భుతమైన, అపూర్వమైన దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సైన్యానికి చెందిన గజరాజ్ కార్ప్స్ ఈ తిరంగా యాత్రకు నేతృత్వం వహించింది. ఈ యాత్రలో 160 మంది గోర్ఖా సైనికులు, 25మంది ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) సిబ్బందితో పాటు మాగో, చునావంటి మారుమూల పల్లెల నుంచి సుమారు 150మంది గ్రామస్థులు పాల్గొన్నారు. పసిపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ భుజం భుజం కలిపి నడవడంతో ఆ ప్రాంతమంతా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలతో నిండి పోయింది. అసిస్టెంట్ కమిషనర్ ఘుటన్ వాంగ్చు నేతృత్వంలోని సివిల్ అడ్మినిస్ట్రేషన్ ఈ కార్యక్రమంలో గ్రామస్థులను భాగస్వాములను చేసింది. ఈయాత్రలో వారణాసిలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ టిబెటన్ స్టడీస్‌కు చెందిన 23మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు కూడా పాల్గొనడం విశేషం. ఈ భారీ ప్రదర్శన అనంతరం దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా ప్రదర్శించారు. యాత్రలో పాల్గొన్న సైనిక, పౌరవిభాగాలు, గ్రామస్థులు కలిసి ప్లాస్టిక్‌రహిత జోన్ పేరుతో పరిశుభ్రతా కార్యక్రమంచేపట్టారు. ఆ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించి, సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈకార్యక్రమంపై అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ హర్షం వ్యక్తం చేశారు. శిఖరాగ్ర ప్రాంతాల్లో ఇదే నిజమైన భారతస్ఫూర్తి అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా మాగో, చునా గ్రామాల్లోని ప్రతిఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేసి స్థానికులు తమ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్రం అనేది అందరి సమష్టి బాధ్యత అని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది.

## ఐఫోన్‌ను హ్యాక్‌చేస్తే రూ.17.52 కోట్ల రివార్డు

### సవాల్ చేసిన యాపిల్ సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రపంచవ్యాప్తంగా ఇటీవలికాలంలో మొబైల్‌ఫోన్లను హ్యాకింగ్‌చేసే హ్యాకర్లు ఎక్కువయిపోయారు. సైబర్‌నేరాలు పెరిగిపోతున్నాయి. క్లిక్‌చేస్తేచాలు ఖాతాల్లో సొమ్ములు పోతున్నాయి. మొబైల్‌ఫోన్ సాయంతోనే మొత్తం అన్ని అక్రమాలు సాగిపోతున్నాయి. ఐఫోన్‌ను అయితే ఐఫోన్ మాత్రం ఇందుకు భిన్నంగా తయారవుతోంది. హ్యాకింగ్‌కు వీలుకాని వ్యవస్థలను తమ ఐఫోన్లలో నిక్షిప్తం చేస్తున్నట్లు చెపుతోంది. తమ ఐఫోన్లను హ్యాక్ చేస్తే రూ.17.52 కోట్లు రివార్డు ఇస్తామని యాపిల్ సంస్థ సవాల్‌చేసింది. కంపెనీ సెక్యూరిటీ బౌంటీ(బహుమతి) కార్యక్రమంలో భాగంగా తమ ఐఫోన్ సిస్టమ్స్‌ను బ్రేక్ చేసిన వారికి నగదు బహుమతులను అందిస్తామని ప్రకటించింది. భౌతికపరమైన యాక్సెస్ ద్వారా డివైస్ అటాక్ చేయగలిగితే రూ.1.31 కోట్లు, యూజర్ ఇంటరాక్షన్ ద్వారా నెట్‌వర్క్ అటాక్ చేస్తే రూ.2.18 కోట్లు అందిస్తారు.

# చర్చలు విఫలమైతే భారత్‌పై మరిన్ని సుంకాలు

### అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్



**వాషింగ్టన్, ఆగస్టు 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం అలాస్కాలో జరగనున్న చర్చలు విఫలమైతే భారత్‌పై అదనంగా మరోసారి అమెరికా ప్రభుత్వం సుంకాలు విధిస్తుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ హెచ్చరించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ ట్రంప్, పుతిన్ మధ్య అలాస్కాలో జరగనున్న చర్చలు అనుకూల ఫలితాలు సాధించడంలో విఫలమైన పక్షంలో భారత్‌పై అదనపు సుంకాలు వడ్డించక తప్పదని ఆయన అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అదనంగా సుంకాలు విధించామని, పరిస్థితి తమకు అనుకూలంగా లేకపోతే భారత్‌పై మరోసారి అదనపు సుంకాలు విధించడమో లేదా ఆంక్షలు విధించడమో తమ ప్రభుత్వం చేపడుతుందని స్కాట్ హెచ్చరించారు. భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురును, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నందుకు మరో 25శాతం సుంకాలను జరిమానాగా విధించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం సాగిస్తున్న రష్యాకు భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. అమెరికా విధించిన సుంకాలు మొత్తంగా 50 శాతానికి పెరిగి పోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇంత భారీ స్థాయిలో సుంకాలు విధించడాన్ని అన్యాయం, అసంబద్ధంగా భారత్ అభివర్ణిస్తూ తమ జాతీయ ఇంధన భద్రత కోసం చమురు దిగుమతులు అనివార్యమని సమర్థించుకుంది.



## పాక్‌తో అంట కాగుతున్న అమెరికా

### స్వాతంత్ర్యదినోత్సవం రోజున బంపర్ ఆఫర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** అమెరికాలోని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌తో వాణిజ్య పరంగా మరింత ముందుకు వెళ్లాలని భావిస్తోంది. కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్‌ల రంగాలలో పాకిస్తాన్‌తో తమ సహకారాన్ని బలోపేతం చేయ డానికి ఎదురు చూస్తున్నట్లు పేర్కొంది. ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఆర్థిక సహకారంపైనా దృష్టి సారించింది. పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంపిన అభినందన సందేశంలో తమ ఉద్దేశాన్ని ప్రకటిస్తూ.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అమెరికా, పాకిస్థాన్ దేశాల మధ్య నిరంతర సహకార ప్రాముఖ్యతను రూబియో తన ప్రకటనలో హైలైట్ చేశారు. ఆగస్టు 14న పాకిస్తాన్ ప్రజలు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అమెరికా తరపున నేను వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని రూబియో చెప్పారు. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు తమ అభిమతాన్ని వ్యక్తపరిచారు. కీలకమైన అంశాలలో, ముఖ్యంగా ఉగ్రవాద నిరోధం, వాణిజ్యంలో పాకిస్తాన్ అభిమతాన్ని కూడా ఆయన అంగీకరించారు. పాకిస్థాన్‌కు కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్‌లు సహా వివిధ రంగాల్లో ఆర్థిక సహకారం అందించేందుకు, కొత్త రంగాలను అన్వేషించడానికి, డైనమిక్ వ్యాపార భాగస్వామ్యాలను పెంపొందించడానికి తాము ఎదురుచూస్తున్నామని రోబియో చెప్పుకొచ్చారు. అంతేకాదు, ఇది అమెరికన్లు, పాకిస్తానీలకు సంపన్న భవిష్యత్తును రూపొందిస్తుంది అని రూబియో అన్నారు. కాగా, జూలై ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. పాకిస్థాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహకరిస్తామని, ఏదో ఒక రోజు ఇస్లామాబాద్ న్యూఢిల్లీకి చమురును విక్రయించవచ్చని ట్రంప్ చెప్పుకొచ్చారు. ప్రస్తుత రూబియో ప్రకటనకూడా దీనికి అనుగుణంగానే ఉంది.

# చషోటి వరదల్లో మృతుల సంఖ్య 65

### ఇప్పటికీ ఆచూకీ తెలియని 500 మంది

### అన్నివిధాలా ఆదుకుంటామని మోడీ భరోసా



**శ్రీనగర్, ఆగస్టు 15:** జమ్ముకాశ్మీర్ కొండల్లో నెలకొన్న ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 65కి పెరిగింది. ఆకస్మిక వరదల్లో ఇప్పటికీ 500 మందికిపైగా ఆచూకీ తెలియడంలేదని వెల్లడి అయింది. తీవ్ర గాయాలతో బాధపడుతున్న 167 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కిష్త్వార్‌జిల్లాలోని చషోటి గ్రామంలో సంభవించిన ఈ వరదలు ప్రకృతి భయానక వాతావరణాన్ని సృష్టించినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా 500 మందికిపైగా ఇప్పటికీ అ వరదల్లో చిక్కుకుని ఉంటారని చెపుతున్నారు. ఈ సంఖ్య సుమారు 1000ని దాటవచ్చని మరికొందరు చెపుతున్నారు. తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఒమర్ అబ్దుల్లా చషోటి గ్రామం విలయంపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే ఈ పరిస్థితిపై వాకబు చేసారని, తనతో ఫోన్‌లోమాట్లాడారని, జమ్ము కాశ్మీర్ విలయంనుంచి రాష్ట్రానికి అవసరమైనంత తోడ్పాటును అందిస్తామని చెప్పారు. మా ప్రభుత్వం, మారాష్ట్రప్రజలు ఈ మేఘవిస్ఫోటనంతో అపారనష్టం చవిచూసారని, అనేక మంది దుర్మరణం పాలయ్యారని, రాష్ట్రచరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా నష్టం సంభవించిందని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఆర్మీ సేవలతోపాటు స్థానిక వలంటీర్లుకూడా స్వచ్ఛందంగా సేవల్లోకి వస్తున్నట్లు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వం ఇందుకోసం ఒక హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేసింది. గుల్బర్గా పద్దార్‌వద్ద ఈ నంబర్లు ఏర్పాటుచేసింది. 300 మంది సైనిక బృందం సేవల్లో పాల్గొంటున్నది. మృతదేహాల్లో 21 మందిని ఇప్పటివరకూ గుర్తించారు. ఈ మేఘ విస్ఫోటనం కారణంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళుతున్న యాత్రీకులు ఒక్కసారిగా వరదబారిన పడ్డారు. అనేకమంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు మరింతగా గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల విషాదంతో మచైల్ మాతాదేవి యాత్రను నిలిపివేసారు.

# భారత్-పాక్ అణుయుద్ధాన్ని నేనే నివారించా..

### ట్రంప్ నోట మళ్లీ అదే పాతపాట

**అలాస్కా, ఆగస్టు 15:** తనను తాను శాంతి దూతగా ప్రమోట్ చేసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శతవిధాలా తపనపడుతున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో చాలా యుద్ధాలను తానే ఆపినట్లు పదేపదే చెప్పుకుంటున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ పాక్ యుద్ధంపై కూడా పదేపదే కామెంట్స్ చేసారు. ఇరు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే నివారించానని మీడియా ముందు చెప్పిన ట్రంప్, తాజాగా మరోసారి అదే కామెంట్ చేశారు. భారత్ పాకిస్థాన్ మధ్య సంభవించబోయే అణుయుద్ధాన్ని తానే నివారించానని ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అలాస్కాలో జరగబోయే సమావేశం గురించి నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. తన అధ్యక్ష పదవీకాలంలో ఆరు నెలల వ్యవధిలో ఆరు ప్రధాన యుద్ధాలు ముగిసాయని ట్రంప్ చెప్పారు. 37 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక యుద్ధం, 31ఏళ్లుగా సాగుతున్న కాంగో-రువాండా ఘర్షణతో పాటు మరో నాలుగు యుద్ధాలను కేవలం ఆపడం మాత్రమే కాదు, శాంతిని కుదిర్చినట్లు తెలిపారు. భారత్ పాకిస్థాన్ మధ్య పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా ఉండగా, ఆరు, ఏడు విమానాలు కూలాయని, ఈ క్రమంలో ఇరు దేశాలూ అణుయుద్ధానికి సిద్ధమవగా తానే ఆపినట్లు ట్రంప్ గొప్పలకు పోయారు. ట్రంప్ వాదనలను గతంలోనే భారత్ ఖండించింది. భారత్ పాకిస్థాన్ మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేదని, ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల భారత ఎయిర్ చీఫ్ మార్షల్ స్టాఫ్ అమర్ ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లతో పాటు మరో పెద్ద విమానాన్ని భారత్ కూల్చివేసిందని వెల్లడించారు. అయితే పాకిస్థాన్ ఈ వాదనను తిరస్కరించింది.

# పిఓకేలో వరదలు: 154 మంది మృతి



**ముజఫరాబాద్, ఆగస్టు 15:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాల్లో కుండపోత వర్షాలతు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు భారీ ప్రాణనష్టం సంభవించింది. గడచిన 24 గంటల వ్యవధిలో 154 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. అనేకమందికి గాయాలయ్యాయన్నారు. పివోకేలోని గిల్గిత్ బాల్టిస్టాన్‌లో పలుభవనాలు ధ్వంసం అయ్యాయి. ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే అధికమరణాలు సంభవించాయి. బునేర్‌జిల్లాలో 75 మంది మృతి చెందగా, మాన్సెహ్రా జిల్లాలో 17మంది బాజౌర్, బాటాగ్రామ్ జిల్లాల్లో 18 మంది చొప్పున మృతిచెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఖైబర్ ఫక్తూంఖ్వా ప్రావిన్స్‌లో పలు ప్రాంతాల్లో మేఘ విస్ఫోటనం, ఆకస్మిక వరదల ప్రభావంతో పలువురు చిన్నారులు సహా 125 మంది ప్రాణాలు కోల్పోయారు. సహాయక బృందాలు సైన్యం స్థానికులు సహాయక చర్యలు చేపడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అనేక మంది గల్లంతైనందున మృతులసంఖ్య గణనీయంగాపెరుగుతుందని ప్రాదేశిక ఉపద్రవ పర్యవేక్షక సంస్థ అధికారి ఫైజీ తెలిపారు. అనేక ఇళ్లు ధ్వంసం అయ్యాయి. వాహనాలు, స్కూళ్లు, ఆరోగ్యకేంద్రాలు కొట్టుకుపోయాయి. నీలమ్ వ్యాలీ వద్ద ఉన్న పర్యాటకులను సురక్షితంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు వంతెనలు సైతం కొట్టుకునిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంకా అనేకమంది తప్పిపోయారని మరణాలసంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని ఫైజీ వెల్లడించారు.

# సంక్షిప్తంగా..

## చెన్నైలో వైభవంగా స్వాతంత్ర్యవేడుకలు



**చెన్నై, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో వైభవంగా జరిగాయి. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక సేవకులు వూరా ఆంజనేయులు హాజరయ్యారు. ఎంతో మంది త్యాగానికి ప్రతీకే ఈ స్వాతంత్ర్యం అని, వారిసేవలను మనం ఎప్పటికీ మరిచిపోకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనం కమిటీ సభ్యులు జె.ఎం.నాయుడు, గుడిమెట్ల చెన్నయ్య, వూరా శశికళ, ఆచార్య విస్తారి శంకరరావు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. అందరికీ మిఠాయిలు పంచారు.

## దక్షిణ కొరియా 'సైన్యం'లో కలవరం




**సియోల్, ఆగస్టు 15:** దక్షిణ కొరియా సైనిక శక్తి గత ఆరేళ్లలో 20 శాతం తగ్గినట్లు అక్కడి రక్షణ శాఖతాజా నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యంత తక్కువ జననాల రేటు ఉన్న దేశంలో సైనిక సేవల నమోదు చేసుకుంటున్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోందని తెలిపింది. సైనిక సేవలందించే వారి సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టడం అధికారుల సంఖ్యలోనూ తగ్గుదలకు కారణమవుతోందని రక్షణ శాఖ వెల్లడించింది. తద్వారా కార్యకలాపాల నిర్వహణ ఇబ్బందిగా మారినట్లు అభిప్రాయపడింది. దక్షిణకొరియా సైన్యంలో చేరేందుకు కనీస వయస్సు 20 యేళ్లు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో ఈ వయసున్నవారి సంఖ్య 2019-25 మధ్యకాలంలోనే 30 శాతం తగ్గినట్లు అంచనా. 2000 సంవత్సరం మొదట్లో సైన్యం సంఖ్య 6.9 లక్షలుగా ఉండగా ప్రస్తుతం అది 4.5 లక్షలకు తగ్గింది. గడిచిన ఆరేళ్లలోనే సైన్యంలో 20 శాతం (దాదాపు 1.3లక్షలు) క్షీణత కనిపించింది. 2019లో ఈ సంఖ్య 5.63 లక్షలుగా ఉంది. అప ఉత్తర కొరియాకు మాత్రం భారీ సైనిక శక్తి ఉంది. రక్షణ శాఖ వివరాల ప్రకారం.. 2022లో కిమ్ దాదాపు 12 లక్షల సైన్యాన్ని కలిగి ఉన్నట్లు అంచనా.

# దుబాయ్ వ్యాపారి కిడ్నాప్‌ను ఛేదించిన కేరళ పోలీస్

**మలప్పురం, ఆగస్టు 15:** సొంత రాష్ట్రమైన కేరళకు సెలవుల కోసం వచ్చిన యూఏఈకి చెందిన భారత వ్యాపారి కిడ్నాప్ ఉదంతం సుఖాంతమైంది. ఆయన వద్ద గతంలో పనిచేసిన ఉద్యోగే ఈ కిడ్నాప్‌కు సూత్రధారి అని తేలింది. మలప్పురం, కొల్లాం పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి, కేవలం రెండు రోజుల్లోనే వ్యాపారిని సురక్షితంగా కాపాడి, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. యూఏఈలో ఫార్మసీ స్టోర్ల చైన్ నడుపుతున్న వీపీ షమీర్ (36) మంగళవారం సాయంత్రం తన బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. మలప్పురంలో రాత్రి 7:45 గంటల సమయంలో కొందరు దుండగులు ఆయనను బలవంతంగా ఒక టయోటా ఇన్నోవా కారులోకి ఎక్కించుకుని అపహరించారు. ఆ తర్వాత, షమీర్ ఫోన్ నంబర్ నుంచే దుబాయ్‌లోని ఆయన బిజినెస్ పార్ట్నర్‌కు కిడ్నాపర్లు ఫోన్ చేశారు. షమీర్‌ను విడిచిపెట్టాలంటే రూ.1.5కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులను ఆశ్రయించవద్దని ఆయన భార్యను కూడా బెదిరించారు.
రంగంలోకి దిగిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, లొకేషన్ ట్రాకింగ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. కిడ్నాపర్ల కారు ఎర్నాకుళం వైపు వెళ్లినట్టు గుర్తించారు. వారికి కారు సమకూర్చిన వారిని ప్రశ్నించడంతో కీలక సమాచారం లభించింది. ఎర్నాకుళంలో షమీర్ ఫోన్ రెండుసార్లు ఆన్ అవ్వడం దర్యాప్తులో పోలీసులకు బాగా ఉపయోగపడింది. మలప్పురం, కొల్లాం పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో నిన్న ఉదయం 11:30 గంటలకు కొల్లాం జిల్లా కురువిక్కోణంలో షమీర్‌ను గుర్తించారు. తమిళనాడుకు తరలించేందుకు కిడ్నాపర్లు ప్రయత్నిస్తుండగా ఒక కారులో ఉన్న ఆయనను పోలీసులు కాపాడారు. ఈ కిడ్నాప్‌తో సంబంధం ఉన్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారిలో సూత్రధారి పుతువీట్టిల్ షంషీర్‌తోపాటు హంషీర్, ఫయాస్, అఫ్జల్, మహమ్మద్ నైఫ్, షాహీర్ ఉన్నారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.
షమీర్ వద్ద గతంలో పనిచేసిన షంషీర్ (30)ను ఉద్యోగం నుంచి తీసేయడంతో కక్షపెంచుకున్నాడు. గతంలోనే బెదిరింపులకు పాల్పడిన అతడు, పక్కా ప్లాన్‌తో ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. కిడ్నాప్ సమయంలో తనపై దాడి జరిగిందని షమీర్ చెప్పడంతో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించనున్నారు.

## మూడేళ్లుగా ఆస్పత్రిలోనే థాయిలాండ్ యువరాణి



**బ్యాంకాక్, ఆగస్టు 15:** థాయిలాండ్ యువరాణి బజ్రకిటియభా మూడేళ్ల కిందట ఒక్కసారిగా కుప్పకూలి అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఆ స్పత్రిలో చేర్చగా ఇప్పటికీ చికిత్స పొందుతు న్నారు. అసలు ఆమెకు ఏమైందో ఎవరికీ తెలి యదు. తాజాగా యువరాణి ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వర్గాలు, రాయల్ ప్యాలెస్ ప్రకటన విడుదల చేశాయి. ఆమె ఊపిరితిత్తులు, కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, వాటిని వైద్య పరికరాల సాయంతో పనిచేసేలా చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించగా బజ్రకిటియభా రక్తంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తేలిం దన్నారు. చికిత్స కొనసాగుతోందని పేర్కొ న్నారు. డిసెంబరు 2022లో ఓ కార్యక్రమంలో భాగంగా పెంపుడు శునకాలకు శిక్షణ ఇస్తోన్న సమయంలో బజ్రకిటియభా ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. దీంతో ఆమెను బ్యాంకాక్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మూడేళ్ల తర్వాత మళ్లీ హెల్త్ బులెటిన్ బయటి కొచ్చింది.

# విద్యార్థుల కోసం మరుగుదొడ్లు నిర్మించిన ఫ్రెంచ్ బృందం



**ఉడుపి, ఆగస్టు 15:** ఫ్రెంచ్ విద్యార్థులు భారతదేశం పట్ల తమ ఇష్టాన్ని చాటుకున్నారు. రెండు నెలల ఇంటర్న్‌షిప్ కోసం వచ్చిన వారు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలతో మమేకమవ్వడమే కాకుండా ఇండియా పట్ల మమకారాన్ని చూపించారు. భారత్ నుంచి వెళ్లినప్పుడు ఒక జ్ఞాపకంగా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో తాము ఉన్న ఊరిలోని పాఠశాలకు అత్యవసరమైన మరుగదొడ్ల సౌకర్యాన్ని నిర్మించి కానుకగా అందజేశారు. ఫ్రాన్స్‌కు చెందిన విద్యార్థుల బృందం రెండు నెలల ఇంటర్న్‌షిప్ కోసం ఉడుపి జిల్లాలోని కన్యాణ గ్రామం కుద్లు తండాకు వచ్చింది. ఈ క్రమంలోనే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పడం, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని రోజూవారీ లైఫ్‌స్టైల్‌తో కలిసిపోయారు. తాజాగా వారి ఇంటర్న్‌షిప్ పూర్తి కావచ్చింది. దీంతో ఈ ఊరికి కేవలం ఒక జ్ఞాపకంగా మాత్రమే మిగిలిపోకూడదని ఆ బృందం భావించింది. ఎప్పటికీ ఆ గ్రామ ప్రజల మనసుల్లో నిలిచిపోవాలని తాపత్రయపడింది. ఈ క్రమం లోనే పాఠశాలకు అత్యవసరమైన సదుపాయాలను కల్పించాలని నిర్ణయించుకుంది. విద్యార్థుల కోసం పూర్తిస్థాయి మరుగుదొడ్ల సౌకర్యాన్ని సొంతంగా నిర్మించి పాఠశాలకు అందజేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఎల్కానీపేరుతో ఉన్న ఒక ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. అందులో ఫ్రెంచ్ విద్యార్థులు పిల్లలతో ఆడుతూ, పాఠాలు చెబుతూ స్నేహపూర్వకంగా మెలుగుతుండటం కనిపించింది. ఇది చూసి నెటిజన్లు ఫ్రెంచ్ విద్యార్థులపై ప్రశంసలు కురిపిస్తున్నారు. వారి సేవాభావం, పిల్లల పట్ల చూపిన మమకారం చూసి మురిసిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోపం వల్ల చదువులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, ఈ చిన్న కానుక పెద్ద మార్పు తీసుకురావచ్చని స్థానికులు భావిస్తున్నారు. సరిహద్దులు దాటే దయకు ఇదే నిదర్శనమని కొనియాడుతున్నారు.

## బతికుండగానే ఓటరు జాబితాలో చంపేసిన ఎన్నికల అధికారులు!

**పాట్నా, ఆగస్టు 15:** బీహార్‌కు చెందిన ఒక వ్యక్తి చనిపోయినట్లు ఎన్నికల అధికారి నిర్ధారించారు. ఓటరు జాబితా నుంచి ఆయన పేరు తొలగించారు. అయితే తాను బతికే ఉన్నానంటూ ఆ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు అలాగే ఎలక్షన్ కమిషన్ (ఈసీ)కు మొరపెట్టుకున్నాడు. భోజ్‌పూర్ జిల్లా అర్రా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మింటూ కుమార్ పాస్వాన్ మరణించినట్లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో బూత్ స్థాయి ఎన్నికల అధికారి నిర్ధారించారు. ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఆయన పేరు తొలగించారు. కాగా, బీహార్‌లో ఓటరు జాబితా సవరణ కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడంపై ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి.

## ఆస్ట్రేలియాలో రెచ్చిపోయిన ఖలిస్థానీలు

**కాన్‌బెర్రా, ఆగస్టు 15:** ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఆస్ట్రేలియాలోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకలు నిర్వహణకు సిద్ధం కాగా అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేందుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. తర్వాత తమ జెండా ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.
కాగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగుతోందని, న్యూ ఢిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుంటున్నామని చెప్పారు.




## స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఆగస్టు15, ప్రభాతవార్త



స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించిందని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో పాడేరు , అరకు వ్యాలీ ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయనగరం రీజన్ ఆర్టీసీ చైర్మన్ దోన్ను దొర, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరిలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించారని చెప్పారు. మహిళలందరూ ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని చెప్పారు. ఆర్టీసీ బస్సులు మహిళలు గిరిజన ఉత్పత్తులను రవాణా చేసుకోవచ్చని అన్నారు. ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ మహిళలకు ఉచిత పసుపు పథకం ఆర్థిక తోడ్పాటును అందిస్తుందని చెప్పారు. విజయనగరం ఆర్టీసీ రీజన్లో 1779 బస్సులు ఉండగా ఉచిత ప్రయాణాలకు 13 52 బస్సులను కేటాయించమని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గిరిజన మహిళల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించేటప్పుడు ఆధార్ కార్డు లేదా వాటర్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించాలని అన్నారు. ముంచంగి పుట్టు మండలం కుమడ బూసిపుట్టు సర్వీస్ బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బార్డర్ జానపద కళాకారుల చైర్మన్ వంపూరి గంగులయ్య,జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ట్రై కార్ డైరెక్టర్ కృష్ణారావు, ఆర్టీసీ డిఎం టి ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొయ్యూరు, ఆగస్టు15, ప్రభాతవార్త



ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర్య దినం అని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అన్నారు. మండలంలో గురువారం 23 సచివాలయాల్లోనూ, స్థానిక ఎంపీడీవో, తహసిల్దార్, ఐసిడిఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లలోనూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్తులో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు నేతృత్వంలో జెండా ఆవిష్కరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి హేమంత్ చౌదరి, సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్, సిబ్బందిఆధ్వర్యంలోనూ, అలాగే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి సిబ్బంది, కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ వెంకటరమణ, ఎస్సైలు శంకర్రావు, కిషోర్ వర్మ ఆధ్వర్యంలోనూ, అలాగే 23 సచివాలయాల్లో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఆధ్వర్యంలోనూ, పలు గిరిజన సంక్షేమ పాఠశాలల్లోనూ, పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్యంగా మును పెన్నడు లేని విధంగా మారుమూల పంచాయితీ మఠం భీమవరంలో 79 వా స్వతంత్ర దినోత్సవ వేడుకలను చుట్టుపక్కల గ్రామస్తులతో ఘనంగా నిర్వహించారు.

## ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాల మురళీకృష్ణ

కొయ్యూరు ఆగస్టు 15 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బాల మురళీకృష్ణ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు నందుకున్నారు. ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం పాడేరులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారుల చేతులు మీదుగా ఆయన ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. దీనితో ఏవో బాల మురళీకృష్ణను పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందిస్తున్నారు.

## నేటి స్వేచ్ఛ నాటి స్వాతంత్ర ఉద్యమ త్యాగాల

- సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు ఆగస్టు 15 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీ లో దారేల డీంగుడా గ్రామాల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దారెల సర్పంచ్ పంది పాండురంగ స్వామి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి మాట్లాడుతూ నేటి భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు ఉండగలుగుతున్నామంటే నాటి స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటం వారి ప్రాణ త్యాగాలే నేడు మూడు రంగుల జెండా పండగ చేసుకోగలుగుతున్నామని ఆయన అన్నారు.ఝాన్సీ లక్ష్మీ బాయ్ అల్లూరి సీతారామరాజు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లాంటి మహనీయుల ను స్మరించు కోవటం మహనీయుల త్యాగ ఫలితమే భారత దేశ స్వాతంత్రమని పాండురంగ స్వామి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందుతుందని నేటి గ్రామాల అభివృద్ధియే దేశ అభివృద్ధికి భావిభారత పౌరులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుం దని ప్రతి రైతు ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుం దని దేశ అభివృద్ధికి గ్రామ అభివృద్ధి పట్టుకొమ్మలుగా గాంధీ గారు చెప్పినట్టు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాన్ని గ్రామస్థాయిలో ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు డబ్బు ఇచ్చే కార్యక్రమం చేస్తుందని దీపం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి మూడు గెస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని సంవత్సరానికి ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద డబ్బులు వేసే కార్యక్రమాలు చేస్తున్నామని నేటి నుంచి ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ పాండురంగ స్వామి చేతుల మీదగా విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి పి మల్లికార్జున్ వార్డు మెంబర్లు మన్మధరావు గ్రామ పెద్దలు వైకుంఠరావు దేవేంద్రుడు పీస కమిటీ ఉపాధ్యక్షులు కార్య దర్శులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు గోపాలం నాగేశ్వరరావు దామోదరం ఆనందరావు టిడిపి నాయకులు కిల్లో లైకాన్ చిట్టి చైత్రపాలుడు లోహితాసు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి ఉత్తమ పురస్కారాన్ని అందుకొన్న సునీత

రాజవొమ్మంగి, ఆగస్టు 15, ప్రభాతవార్త



79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం రంపచోడవరంలో జరిగిన కార్యక్రమంలో చెరుకుంపాలెం పంచాయితీ మర్రిపాలెం అంగన్వాడీ వర్కర్ బొరగా సునీత డివిజన్ స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, పి. ఓ కె. సింహాచలం చేతులు మీదుగా అందుకొన్నారు. రేవటిపాలెం గ్రామ అంగన్వాడీ హెల్పర్ చోడి కృష్ణవేణి కూడా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ట్రై బుల్ కమీషన్ చైర్మన్ సొల్ల బుజ్జిరెడ్డి, పి. ఓ కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, డి. ఎస్. పి సాయి ప్రశాంత్, డి. ఎఫ్ ఓ రవీంద్రదామా పాల్గొన్నారు. డివిజన్ స్థాయి పురస్కారాలను పొందిన సునీత, కృష్ణవేణి లను సి. డి. పి. ఓ సుజాత, సూపర్ వైజర్స్ అమ్మిరాజు, అమ్మాజీ, వీరయ్యమ్మ, సత్యకుమారి, చక్రవేణి, సోనీ అభినందించారు.

# పాడేరులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- అల్లూరి జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాలు సహకారం
- జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి : కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్







పాడేరు, ఆగస్ట్15, ప్రభాతవార్త

అన్నివర్గాల సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగ్ మైదానంలో జిల్లా యంత్రాంగం శుక్రవారం ఘమగా నిర్వహించారు. ముందుగా కలెక్టర్ జాతీయ జెండా ను నింగికి ఎగుర వేస్తూ గౌరవ వందనం చేసారు.అనంతరం వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల గౌరవ వందనాన్ని ఎస్పీ అమిత్ బర్దర్ తో కలిసి కలెక్టర్ విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్నీ స్వీకరించారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉద్దేశించి కలెక్టర్ సుదీర్ఘంగా ప్రసంగించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేసి విదేశీ పరిపాలన నుంచి విముక్తి కోసం చేసిన పోరాటాల ఫలితంగా దేశానికి 1947 ఆగస్టు, 15న స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన ఈ సువిశాల భారతావని 78 ఏళ్ళు పూర్తి చేసుకొని 79వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ శుభవేళ ఇక్కడికి వచ్చిన చిన్నలకు పెద్దలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సామాజిక కార్యకర్తలకు, మీడియా మిత్రులకు, ముఖ్యంగా స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబీకులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులకు నివాళులర్పిస్తున్నాను. సుమారు 200 సంవత్సరాల బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఝాన్సీలక్ష్మీబాయి, తాంతియా తోపే, నానా సాహెబ్, లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, రీ బిపిన్ చంద్ర పాల్ లాంటి దేశ భక్తులు అతివాద స్వాతంత్ర్య పోరాటం సాగించారు. దేశబంధు చిత్తరంజన్ దాస్, గోపాల కృష్ణ గోఖలే, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహుదూర్ శాస్త్రి, రాజాజీ లాంటి మితవాదులు ఒక వైపు భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఉద్ధం సింగ్, చంద్రశేఖర అజాద్ మరియు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లాంటి విప్లవ వాదులు మరొకవైపు చేసిన పోరాటంతో బ్రిటీష్ వారు మన దేశాన్ని వదిలి వెళ్ళారు. స్వాతంత్ర్య పోరాటంలో మన రాష్ట్రం నుంచి కూడా ఎంతో మంది పాల్గొన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ఉన్నారు. మన ప్రాంతం నుంచి పాల్గొన్న ప్రముఖలలో సర్దార్ గౌతు లచ్చన్న, గరిమెళ్ళ సత్యనారాయణ, వావిలాల గోపాల కృష్ణయ్య, కాశీనాధుని నాగేశ్వర రావు ఉన్నారు. బ్రిటిష్ పాలకుల గుండెల్లోకి దూసుకుపోయిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లాలోని మోగల్లు అయినప్పటికీ, విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలో ఉంటున్న తాతగారి ఇంట జన్మించారు. సీతారామరాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉండేది. ఆ కాలంలో చుట్టుపక్కల గల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవారన్నారు. మన దేశ, రాష్ట్ర, జిల్లా అభ్యున్నతికి మన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన త్యాగ మూర్తులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మన అల్లూరి జిల్లా ప్రముఖులైన... మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు, వారి అనుచరులు గ్రామ్ ఘంటం దొర, గామ్ మల్లు దొర, స్వాతంత్ర్య సమరయోధులు మర్రి కామయ్య, పండు పడాల్ పనసలపెద్ది పడాల్, తగ్గి వీరయ్య లాంటి వారు విప్లవ బాటలో పయనించి ప్రాణాలను త్యాగం చేసారు. వారందరికీ ఘన నివాళులు అర్పిస్తు, మహనీయులందర్నీ ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ.. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రగతి సాధనలో మన జిల్లా సాధించిన విజయాల గురించి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వివరిస్తూ.. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ప్రగతి,అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కలెక్టర్ వివరించారు. జిల్లాలోవ్యవసాయ శాఖ ఆద్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను,ఉద్యాన శాఖ ఆద్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, పట్టు పరిశ్రమల శా ఖఅభివృద్ధి కార్యక్రమాలను అలాగే మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణలు, పశు సంవర్థక శాఖ అభివృద్ధి, ఐటిడిఏ పాడేరు కాఫీ పథకం క్రింద చేపడు న్న కాఫీ తోటలు పెంపకం, మహిళా శిశు సంక్షేమ శాఖపంచాయతీ రాజ్,గిరిజన సంక్షేమం ఇంజినీరింగ్ విభాగం గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఉపాధి హామీ పథకం ,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పనితీరు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇటీవల జరిగి నపారిశ్రామిక ఒప్పందాలు, పి. ఎం. జన్మన్ పథకం,గృహ నిర్మాణ సంస్థ(పీవిటిజిపథకం):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లా అభివృద్ధి, సంక్షేమానికి అనేక పథకాలు అందిస్తున్న భారత ప్రధాన మంత్రి కి,రాష్ట్ర ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజానీకం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయుటలో సహాయ సహకారాన్ని అందిస్తున్న పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు మరియు ఇతర ప్రజా ప్రతినిధులకు, పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జిల్లా అభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తున్న జిల్లా అధికార యంత్రాంగానికి, జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీస్ సూపరింటిండెంట్ మరియు పోలీసు సిబ్బందికి అభినందనలు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అహర్నిశలు కృషి చేస్తున్న మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అదికారులకు, మూడు డివిజన్ల సబ్ కలెక్టర్ /ఆర్ డి ఓ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. జిల్లాలో రోడ్ కనెక్టివిటీ కి కృషి చేస్తున్న వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులకు, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తున్న, విద్యా శాఖ, వైద్య శాఖల అదికారులు, సిబ్బందికి, జిల్లా అధికారులకు వారి సిబ్బందికి అభినందనలను తెలియజేస్తున్నాను. జిల్లాలో సమాచార వ్యవస్థ మెరుగుకు కృషి చేస్తున్న వివిధ నెట్ వర్క్ సంస్థలకు దన్యవాదాలు తెలియజేస్తున్నాను. జిల్లా ప్రజలకు న్యాయసేవలు అందిస్తున్న న్యాయాధికారులకు, జుడిషియరి యంత్రాంగానికి కలెక్టర్ దినేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకారం అందిస్తున్న బ్యాంకు అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, ప్రజలకు, ముఖ్యంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్,జే సి అభిషేక్ గౌడ,సబ్ కలెక్టర్ సౌర్యామాన్ పటేల్,డీ అర్ ఓ పద్మలత వివిధ శాఖల అధికారులు,ఉపాద్యాయులు,విద్యార్డులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త



అరకులోయ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న పాల్గొని జెండా ఆవిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రామన్న మాట్లాడుతూ భారతీయులందరూ ఎంతో ఆనందంగా జరుపుకునే పంద్రాగస్టు వేడుకల్లో తాను భాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ తోడ్పాటును అందిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో లవ రాజు, మండల విద్యాశాఖ అధికారి త్రినాథ్ రావు లు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహ నీయులు పోరాడాలని వివరించారు. వారి అడుగు జాడల్లో నడుచుకుంటూ, ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు విద్యార్థులు గీతాలాపన చేశారు. ఇదిలా ఉండగా అరకులోయ బి వి కె పాఠశాలలో ప్రిన్సిపల్ వెంకట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె కృష్ణకుమారి ఈ వేడుకలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధంగా తహసిల్దార్, సంక్షేమ ఇంజనీరింగ్, జిసిసి, ఐసిడిఎస్ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు యండపల్లివలస గ్రామంలోని నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గన్నెల ఎంపిటిసి ఎం లలితా దేవి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జై జగదీష్ , మూర్తి పాల్గొనగా, బివికె పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపుగంటి కృష్ణారావు, ఉపాధ్యాయులు మల్లేష్,కావ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను భవితరాలకుఅందిద్దాం

:రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఆగస్టు 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు గిరిజన సహకార సంస్థ పాడేరు డివిజన్ మేనేజర్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ఆగస్టు 15వ తేదీ సాధారణమైన రోజు కాదని, అది మనకు స్వేచ్ఛను అందించిన శుభదినమని పేర్కొన్నారు.బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది కోట్లాది ప్రజల కలలు సాకారమైన రోజే స్వాతంత్ర్య దినమని అన్నారు ఈ స్వేచ్ఛకు మూలం నిరాహార దీక్షలు, ఇరుకైన జైళ్ల గదుల్లో బంధించబడి చేసిన పోరాటాలు, అనేకమంది చేసిన ప్రాణ త్యాగాల ఫలితమని గుర్తుచేశారు.జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామ రాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, మువ్వన్నెల జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వంటి మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా నేటి యువత స్వాతంత్ర్య యోధ్యమ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి సూచించారు.ప్రజాస్వామ్యానికి ప్రాణ సదుపాయాలు కాదని, సమర్థవంతమైన పాలననే ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ప్రజా సమస్యా సభలో చర్చించబడాలని, ప్రతి కొత్త విధానం ప్రజల శ్రేయస్సు కోసమే ఉండాలని, అదే మన లక్ష్యమని తెలిపారు.నేటి యువత స్వాతంత్ర్య పోరాట చరిత్రను అధ్యయనం చేసి, ఆనాటి త్యాగధనులను స్మరించుకుని దేశానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిసిసి పాడేరు డీఎం కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవారావు,బి టీడీపీ నాయకులు మురళి తాంగుల మహేశ్వరరావు, అచ్చిబాబు, త్రినాధ్ డి ఎం జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు అవార్డు

పాడేరు,ఆగస్టు14,ప్రభాతవార్త



79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అల్లూరిజిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఈయన అనేక సేవా రంగా లలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, మరియు ప్రజలలో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన, స్వచ్ఛభారత్, వాయు కాలుష్యం నివారణ, నీటి కాలుష్యము నివారణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ విని యోగం నిలిపివేత, తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహించడం, మొక్కలు నాటడం, బాల్యవివాహాలు, బాలకార్మికుల గూర్చి అవగాహన కల్పించడం. యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లుగా రిజిస్ట్రేషన్ చేయడంలో భాగంగా ఈ ప్రశంసా పత్రాన్ని పొందానని తెలిపారు. ఈ అవార్డు పొందడం వలన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. ఎన్ .రసూల్, ఐక్య సి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాడేరు,ఆగష్టు15, ప్రభాతవార్త



భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం అల్లూరి సీతారామ రాజు జిల్లా (పాడేరు)లో జరిగిన వేడుకలకు జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ముఖ్య అతిధిగా పాల్గొని అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి మువన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు అనేకమంది తమ ప్రాణాలు సహితం త్యాగాలు చేశారని, ఆ మహనీయులందరి త్యాగాలను మనందరం ఒకసారి స్మరించు కోవాల్సిన శుభదినం నేడని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్, త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామ రాజు వంటి మహనీయులతో పాటు ఆనాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు వారి త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిద్దామని చెప్పారు. అనంతరం జాయింట్ కలెక్టర్, సహాయ కలెక్టర్ చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ఆకర్షించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

పాడేరు,ఆగస్టు15, ప్రభాతవార్త



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేసారు. పోలీసులు, విద్యార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను కలసి సాలువాలు కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల అలరించాయి. ప్రదర్శనలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్డులకు ప్రథమ బహుమతి, పాడేరు కెజిబివి పాఠశాల ద్వితీయ బహుమతి లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. హుకుంపేట కెజిబివి పాఠశాల, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల, పాడేరు కెజిబివి పాఠశాల శ్రీనృత్యాంజలి మ్యూజిక్ మరియు డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేసారు. ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన: ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిద ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయ మరియు ఉద్యాన శకటానికి మొదటిస్థానం, గృహనిర్మాణ శాఖ, ఎపి ఇపిడిసి ఎల్ శకటాలకు ద్వితీయ స్థానం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ స్థానంలో నిలిచాయి. ఆసక్తికరంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఏర్పాటు చేసిన స్టాల్స్ను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. అటవీ శాఖ ప్రథమ స్థానంలో, కాఫీ బోర్డు ద్వితీయ స్థానం, డి ఆర్ డి ఏ వెలుగు స్టాల్ కు తృతీయ స్థానం లభించింది. వేడుకలలో 10 శాఖలు స్టాల్స్ ను ఏర్పాటు చేసాయి. జిల్లా వైద్యారోగ్యశాఖ, గంజాయి నిర్మూలనపై పోలీస్, ఐసిడి ఎస్, సెరీకల్చర్, జిసిసి, విడివికె, డి ఆర్ డి ఏ, జిల్లా సర్వజన ఆసుపత్రి, కాఫీ బోర్డు, అటవీ శాఖలు స్టాల్స్ను ఏర్పాటు చేసాయి. మార్చ్ ఫాస్టలో తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం హుకుంపేట కెజిబివి పాఠశాల విద్యార్థులు ద్వితీయ, పాడేరు ఇంగ్లీషు మీడియ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాల్లో నిలిచారు. పోలీసు జాగిలాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజె అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డి. ఎస్ ఓ సందీప్ రెడ్డి, డి ఆర్ ఓ కె.పద్మలత, ఎన్డీని ఎం.వి. లోకేష్ కుమార్ అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎన్జీఓగా అమృత వెల్ఫేర్ సొసైటీ సంస్థ డైరెక్టర్ వి.మురళి అవార్డు

పాడేరు, ఆగస్ట్ 15, ప్రభాతవార్త



పాడేరు మండలంలో గత 20 సంవత్సరముల నుండి ఆదివాసి రైతులతో పనిచేస్తున్న అమృత వెల్ఫేర్ సొసైటికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అల్లూరి జిల్లాలో ఉత్తమ ఎన్జీవోగా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అమృత వెల్ఫేర్ సొసైటీ సంస్థ డైరెక్టర్ వి.మురళి అవార్డు అందుకున్నారు.అమృత సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో ముఖ్యంగా వాతావరణ మార్పులపై, ప్రకృతి వ్యవసాయము,దేశవాళి కోళ్ల పెంపకం, చేపల పెంపకం, చిరుధాన్యాల యొక్క ఆవశ్యకతను రైతులకు అవగాహన కల్పిస్తూ ఈ అవార్డు అందజేశారు.



# కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు

**రజిత వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి -ఆలయంలో మహిళలచే లలితాసహస్రనామ సామూహిక పారాయణం -250 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు**

విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

విశాఖపట్నం వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా నాల్గవ శుక్రవారం అమ్మవారు రజిత వస్త్రాలంకరణ, బంగారు ఆభరణాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు తెల్లవారుజామున 5 గంటలకు శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, 8వ పేజీలో

# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ -భాగస్వామ్యమైన ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సీపీ, జేసీ, రాజకీయ, అధికార ప్రముఖులు -వివిధ స్కీమ్ల కింద రూ.214.99 కోట్ల నగదు ప్రోత్సాహకాల పంపిణీ, 375 మందికి ప్రతిభా పురస్కారాలు -సంక్షేమానికి, అభివృద్ధికి అద్దంపడుతూ స్టాళ్లు, శకటాల ఏర్పాటు, అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

# మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

**దీనిలో భాగంగానే స్త్రీశక్తి పథకం -74శాతం ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం -మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు దోహదం -మద్దిలపాలెం డిపోలో పథకాన్ని ప్రారంభించిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**



విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యమని రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ఉద్దేశించిన స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి సత్యప్రసాద్ శుక్రవారం నగరంలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే పలువురు మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు అందజేశారు. స్టీల్ ప్లాంట్, కొత్తవలస, చోడవరం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు మెట్రో ఎక్స్ ప్రెస్ టిక్కెట్లను, నీలకంఠాపురం, పార్వతీపురం తదితర దూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు టిక్కెట్లను ఎం.పి. ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌లతో కలసి 8వ పేజీలో

# వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -1000 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

# ఈపీడీసీఎల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం ప్రతినిధి, ఆగష్టు 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం సీఎండీ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో... సంస్థ పరిధిలో 73 లక్షల వినియోగదారులకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో నిరంతరాయ విద్యుత్ సేవలందిస్తూ, ప్రసార-పంపిణీ నష్టాలను 5.8% కంటే తక్కువకు తగ్గించి దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచామని తెలిపారు. పీవీటీజీ గిరిజన ఆవాసాల్లో 23,024 ఇళ్లకు, డీఏ-జెజీయుఏ పథకంలో 1,979 ఇళ్లకు, అలాగే 13,000 నాన్-పీవీటీజీ ఇళ్లకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించామని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద 19,385 గృహాలపై 63.522 మెగావాట్ల సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచామన్నారు. పీఎం -కుసుమ్ పథకంలో భాగంగా వ్యవసాయ పంపుసెట్లకు ఫీడర్ స్థాయిలో సోలారైజషన్ కోసం 220 మెగావాట్ల సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు కోసం టెండర్లు ఖరారు చేశామని తెలిపారు. నూతన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతులు నేరుగా 1912 కాల్‌సెంటర్‌కి ఫోన్ చేసి కనెక్షన్ పొందే సౌకర్యం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 4,123 మంది రైతులు నమోదు చేసుకున్నారన్నారు. సంస్థ పరిధిలో ఇప్పటి వరకు 1,007 సబ్‌స్టేషన్లను నిర్మించామని, విశాఖలో 44 సబ్‌స్టేషన్లను స్కాడా వ్యవస్థతో అనుసంధానం చేసి, వాటిలో 22 సబ్‌స్టేషన్లను అన్‌మెన్డ్ ఆటో స్విచింగ్ సబ్‌స్టేషన్లుగా మార్చామని తెలిపారు.ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా 3,004 కోట్లతో గ్రామీణ ప్రాంతాలకు 24.7 3-ఫేజ్ విద్యుత్ సరఫరా కోసం కొత్త ఫీడర్లు ఏర్పాటు చేశామని, విశాఖ నగరమంతటికి 33 కివి, 11 కివి భూగర్భ కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ద్వారా నెలవారీ 92% బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. అదనపు లోడ్ క్రమబద్ధీకరణ చార్జీల్లో 50% రాయితీ ద్వారా 67,858 మంది లబ్ధి పొందగా, గడువు ను డిసెంబర్ 31 వరకు పొడిగించామని తెలిపారు. కేంద్రీకృత కాల్‌సెంటర్ 1912 ద్వారా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో 96% సంతృప్తి సాధించామని 8వ పేజీలో



# విశాఖలో దేశభక్తితో దద్దరిల్లిన వీధులు

**రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విశాఖ సాటిలైట్ సిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**




# విశాఖపట్నం పోర్టులో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. అక్కయ్యపాలెం పోర్టు గోల్డెన్ జూబ్లీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వేదికగా నిలిచింది. పోర్టు చైర్‌పర్సన్ డా.ఎం. అంగముత్తు ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ గౌరవ వందనం సమర్పించగా, చైర్‌పర్సన్ పరేడ్‌ని పరిశీలించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డా.ఎం.అంగముత్తు మాట్లాడుతూ ముందుగా పోర్టు అధికారులు, సిబ్బంది, స్టీవిడోర్లు, 8వ పేజీలో



# జివిఎంసిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




# స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని హరించే విధంగా కూటమి పాలన

**వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు**




# జెండా ఆవిష్కరించిన స్పీకర్ సతీమణి పద్మావతి




# నర్సీపట్నంలో 54 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ



## ఈపీడీసీఎల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

7వ తరువాయి ..

తెలిపారు. శిక్షణా కార్యక్రమాల్లో గత ఆర్థిక సంవత్సరంలో 7,441 మందికి, ఈ సంవత్సరం నాలుగు నెలల్లోనే 3,155 మందికి శిక్షణ ఇచ్చామని, సాగర్ నగర్‌లో సూపర్ ఈసిబిసి భవనంతో శిక్షణా కేంద్రం నిర్మించగా, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ 5 కోట్ల రూపాయలను గ్రాంట్ మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 97 మంది ఉద్యోగులకు సీఎండీ ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, సీజిఎంలు డి.సుమన్ కళ్యాణి, వి.విజయలలిత, అచ్చి రవికుమార్, బి.అశోక్ కుమార్, బి.సులేఖరాణి, ఎల్.మహేంద్రనాథ్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జివిఎంసిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

7వ తరువాయి ..

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు ఉద్యోగులతో కలిసి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ 79వ స్వాత్రంత్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ముందుగా జీవీఎంసీ కార్యాలయ సమీపాన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ 79వ స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సాధనకు కృషిచేసిన మహాత్ముల త్యాగనిరతిని గుర్తు చేస్తూ వారికి వందనాలను తెలియజేస్తూ సందేశాన్ని అందించారు. ఈ సందేశంలో 2025 స్వాతంత్ర దినోత్సవం యొక్క నేపథ్యం..., “స్వేచ్ఛను గౌరవించడం, భవిష్యత్తుకు స్ఫూర్తినివ్వడం “అనే పిలుపును మన భారతదేశం సూచిం చిందని అందుకు మనమందరం కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు. అనంతరం తన సందేశంలో విశాఖ నగర అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులు, ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధికి, రైల్వే జోన్ సాధనకు కూటమి ప్రభుత్వం సహకరించడం అభినందనీయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖను ఆరోగ్య నగరంగా పరిశుభ్ర హరిత నగరంగా అభివృద్ధికి చొరవ చూపిస్తున్నారన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవాన్ని దేశమంతా అందరూ సంతోషంగా జరుపుకుంటున్నారని, విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందాలని ,ప్రజలు ఆరోగ్య వంతంగా జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నానని తెలియజేస్తూ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రగతి నివేదికను మేయర్ తన సందేశంలో తెలియజేశారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జివిఎంసిలో అందరూ కలిసి సమిష్టి కృషిగా పని చేయడం వలన విశాఖ నగరం అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఉద్యోగి నుండి అధికారి వరకు వారిలో ఒక ప్రత్యేకమైన శైలి ఉంటుందని, తను ఊహించిన దానికంటే అంతకుమించి జీవీఎంసీలో అందరూ విధులు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. అలాగే ప్రతి ఉద్యోగి వారి జీవితంలో ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని, కుటుంబ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రత్యేక దృష్టి సారించి విధులు నిర్వహించుకోవాలని అధికారులకు, ఉద్యోగులు కమిషనర్ సూచించారు. విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు, స్వచ్ఛంద సంస్థలకు, నివాసిత సంక్షేమ సంఘాలకు కమిషనర్ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిద్దె తోటలు పెంచాలి, పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో, మొక్కలను నాటండి, చెట్లను పెంచండి అనే నినాదంతో జీవీఎంసీ కె.కాలనీ పాఠశాల విద్యార్థుల నిత్య రూపకం. అలాగే భారతమాతకు జేజేలు అంటూ దేశభక్తి గీతాలను నృత్య రూపకంలో ప్రదర్శించిన కప్పరాడ, శ్యాం ప్రసాద్ నగర్ బాల్యం కేంద్రాల బాలల ప్రదర్శనను అందరూ తిలకించి వారిని అభినందించారు. జీవీఎంసీలో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన పలువురు అధికారులకు ఉద్యోగులకు, అలాగే విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు, బ్యాంకులకు ప్రశంస పత్రా లను మేయర్, కమిషనర్ అందించి వారిని అభినందించారు. ఈ భారత స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జివిఎంసి అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలకు మేయర్, కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖపట్నం పోర్టులో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

7వ తరువాయి ..

స్టేక్‌హెూల్డర్లు, మీడియా ప్రతినిధులందరికీ హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నం నగర ప్రజలకు మౌలిక సదుపాయల కల్పనకు పోర్టు కట్టుబడి ఉందని చైర్ పర్సన్ వెల్లడించారు. సమాజానికి మేలు చేయడంలో పోర్టు ఎప్పుడూ ముందుకు ఉంటుందని అన్నారు. స్వచ్ఛ భారత్‌లో విశాఖపట్నం పోర్టు దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిచిందని ఇందుకు సహకరించిన పోర్టు ఉద్యోగులను ఆయన ప్రసంసించారు. విశాఖపట్నంలో కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక అధికార యంత్రాంగంతో కలిసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి కృషి చేస్తున్నట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో పోర్టు చరిత్రలోనే రికార్డు స్థాయిలో సరుకు రవాణా చేసినట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ ఏడాది కూడా పోర్టు సరుకు రవాణాలో మంచి ప్రతిభ కనబరుస్తోందని తెలిపారు. సామాజిక బాధ్యతలో బాగంగా సమాజ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దేశ భక్తిని చాటేలా నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. సీఐఎస్ఎఫ్ సిబ్బంది ద్వారా విఐపి భద్రతకు సంబంధించి నిర్వహించిన మాక్ డ్రిల్, స్నిఫర్ డాగ్ ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఆపరేషన్ సింధూర్ తో దేశభక్తిని ప్రదర్శించేలా చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోర్టులో పనితీరులో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, పోర్టు భాగస్వాములు, స్టేక్ హెూల్డర్లకు చైర్ పర్సన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేడుకలను విజయవంతంగా నిర్వహించిన డిప్యూటీ చైర్ పర్సన్, చీఫ్ విజిలెన్స్ అధికారి, పోర్టు కార్యదర్శి, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ మరియు విభాగాధిపతులకు కృషిని చైర్ పర్సన్ ప్రసంసించారు. స్టేక్‌హెూల్డర్లు, ట్రేడ్ పార్టనర్స్ ల నిరంతరం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పోర్ట్ అభివృద్ధికి కోసం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత అంకితభావం, నిబద్దతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, జండా జాతీయ జెండా ఆవిష్కరించారు. క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి మంది పేదలకు చీరల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ యాజమాన్యం పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంకా రాయల తాతాజీ, భరత్, రాజా పాత్రుడు, నరవ రాంబాబు, కృష్ణరాజు, ప్రకాష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ నరసింహాచారి దంపతులు, వివిధ వార్డు అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

7వ తరువాయి ..

అందజేశారు. అనంతరం మంత్రి ఎండాడ వరకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావులతో కలసి సిటీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే పథకానికి రూ.1942 కోట్లు ఖర్చు అవుతున్నప్పటికీ మహిళల సౌకర్యం కోసం ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం మహిళల ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీ వద్ద వున్న 74శాతం బస్సుల్లో మహిళలు ప్రయాణించేందుకు అవకాశం వుందన్నారు. రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ వద్ద 10,187 బస్సులు వున్నాయని, ఇందులో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ తదితర ఐదు రకాల సర్వీసుల్లో మహిళలు ప్రయాణించేందుకు వీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు కుటుంబంలో గౌరవం పెంచాలని, వారికి ఒక ఉన్నతస్థానం కల్పించాలనే ఉద్దేశ్యంతో మహిళల పేరుతోనే ప్రభుత్వ పథకాలన్నీ మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు నెలకు రూ.2000 నుంచి 3000 వరకు ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఇచ్చిన హామీలకు మించి మహిళల కోసం కూటమి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తోందన్నారు. విశాఖ ఎం.పి. శ్రీభరత్ మాట్లాడుతూ మహి ళల్లో చాలామంది చదువుకున్నప్పటికీ బయటకు వెళ్లి ఉద్యోగాలు చేయలేక ఇళ్లకే పరిమితం అవుతున్నారని, ఉచిత బస్సు సర్వీసులు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మహిళలు బయటకు వచ్చి ఉద్యోగాలు చేసు కునే అవకాశం వుంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. దీనివల్ల మహిళలు బాహ్య ప్రపంచాన్ని చూడగలు గుతారనే ఆశాభావం వ్యక్తంచేశారు. విశాఖ జిల్లాలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీ పరిధిలో నడిచే బస్సులు 576 బస్సులు సిద్ధంచేశారని చెప్పారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజలతో శెభాష్ అనిపించుకుంటోందని అన్నారు. ఫ్రీ బస్సు సౌకర్యం వల్ల మహిళలకు ఆర్థికభారం తగ్గుతుందన్నారు. విశాఖ ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఇది విన్నూత్న పథకం అని కొనియాడారు. మహిళలకు అనేక సౌకర్యాల ను అందిస్తోన్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఎంతో భారం పడినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక అందించిందన్నారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం నిశ్శబ్ద విప్లవమని పేర్కొన్నారు. ఈ సౌకర్యం మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, గండి బాబ్జీ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సీతంరాజు సుధాకర్, ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ అప్పలనాయుడు, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్టణం పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు వేడుకల్లో భాగస్వామ్యం కాగా.. రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీతో కలిసి మంత్రి ఓపెన్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించారు. అనంతరం పరేడ్ కమాండర్ జడ్. విజయ్ కుమార్ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి మంత్రి, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. ద్వితీయ శ్రేణి కమాండర్లుగా ఆర్ఎస్సైలు తిరుపతిరావు, వి.నారాయణరావులు వ్యవహరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ అతిథులంతా జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను మంత్రి, కలెక్టర్ గాలిలోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను వివరిస్తూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. జిల్లాను మరింత పురోగతి దిశలో పయనింపజేసేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

### కమనీయం.. రమణీయం...

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు. జ్ఞానాపురం సేక్రెడ్ హార్ట్స్ పాఠశాల విద్యార్థులచే దేశమంటే.. దేశమంటే... మతం కాదోయ్ అనే గేయ నృత్య ప్రదర్శనతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆసాంతం అలరింపజేశాయి. భరతమాత బిడ్డలురా.. బోర్డర్లో ఒరిగెనురా అంటూ నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా అంటూ పద్మనాభం కేజీబీవీ స్కూల్ విద్యార్థులు, భారతీయ సమరస భావన థీమ్ తో తగరపువలస కేథరిన్ పాఠశాల విద్యార్థులు, వందేమాతర... సుందర భారతం.. అంటూ పెందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఏతో.. కాశ్మీర్.. హై.. అంటూ విశాఖ వ్యాలీ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. వేడుకకు హాజరైన అధికారులు, ప్రముఖులు కరచాల ధ్వనులతో విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ మంత్రి, కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వారితో బృంద చిత్రాలు దిగారు.

### కదిలిన ప్రగతి శకటాలు...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ ఎనిమిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ఉద్దేశాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధి అనే థీమ్ తో వీఎంఆర్డీఏ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం పథకం గురించి వివరిస్తూ విద్యాశాఖ, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, ఎన్టీఆర్ పేదలందరికీ ఇళ్లు పథకంపై గృహ నిర్మాణ శాఖ, పేదరికం రహితం -పీ4 విధానం పేరుతో ప్రణాళికా విభాగం, పీఎం సూర్యఘర్ ఆవశ్యకతను తెలుపుతూ ఈపీడీసీఎల్ శకటాలను ప్రదర్శించాయి.

### ప్రగతిని విశేషాలను తెలుపుతూ స్టాళ్లు ఏర్పాటు, నగదు ప్రోత్సహకాల అందజేత

హర్ ఘర్ తిరంగా అనే అంశంపై సమాచార శాఖ ప్రత్యేక స్టాల్ పెట్టగా, సంక్షేమ పథకాలను వివరిస్తూ డీఆర్డీఏ, జీవీఎంసీ-యూసీడీ, ఐసీడీఎస్, పశుసంవర్థక శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు, డ్వామా, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, వైద్యారోగ్య శాఖ, బీసీ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖ, ఏపీఎంఐపీ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. వాటిని జిల్లా కలెక్టర్, జేసీ ఇతర అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. అక్కడి విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనలు బాగున్నాయని అందరికీ కితాబిచ్చారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లో చిన్నారులతో ముచ్చటించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని స్టాళ్ల వద్ద పుంగనూరు ఆవుకు అరటి పండు తినిపించిన మంత్రి దానితో సరదాగా ఫోటో దిగారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కింద రూ.214.99 కోట్ల నగదు ప్రోత్సాహకాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

### శకటాల ప్రదర్శనలో విజేతలు...

సంక్షేమానికి, అభివృద్ధికి అద్దంపడుతూ సాగిన శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ శాఖ ఏర్పాటు చేసిన శకటం ప్రథమం స్థానం దక్కించుకుంది. రెండో స్థానంలో జీవీఎంసీ శకటం, మూడో స్థానంలో సమగ్ర శిక్షా, విద్యాశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటం నిలిచింది. పీఎం సూర్యఘర్ అంశాన్ని వివరిస్తూ ఏపీడీసీఎల్ ఏర్పాటు చేసిన శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. ఆయా శాఖల అధికారులను అభినందిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.

### 375 మందికి ప్రతిభా పురస్కారాలు

ఉత్తమ సేవలందించిన అధికారులకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఐఏఎస్ అధికారులైన వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జేసీ కె. మయూర్ అశోక్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీసీసీ ఎండీ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, డిప్యూటీ కలెక్టర్లు సంగీత్ మాథుర్, ఎస్. సుధాసాగర్, పి. శేషశైలజ, బి.వి. రమణ మంత్రి నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 31 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది పురస్కారాలు స్వీకరించారు. మొత్తం వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 375 మందికి అవార్డులు ప్రదానం చేశారు. వేడుకల్లో విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్, శాసన మండలి విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, దక్షిణ, ఉత్తర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, న్యాయ, పోలీసు, రెవెన్యూ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన స్పీకర్ సతీమణి పద్మావతి

నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

26వ వార్డు గచ్చపు వీధి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు. పద్మావతి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినులు పలు పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి విజయ్, పద్మావతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నడయాడిన భూమి మీద మనం జీవించడం అదృష్టమని అన్నారు. మన దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులు స్వాతంత్ర్య సమరయోధులని తెలిపారు. విద్య ద్వారానే గౌరవం లభిస్తుందని, దానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. ఆయన ప్రపంచ ప్రసిద్ధ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివారని, ముఖ్యంగా విద్యార్థులంతా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, కొలంబియా యూనివర్సిటీ వంటి అత్యున్నత విద్యాసంస్థల్లో చదవాలన్న కోరిక కలిగి ఉండాలని సూచించారు.మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట మాధవి, ఇతర ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి హాయంలో మహిళలకు పెద్దపేట

### స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో భీమిలి ఎమ్మెల్యే గంటా

మధురవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ హయంలో మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారావు మధురవాడ ఆర్టీసీ డిపోలో శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించి మహిళలతో పాటు బస్సులో కొంతదూరం ప్రయాణించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ చిన్నపాటి ఉద్యోగాలు చేసుకునే మహిళలకు గృహిణులకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. రాష్ట్రంలో 10, 187 బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 78 శాతమున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు ఆర్డినరీ మెట్రో, ఎక్స్‌ప్రెస్ బస్సులను మహిళలకు కేటాయించామని తెలపారు. రోజుకు 26,94 లక్షల మంది మహిళలు ప్రయాణించడం వల్ల వ్యయమయ్యే రూ. 1,942 కోట్లు ప్రభుత్వానికి భారం కాదని బాధ్యత అని పేర్కొన్నారు. ఉచిత బస్సుల్లో పెరిగే మహిళ ప్రయాణీకుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని భద్రత ఏర్పాట్లు పటిష్టం చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సూపర్‌సిక్స్ లో అన్ని హామీలను దాదాపుగా నెరవేర్చినట్టేనని చెప్పారు. రాష్ట్రం లోటుబడ్జెట్ లో ఉన్నప్పటికి మెఉది ఏడాది లోనే ఎన్నికల హామీలు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నామని వెల్లడిరచారు. ఉచిత బస్సు సౌకర్యం ఆటో డ్రైవర్లు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన డ్వాక్రా పథకాన్ని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు సైతం కొనియాడారన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, మధురవాడ డిపో మేనేజర్ సుధా బిందు, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కార్పొరేటర్స్ పిల్లా మంగమ్మ గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, మెఉల్లి హేమలత పివి నరసింహం భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, బిఆర్‌బి నాయుడు పాండ్రంగి అప్పలరాజు, పాసి త్రినాధరాఉ, రాంబాబు, నాగోతి సత్యనారాయణ మామిడి దుర్గారావు, దాసరి శ్రీనివాస్, నందిని తాట్రాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్య క్రమానికి ముఖ్య అతిధిగా కార్గిల్ పోరాటయెూధుడు లెఫ్టి నెంట్ కల్నల్ మనోజ్‌కుమార్ సిన్హా హాజరయ్యారు. స్కూల్ బ్యాండ్ రిట్రీట్ విద్యార్థులు ముఖ్య అతిధిని పతాకా విష్కర ణకు తీసుకువెళ్లారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. విద్యార్థులు ప్రాచీన కళ మల్లకంబ్ ద్వారా విన్యాసాలను ప్రదర్శించారు మల్ల కంట్ విద్యద్వారా మల్లయె ఆధులు చేసే విన్యాసాలను చక్కస్తంభం ద్వారా విద్యార్థులు అద్భుతంగా చేయడం జరిగింది. మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలకు రాష్ట్రీయ క్రీడగా మారిన ఈ మల్లకంట్ విధానాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్‌కుమార్ మట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటమనే ఆటలో మనం విజయం సాధించామని ఆట అయిపోయిందని అనుకోకూడదు మన శత్రువులు మనోతో ఎన్నో సంవత్సరాలుగా ఆడుతూనే ఉన్నారు. దేశంలోపల బయట ఉన్న శత్రువుల ద్వారా మన దేశానిన& మనం కాపాడుతూనే ఉండాలి. ఈ ఆటలో అప్రమత్తంగా ఉండాలి. మీ కలలను భారతదేశ కోసం కనండి. దేశానికి ఏమి చేయాలని ఆలోచించండి 2047 వ సంవత్సరానికి మీరంతా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారు అని అన్నారు.మన దేశం ధైర్య సాహసాలలోనే కాదు అధ్యాత్మికంగా కూడా గొప్పయది అంటూ చక్కటి దేశభక్తిని రగలించే సందేశాన్ని అందించారు.అనంతరం స్మైల్స్ పత్రికను విడుదల చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దేశభక్తి, గీతాలతో యెఆగా విన్యాసాలతో దేశనాయకుడల ఫ్యాన్సి డ్రెస్లతో నాట్యం తొ ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ విద్యార్థులను ఆభినందించారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ..

7వ తరువాయి ..

గంధం, పసుపు, కుంకుమ, వివిధ రకాల పండ్ల రసాలతో సహ 108 ద్రవ్యములతో పండితుల మంత్రోఛ్ఛారణల తో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి రజిత వస్త్రాలంకరణ, వివిధ బంగారు ఆభరణాలు మరియు 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక నివేదన గావించి భక్తులకు దర్శనం కల్పించినట్లు దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో 250 మంది మహిళలు సామూహిక లలితాసహస్రనామ పారాయణం చేసిన పిదప దేవస్థాన ఆస్థాన పురోహితులు ఆర్. బి. బి. కుమారశర్మ నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలచే సామూహిక కుంకుమపూజలు నిర్వహించినట్లు శ్రావణమాస ఉత్సవ కార్యనిర్వాహక సభ్యులు కడిమిశెట్టి దంతేశ్వరి, పాలూరి స్వర్ణలత, పూసర్ల అనిత, దేవాలయ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు బాదం నాగ వెంకట కమల సహాయకార్యదర్శి కట్టమూరి ప్రసన్న తెలిపారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు, సామూహిక పూజలు చేసిన మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు దేవస్థాన సంఘ కోశాధికారి దోమ వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ప్రసాద వితరణ జేశారు.

## విశాఖలో దేశభక్తితో దద్దరిల్లిన వీధులు

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో దేశభక్తి పరచిన వాతావరణం నెలకొంది. రోటరీ క్లబ్ ఆఫ్ వాల్టేర్ వారి అనుబంధ రోటరాక్టు విభాగం రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విశాఖ సాటిలైట్ సిటీ నిర్వహించిన జోనల్ ప్రాజెక్ట్ “ వాక్-ఎ-థాన్ ” కార్యక్రమం శుక్రవారం ఉదయం వైఎంసీఏ వద్ద ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం సౌత్ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో గౌరవ అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ నామినీ శోభన్ ప్రకాష్, రోటరాక్ట్ ప్రతినిధి కృష్ణా కెదారిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యంలో సేవలందిస్తున్న హవిల్దార్ (గన్నర్) కళ్యాణ్ .కల్యాని వేదికపై సన్మానించడం విశేషం. రాష్ట్రీయ రైఫిల్స్ విభాగంలో సేవలందిస్తున్న ఆయనకు రోటరీ, రోటరాక్ట్ సభ్యుల తరఫున ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి సేవలందించే ప్రతి పనిలో తాము ముందు ఉంటామని ఆ రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విశాఖ సాటిలైట్ సిటీ అధ్యక్షులు రోటారాక్టర్ నీరజ్ కుమార్, ఆ క్లబ్ కార్యదర్శి రోటారాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను ఉత్తేజపరచటమే ప్రధానమైన లక్ష్యం గా తమ క్లబ్ పనిచేస్తుంది అని ఆ క్లబ్ ప్రధాన సలహాదారు రోటారాక్టర్ కళ్యాణ్, శిక్షణాఅధికారి రోటారా క్టర్ అఖిల్ పట్నాయక్ తెలిపారు. తమ జోన్‌లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలతో యువతలో దేశభక్తిని పెంపొందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఆ ప్రాంత ప్రతినిధి రోటారాక్టర్ దానేశ్ తెలిపారు. ఆ కార్యమానికి సంయోజకునిగా పనిచేసిన రోటారాక్టర్ నీరజ్ కుమార్ తమ క్లబ్ ఇటువంటి కార్యక్రమము చేయటం చాలా ఆనందకరమని తెలిపారు. పీ.డీ.ఆర్.ఆర్. జీవన్ పడాల, పీ.డీ.ఆర్.ఆర్. అలేఖ్య వేగి, మహేష్ సూర్య, మరియు ఇతర నాయకులు ఈ కార్యక్రమాలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వాక్-ఎ-థాన్ విశేష స్పందనను పొందింది. 65 మంది పైగా రోటరాక్టర్లు, రోటేరియన్లు, నగర పౌరులు జాతీయ జెండాలతో పాదయాత్రలో పాల్గొన్నారు. నగర వీధులు త్రివర్ణ పతాకాలతో అలరించగా, “వందే మాతరం”, “భారత్ మాతాకి జై” అనే నినాదాలతో విశాఖ మారుమోగింది.

## స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని హరించే విధంగా కూటమి పాలన

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 15, ప్రభాతవార్త

ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యం, రాజ్యాంగ హక్కులను ఈ కూటమి ప్రభుత్వం అపహాస్యం చేస్తూ పాలన చేస్తుందని విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అన్నారు. మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ సమీపంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగునంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసి 2019లో అధికారం చేపట్టిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. అలాంటి ఈ రాష్ట్రం లో ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు భంగం కలిగిస్తూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా వినియోగించుకోకుండా వారి రాజకీయ స్వప్రయోజనాల కోసం వారికి నచ్చిన విధంగా పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఈనెల 12న జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో ఈ కూటమి ప్రభుత్వం దేశం మొత్తం ఉలిక్కిపడే విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు. వ్యవస్థలన్నింటినీ వారి గుప్పెట్లో పెట్టుకుని వారి స్వప్రయోజనం కోసం స్వాతంత్ర దినోత్సవానికి మూడు రోజుల ముందే ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డుపై ఖూనీ చేసే విధంగా ఈ ప్రభుత్వం స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి స్వేచ్ఛ స్వాతంత్ర్యలను హరించిందని ఇలాంటి పరిణామాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు. ఏది ఏమైనా జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని ఇప్పుడు కూడా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నారని, రాబోయే కాలంలో ప్రజల ఆశీస్సులతో మళ్లీ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గ సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రొంగలి జగన్నాథం, రవి రాజు, కొండా రాజీవ్ గాంధీ, అంబటి శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో 54 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

నర్సీపట్నం , ఆగస్ట్ 15, ప్రభాతవార్త

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో 54 అడుగుల జాతీయ జెండాను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రతిసారి స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటామేమోగాని, ఈరోజు నర్సీపట్నం ఎంట్రన్స్‌లో ఇంత పెద్ద జాతీయ జెండాను ఏర్పాటు చేసి ఆవిష్కరించడం ఒక శుభదినం అని తెలిపారు. మహావీరుడు అల్లూరి సీతారామరాజు నడిచిన భూమిపై పుట్టడం మన అదృష్టమని అన్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివిన బి.ఆర్. అంబేద్కర్ ఆ రోజుల్లోనే పెద్ద యూనివర్సిటీలో చదివిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల గురించి విద్యార్థులు, నేటి యువత తప్పనిసరిగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మనకు దగ్గరలోనే ఉన్న కృష్ణదేవపేటలోని అల్లూరి సమాధి వద్దకు వెళ్లి ఆయన చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావులు చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించారని అన్నారు. నర్సీపట్నంలో స్వర్గీయ డాక్టర్ సుధాకర్ పేరు మీద అత్యుత్తమ లైబ్రరీని ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నట్లు తెలిపారు. డాక్టర్ సుధాకర్ నర్సీపట్నంలోనే మత్తు వైద్య నిపుణుడిగా ఎంతోమందికి సేవలందించారని, కోవిడ్ సమయంలో కూడా ఆయన సేవలు విశేషమని చెప్పారు. ఆ లైబ్రరీ స్థాపనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. అందరూ ఈ కార్యక్రమానికి పుస్తకాలు ద్వారాగా చేయూతనివ్వాలని కోరారు. 2016 నుండి నర్సీపట్నంలో అన్నపూర్ణ అక్షయపాత్ర ద్వారా చింతకాయల పద్మావతి పేదలకు అన్నదానం చేస్తున్నారని, ఏ రోజు కూడా ఎవరినీ డబ్బులు అడగలేదని వివరించారు. నర్సీపట్నంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ కారణంగా డ్రైనేజీలు బ్లాక్ అవుతున్నాయని చెప్పారు. నర్సీపట్నంలో ట్యాంక్ బండ్ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని, ఇది లంబసింగి వచ్చే ప్రతి టూరిస్ట్ చూడదగ్గ విధంగా ప్రత్యేకంగా ఉంటుందని అన్నారు. చెరువు మధ్యలో భారీ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వలన దేశానికి మేలు చేసిన వారమవుతామని విజయ్ అన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





## ప్రశంసా పత్రాలను అందుకున్న విభిన్న విభాగపు అధికారులు











## నాటి నాయకుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం : జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి



విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

జాతీయ పతాకాన్ని ఎగురవేసిన విశాఖ ఎంపీ భరత్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని విశాఖ లోక్ సభ సభ్యులు ఎం.శ్రీ భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది త్యాగధనులు పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అని అన్నారు. నాటి నాయకుల త్యాగాన్ని దేశం ఎప్పుడు మర్చిపోదని అన్నారు ప్రతి ఒక్కరూ నాటి నాయకుల పోరాటాన్ని త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు లొడగల కృష్ణ, ఆరేటి మహేష్, కార్పొరేటర్ గోలగని వీరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వలిశెట్టి తాతాజీ జిల్లా నాయ కులు కొండమ్మ, వానపల్లి గాయత్రి ఫణి కుమారి, విల్లురి చక్రవర్తి, బొడ్డేటి మోహన్, వాండ్రాసి అప్పలరాజు, బర్ల బాలకృష్ణ, కోయిలాడ వెంకటేష్, డాక్టర్ సోమయాజుల సురేష్, తమ్మినేని మోహన్, వానపల్లి సత్య, పొడుగు కుమార్, పసర్లపూడి జయరాజ్ జాన్, సనపల కీర్తి , పివి రమణ, నడిగట్ల శంకర్రావు, కొల్లి రమేష్ జయశ్రీ, కేదరి లక్ష్మి, సారిపల్లి మహేష్, గణగళ్ళ సత్య, మైలిపల్లి శ్రీనివాసరావు, ముత్యాల హరిత, పీవీ వసంతరావు, బడికంట నీలకంఠం, తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం

విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త




"ఈ విశిష్టమైన రోజు, దేశం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తు చేస్తుందని . వారి అచంచలమైన దీక్ష మనమూ దేశానికి సానుకూలంగా సేవ చేయాలనే ప్రేరణ నిస్తుందని" అని మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవి కుమార్ అన్నారు. ఆగస్టు 15 సందర్భంగా శుక్రవారం ద్వారకానగర్ బ్రాంచ్లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన అహింస, సత్యం, విలువలు నేటి ప్రపంచంలో కూడా అత్యంత ముఖ్యమని ఆయన ప్రస్తావించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన "నయా భారత్" థీమ్ను ప్రస్తావిస్తూ, యువతలో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడాన్ని ఆయన ప్రశంసించారు. భారతదేశం తన స్వంతంగా ఆధునిక సాంకేతికతలను అభివృద్ధి చేసుకుని, ప్రపంచ స్థాయిలో పోటీ పడే స్థితికి చేరడాన్ని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ స్వాగతిస్తుందని చెప్పారు. విశాఖ బ్లడ్ సెంటర్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి రక్తదాతలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సర్టిఫికేట్లు అందజేశారు. విశాఖ బ్లడ్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. రామ్ రవి శంకర్ మాట్లాడుతూ, "రక్తదానం ఒక పవిత్రమైన కర్తవ్యము. రక్తనష్టము, రక్తహీనత, క్యాన్సర్ వంటి అనేక వ్యాధులతో బాధపడే లక్షలాది మంది బాధితులకు ఇది అమూల్యమైన సహాయమవుతుంది," అని చెప్పారు."రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ప్రతీ సంవత్సరం మా సంస్థలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఒక సంప్రదాయం" అని మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్ఆర్ మేనేజర్ బి దివ్య జ్యోతి తెలిపారు.

## గీతంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రసంగించారు. ఎందరో మహనుభావుల త్యాగఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి బాధ్యతతో మరింత సమర్ధంగా ముందుకు తీసుకు వెళ్ళాలన్నారు. వ్యక్తులుగా ప్రతి ఒక్కరు శక్తివంతమైన ఆదర్శాలు, భావాలతో దేశంలోని పలు సమస్యలను సమర్ధంగా పరిష్కరించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులను సమాజం గురించి ఆలోచించే వ్యక్తిత్వం ఉన్న వారుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత అధ్యాపకులదేనన్నారు. గీతంలో ప్రతి అధ్యాపకుడు పరిశోధనలపై దృష్టి సారిస్తూ స్వయం సంవృద్ధి దిశగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, గీతం ప్రో–వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు, జిమ్సర్ ప్రోవిసి డాక్టర్ బి.గీతాంజలి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, ఎన్సిసి అధికారులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు,వివిధ కళాశాలల డీన్లు, డైరక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి వాటి విజేతలకు బహుమతులను అందజేశారు.

## మధురవాడలో నేడు నీటి సరఫరాకు అంతరాయం : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జోన్–2 మధురవాడ ప్రాంతంలో ప్రజా అభివృద్ధి పనులు జరుగుచున్న కారణంగా శుక్రవారం సాయంత్రం నీటి సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం జరుగునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో మధురవాడ ప్రాంతంలో పలుచోట్ల అభివృద్ధి పనులు జరుగుచున్నందున ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరాలో శుక్రవారం సాయంత్రం ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు, తక్షణమే మరమ్మత్తు పనులు పూర్తి చేసేలా జీవీఎంసీ యంత్రాంగం ఆ పనులను శుక్రవారం రాత్రికి పూర్తి చేసేందుకు జీవీఎంసీ చర్యలు చేపట్టిందని, ఆయా పనులు శుక్రవారం రాత్రికి పూర్తయ్యే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు.

## ఆర్యవైశ్య యువజన సంఘంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

విశాఖపట్నం వన్ టౌన్ ప్రాంతంలో పోలీస్ స్టేషన్ వద్ద గల ఆర్యవైశ్య యువజన సంఘం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ ఉప్పల భాస్కరరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ సభను ఉద్దేశించి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టేందుకు కృషి చేసిన ఆ మహనీయుల త్యాగం మనం నిత్యం గుర్తుపెట్టుకొని దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. స్వాతంత్రం సాధించి 79 సంవత్సరాల అనంతరం కూడా మన దేశం ఇరుగుపొరుగు దేశాల నుండి యుద్ధ పరిస్థితులు నెలకొనడం వల్ల భారత దేశ పౌరులు అందరు మన దేశ నాయకత్వానికి అండగా నిలవాలన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నేతి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాటి బ్రిటిష్ పాలకుల నుండి భారతదేశ స్వాతంత్రం సాధించడానికి కృషి చేసిన మహనీయుల అందరికీ నివాళులర్పించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి ముందు ఆర్యవైశ్య యువజన సంఘం ప్రాంగణంలో గల అమరజీవి పొట్టి శ్రీరాములు శిలా విగ్రహానికి పుష్పమాలాంకృతులు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి కట్టమూరి సూర్యనారాయణ, కోశాధికారి దుర్గా సూకేశ్వరరావు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, వాసవి కళ్యాణమండపం సంఘం కార్యదర్శి నున్న గోపాల్, కల్లూరి సత్తిబాబు, పాలూరి రామకృష్ణ, దుర్గా సోమేశ్వరరావు, కేఎంవిఎస్ టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఎస్బిఐలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్బిఐ హెచ్ ఎల్సి 2 ఏజీఎం కె మల్లికార్జునరావు మాజీ సైనికు ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఎందరో మహనుభావుల త్యాగఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి బాధ్యతతో మరింత సమర్ధంగా ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. వ్యక్తులుగా ప్రతి ఒక్కరు శక్తివంతమైన ఆదర్శాలు, భావాలతో దేశంలోని పలు సమస్యలను సమర్ధంగా పరిష్కరించవచ్చునని పేర్కొన్నారు. తమ హెచ్ఎల్సి 2లో అందరూ సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎస్బిఐ అంటే ప్రపంచంలోనే ఒక బ్రాండ్ అని వాటిని ఎప్పుడు మొదటి స్థానంలోనే ఉంచాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు చేసిన కర్ర సాము పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులను ఏజీఎం కె.మల్లికార్జునరావు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి వాటి విజేతలకు బహుమతులను అందజేశారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పద్మనాభం, ఆగస్టు 15,ప్రభాతవార్త

మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు, ఎండిఒ, కార్యాలయం వద్ద ఎంపీపీ కె.రాంబాబు జాతీయ జెండాను ఎగురవేసారు. పోలీసు స్టేషను వద్ద సి.ఐ.శ్రీధర్, విద్యుత్ సబస్టేషను వద్ద ఎఈ జగన్మోహన్లు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఉత్తమ సేవలను అందించిన వి ఆర్ ఒ రఘు, సిబ్బందికి మెమొంటోలను తహశీల్దారు ఆనందరావు,ఎంపీపీ రాంబాబు అందజేసారు. అలాగే విద్యార్ధులకు వారు నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపిటీసీ లక్ష్మీ,ఎంపిడిఒ విజయకుమార్,నాయకులు ఎర్రినాయుడు, చైతన్య పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవ రాజీవ్ నగర్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి శ్రీనివాస్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం రావడానికి కృషి చేసిన వీరులను స్మరించుకోవడమే కాకుండా జాతీయ జెండాకు గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యమని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్న రాజీవ్ నగర్ సంఘం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## విశాఖలో పలు పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల ఆవరణలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో సీఐ జీడీ బాబు పతాకావిష్కరణ గావించారు. అలాగే టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఐ ఎర్రం నాయుడు పతాక ఆవిష్కరణ చేశారు. ఎంవిపి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఐ మురళి జాతీయ జెండాలు ఎగురవేశారు..ఈ కార్యక్రమాల్లో ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సిసిఎస్ శేఖర్ను వరించిన ఐపీఎం



విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త

విశాఖ సిటీ సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్)లో ఏఎస్ఐగా పని చేస్తున్న పెదిరెడ్డి చంద్రశేఖర్ను 'ఇండియన్ ప్రెసిడెన్సీ మెడల్–2025' (ఐపీఎం) వరించింది. ఏపీ వ్యాప్తంగా 20 మంది పోలీస్ అధికారులు ఈ మెడల్స్ ప్రకటించగా ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలో ఏకైక ఏఎస్ఐ చంద్రశేఖర్ ఒక్కరేన నని అధికారులు చెబుతున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చే పోలీస్ సిబ్బందికి అందజేసే ఐపీఎం శేఖర్కు రావడంతో అధికారులు, సహచర సిబ్బంది ఆయన్ను అభినందనలతో ముంచెత్తుతున్నారు. 1984లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా చేరిన శేఖర్ ట్రాఫిక్, క్రైం, శాంతిభద్రతల విభాగాల్లో పని చేసి అందరితోనూ మన్ననలు అందుకున్నారు. పలు కీలక కేసుల్ని ఛేదించి అధికారుల ప్రశంసలందుకున్నారు. ఇదిలా ఉంటే శేఖర్కు ఐపీఎం ప్రకటించడంతో పంద్రాగస్టు సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో భాగంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ హరీంధర ప్రసాద్, పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ తదితరులు వేదికపై ఘనంగా సత్కరించి, అభినందించారు. తనకు ఈ మెడల్ రావడం వెనుక సీపీ బగ్చీతో పాటు సీసీఎస్, ఇతర అధికారుల సహకారం మరువలేనని ఈ సందర్భంగా శేఖర్ తెలిపారు. ఐపీఎం అందుకోనున్న శేఖర్కు గతంలోనూ పలు అవార్డులూ, రివార్డులు వరించాయి. డీజీపీ సేవా పతకంతో పాటు ఉత్కృష్ట పతకం, కమెండేషన్ డిస్క్ (జీఏపీ), సీపీ అప్రిషియేషన్ పతకాలు 18తో పాటు నగదు, జీఎస్సీకి సంబంధించి 220కి పైగానే అందుకున్నారు. 42ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పని చేస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి చేరుకున్న శేఖర్ ఇప్పటి వరకు 229 రివార్డులందుకున్నారు.

## ఇస్కాన్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త



సాగర్నగర్ ఇస్కాన్ ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ సంపత్ వినాయగర్ దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి డివివి ప్రసాదరావు, ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజి, మాతాజీ డాక్టర్ నితాయ్ సేవిని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివివి ప్రసాదరావు భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ భూమి పైన జీవిస్తున్న ప్రతి ఒక్కరూ లీలావతాలుడైన శ్రీకృష్ణ పరమాత్ముని భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. ఎవరైతే హరేకృష్ణ మహా మంత్రాన్ని క్రమం తప్పకుండా స్మరిస్తారో వారికి శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహం కలుగుతుందని తెలిపారు. సాగర్నగర్ ఇస్కాన్ శాఖ చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలలో భాగంగా శ్రీ రాధా దామోదర మందిరంలో నిర్వహించిన హరే కృష్ణ మహామంత్రి సంకీర్తన, శ్రీకృష్ణ లీలలపై సాంబాదాస్ ప్రభూజి ఆధ్యాత్మిక ప్రసంగం, సాంస్కృతిక పోటీలలో భాగంగా సోలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇస్కాన్ విశాఖ శాఖ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజి, మాతాజీ డాక్టర్ నితాయ్ సేవిని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఫెస్టివల్ కో ఆర్డినేటర్ సంస్థ పిఆర్ఓ ఎంవి రాజశేఖర్, వంశీ ప్రభు, జీవితకాల సభ్యులు, భక్తులు, సేవకులు, మహిళలు సాంస్కృతిక పోటీదారులు పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణం శ్రీకృష్ణ మహా మంత్రంతో మారుమ్రోగింది.

## ఉత్తమ అవార్డును అందుకున్న పద్మనాభం తహశీల్దారు ఆనందరావు



పద్మనాభం, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన తహశీల్దారు కె.ఆనందరావుకి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాదు ఉత్తమ అవార్డును అందజేసారు. అలాగే ఈ సంవత్సరం గణతంత్రం దినోత్సవం నాడు కూడా జిల్లా కలెక్టరు నుండి ఉత్తమ అవార్డును అందుకున్నారు. తహశీల్దారుకి ఎంపీపీ రాంబాబు, ఎ ఎం సి ఛైర్మన్ రామస్వామినాయుడు, టీడీపీ, వైసీపీ, బి.జె.పి అధ్యక్షులు రమణ, లక్ష్మణరావు, నాగమణి, మాజీ జెడ్పీటీసీ దాము అభినందనలు తెలిపారు.

## జీవీఎంసీ 68వ వార్డులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త




79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 68వ వార్డు అక్కిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, పంచవటి టౌన్షిప్లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేసి, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించారు. దేశాభివృద్ధి పథంలో ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష నాయకులు, మాజీ సైనికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.







# ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు




**అనకాపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో ఏర్పాట్లు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జాతీయ పతాక ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు పరేడ్ సమీక్షచేసారు. స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం అనంతరం ఏర్పాటుచేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంధ సంస్థ లకు ప్రతిభాపురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల శకటాలను,స్టాల్స్ ను రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హా లతో కలిసి తిలకించారు.శకటాలుజిల్లా పోలీస్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, రవాణా శాఖ, వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పౌర సరఫరాలు, తూనికలు కొలతలు శాఖ లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ మరియు రహదారులు భవనాలు శాఖలు, వ్యవసాయ పశు సంవర్ధక మత్స్య శాఖ, పరిశ్రమలు శాఖ, సాంఘిక, గిరిజన మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని ప్రమాద శాఖలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించారు. శకటాలలో మొదటి బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సొంతం చేసుకోగా, రెండవ బహుమతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ, మూడవ బహుమతి రవాణా శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,పరిశ్రమలు శాఖ ఎపిఐఐసి సంయుక్తంగా సొంతం చేసుకున్నాయి. సాంస్క ృతిక కార్యక్రమాలుమాతా శిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులు వందేమాతరం గీతం, కే.జి.బి.వి. సబ్బవరం విద్యార్థినులు, ఎ.బి.ఎస్. ఇంగ్లీష్ మీడియం స్కూల్, లేమర్తి, జెడ్. పి.హెచ్. స్కూల్ జి. కోడూరు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల తాటిపర్తి, గుడ్ సెపర్డ్ స్కూల్, అనకాపల్లి ఏం. జె. పి. ఎ. పి. బి. సి. డబ్ల్యూ. ఆర్. స్కూల్ మరియు జూనియర్ కాలేజీ, తానాం కె. జి. బి. వి., అచ్చుతా పురం ఐ.డబ్ల్యూ.హెచ్. సి. బాలికల పాఠశాల, కశింకోట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి యోగా ప్రదర్శన ప్రజలను విశేషం గా ఆకట్టుకున్నాయి. సాంస్క ృతిక నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరచిన పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి మాతా శిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులు సొంతం చేసుకోగా, రెండవ బహుమతి కె. జి. బి. వి.,అచ్చుతాపురం, మూడవ బహుమతి ఐ.డబ్ల్యూ.హెచ్. సి. బాలికల పాఠశాల, కశింకోట విద్యార్థులకు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన 422 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ పెరేడ్ కమాండర్గా పి. నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లారెవిన్యూ అధికారి వై.సత్యనారా యణరావు, అనకాపల్లి, నర్సీపట్నం షేక్ ఆయిషా, వి వి రమణ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగపరచుకోండి

**- ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్రాజు**

**చోడవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్లో భాగంగా శ్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని దీనిని సద్వినియోగపరుచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆయన శ్రీ శక్తి ఉచిత బస్సును మహిళలు కూటమి నాయకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రయాణంలో మహిళలు బాలికలు ట్రాన్స్ జెండర్లు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం సాగించవచ్చని చెప్పారు. రేషన్ కార్డు గాని ఆధార్ కార్డు గాని బస్సులో చూపించి జీరో టికెట్టు పొందాలన్నారు. అవసరం మేరకు మహిళలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నారా లోకేష్ కు మహిళా తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గూనూరు మల్లు నాయుడు,జీవి సత్యనారాయణ, కనిశెట్టి మాధిరాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, పట్టణ అధ్యక్షులు చిన్న, కొండ నాయుడు, గోవిందరావు, గూనూరు సురేష్, కొట్టాపు రూపా దేవి చిన్న, తోపాటు నాలుగు మండలాల కి చెందిన పార్టీ నాయకులు కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండలానికి ప్రశంసా పత్రాలు పంట.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ,జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఎస్పీ తుహిన్ సిన్హా ల ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రధానంగా రెవెన్యూ, పోలీసు శాఖలకు ఇటువంటి అవకాశం దొరికింది. సిఐ కె. కుమార్ స్వామి తోపాటు డిప్యూటీ తాసిల్దార్ జి వి ఎస్ నారాయణరావు, వీఆర్వో మూర్తి, వీఆర్ఏ మహేష్ తో పాటు వేంపాడు పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందుకున్న మండల స్థాయి అధికారులకు పలువురు ప్రజాప్రతినిధులు, సాటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, ఆగస్టు 15,ప్రభాతవార్త**



పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ రమాకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సార్వత్రిక ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని వాగ్దానం చేశామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ పథకాలను అమలు దిశగా చర్యలు చేపట్టారు అందులో భాగంగా నేడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని మహిళలకు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం నవరత్నాలు అని చెప్పిందని ఏ రత్నం కూడా ప్రజలకు అందజేయలేదని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ వచ్చామని ఇందులో భాగంగానే నేడు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించామన్నారు. అనంతరం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల అన్ని పథకాలను ప్రవేశపెడుతున్నామని ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రవేశపెట్టామని ఇప్పుడు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందిస్తున్నామని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని పేదలకు ,మహిళలకు అండగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ప్రగడ నాగేశ్వరరావు బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు ఉచిత టిక్కెట్లను పంపిణీ చేశారు. మొట్టమొదటి టిక్కెట్టు చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ ధూళి రంగనాయకులు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని భాస్కర్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, కూటమి నాయకులు బోద్ధపు శ్రీనివాసరావు, గొర్ల నానాజీ, ఊటకూటి రమేష్ నాయుడు,కొటారు శ్రీనివాసరావు, ఎక్స్ మాజీ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు,కరణం రవికుమార్, దంట్ల వెంకటస్వామి, రాజన మహేష్, ఆర్టీసీ అధికారులు, మెప్మా సి ఎం ఎం పద్మావతి, ఆర్పీలు మహిళలు పాల్గొన్నారు.

## అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దాం

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు**

**చోడవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 79 వ జాతీయ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అలాగే చోడవరం పట్టణంలో బాలికోనత పాఠశాల, ఎండిఓ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, హోర్డింగ్ రెస్ట్ హౌస్, కోపరేటివ్ సొసైటీ, ఇందిరా పార్క్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, కె కాలనీ స్కూల్, వాకర్స్ క్లబ్ వద్ద జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఎందరో మహనీయులు దేశభక్తులు వీరోచిత పోరాటలు చేసి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న నేడు మనమందరము ఆస్వాదిస్తున్నామని తెలియజేశారు అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు అనంతరం బుచ్చయ్య పేట, రావికమతం, రోలుగుంట మండలాలలో జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, చోడవరం మాజీ ఎంపీపీ సత్యనారాయణ (పెదబాబు), జనసేన సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్, గూనూరు సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్పిటిసి మచ్చిరాజు, సకురు కోటేశ్వరరావు, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, ప్రభాకర్, దేవుళ్ళు, ద్వారపూడి శ్రీనివాసరావు, గొర్ల కృష్ణవేణి, బుజ్జి, పార్ధు, విస్సు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు..

**- పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్..**

**ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త**



పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లా డుతూ ఎందరో మహనీయులు, దేశభక్తులు వీరోచిత పోరాటం చేసి మనకి స్వతంత్రాన్ని ఇచ్చారని, ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితమే ఈరోజు మన స్వేచ్ఛకు కారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆగస్టు 15 స్వతంత్రం దినోత్సవం రోజునే కాకుండా ప్రతిరోజు స్వతంత్రం వచ్చింది మనం ఏం చేస్తున్నామన్నది ఒకసారి ఆలోచించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రాంతానికి ఏదో ఒకటి మంచి చేయాలనే ఉద్దేశంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమంలో జిల్లా నుండి గొల్లపల్లి నారాయణమూర్తి శిష్ట లింగమాంబ నారాయణ శర్మ ఇలాంటి ఎందరో ప్రముఖులు చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్, ఆర్ ఐ విష్ణుమూర్తి, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, ఎంపీడీవో కొండలరావు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీనివాసరావు ,కూటమి నాయకులు పిట్టా శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆడారి పూరి జగన్నాథం, ఎం రమేష్, స్థానిక గ్రంథాలయ అధికారి ఆనంద్, పట్టణ ఎస్సై సావిత్రి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలి

**మాకవరపాలెం ఆగస్టు 15 ప్రభాతవార్త**



మహనీయుల త్యాగాలతో సముపార్జించిన స్వాతంత్రంలో అవినీతి లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉండాలని తహసీల్దార్ బి.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని రెవెన్యూ కార్యాలయం,మండల పరిషత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మేజర్ పంచాయతీ మాకవరపాలెంతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సముదాయంలోనూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు( సర్వం) జాతీయ జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బి.వెంకటరమణ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మాకవరపాలెం పంచాయతీలో సర్పంచ్ అల్లంపల్లి శిరీష, తామరం పంచాయతీలో సర్పంచ్ గొంతెన చల్లారత్నం, బూరుగుపాలెం హైస్కూల్లో సర్పంచ్ వబ్బలరెడ్డి వెంకటరమణ, జి. కోడూరు హైస్కూల్లో గ్రామ పెద్దలు మళ్ల జైబాబు, వెలగా రమణ, శెట్టిపాలెంలో సర్పంచ్ అల్లు రామునాయుడు, భీమబోయిన పాలెంలో రుత్తల నందకిషోర్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్వతంత్ర వేడుకలను ఉద్దేశించి తహసిల్దార్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు జీవితాలను పణంగా పెట్టుకుని సాధించిన స్వాతంత్రం వలనే మనం స్వేచ్ఛ వాతావరణంలో జీవనం సాగించేందుకు అవకాశం కలిగిందన్నారు. ప్రతి ఒక ఉద్యోగి అవినీతి సమాజం కోసం తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ సర్వం మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అసువులు బాపిన మహనీయులు మనందరికీ ఆదర్శంగా నిలుస్తారన్నారు. రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ నూకరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రపాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాసరావు, ఎంపి హెచ్ఓ సత్తిబాబు, మండల పరిస్థితి గౌరవ సభ్యులు రుత్తల యర్రపాత్రుడు, ఆర్.వై పాత్రుడు, ఇంచార్జ్ ఎంపీడీవో మేరీ, వైసిపి నాయకులు చిటికిల వెంకటరమణ, రుత్తల వాసు, పెట్ల భద్రాచలం, తదితరులు పాల్గొన్నారు. తామరం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు..

**ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహనీయులు దేశభక్తులు విరోచక పోరాటాలు చేసి సంపాదించుకున్న స్వాతంత్రాన్ని నేడు మనమందరము ఆస్వాదిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాన సూర్య నాగేశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, ఆదిమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొట్టారు సాంబ, క్లస్టర్ ఇన్చార్జిలు కరణం రవికుమార్, సేనాపతి నాగేశ్వరరావు, బోద్దపు రమణ, పట్టణ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ దంట్ల వెంకటస్వామి, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, గుర్రాల రాము, చిన్నారావు, దేవా నాగేంద్ర, ఉండా దేవుళ్ళు, రాజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్న సిఐ ధనుంజయ్ రావు

**ఎలమంచిలి ,ఆగస్టు 15, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ధనుంజయరావుకు ఉత్తమ పోలీస్ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖల వివిధ భాగాల్లో పోలీసు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావుకు హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన ఎక్సైజ్ సీఐ తేజో వెంకట కుమార్..

**ఎలమంచిలి ,ఆగస్టు 15, ప్రభాతవార్త**



అమరావతిలో జరిగిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలమంచిలి ఎక్సైజ్ సీఐ తేజో వెంకట కుమార్ ఉత్తమ ఉద్యోగ అవార్డు పొందారు. ఈ అవార్డును కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి తేజో వెంకట్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది తేజ వెంకట కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ప్రశంసలు అందుకున్న కార్యదర్శి "మజ్జి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన మండలంలోని వేంపాడు సచివాలయ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావుకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శ్రీనివాసరావు సంవత్సరపాటు నక్కపల్లి ఇన్చార్జి ఈవో పి ఆర్ డి గా పనిచేసిన విషయం తెలిసినదే.! బాధ్యత కలిగి అప్ప చెప్పిన పనిని సాధ్యం చేసే శ్రీనివాసరావుకు ఈ ప్రశంస పత్రం దక్కింది. మజ్జి శ్రీనుకు ఉత్తమ ప్రశంస పత్రం అందటం పట్ల సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు, కల్లేపల్లి బాబ్జి రాజు, ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు, అయినంపూడి సురేష్ రాజు, పళ్ళ రాంబాబు ,కల్లేపల్లి వెంకటపతి రాజు, వరహాల రాజు, కమ్మెళ శివరామకృష్ణ, విజయబాబు, ముల్లి శ్రీనివాసరావు లతోపాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కసింకోట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



కసింకోట మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి, ప్రజలకు విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు పలు విన్యాసాలు నిర్వహించారు. ఇంకా జాతీయ గీతాలు ఆలాపిం చారు. కసింకోట పోలీస్ స్టేషన్లో సిఐ అల్లు స్వామి నాయుడు, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆగస్టు 15: మండలంలోని 79వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు, కర్మాగారాలు, ప్రైవేటు సంస్థలతో పాటు ప్రజలు వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడులను విజయవంతంగా నిర్వహించారు. దేశభక్తిని, సమైక్యతను చాటుకున్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ,ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ల ఆధ్వర్యంలో కార్యాలయాల్లో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై కే. సన్ని బాబు, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ సిలారి, 50 పడకల ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నక్కపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి నేతల జయ రత్నకుమారి, జూనియర్ కళాశాల, ఏపీ రెసిడెన్షియల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలతో పాటు ఫైర్ స్టేషన్ ప్రాంతాల్లో జాతీయ పతాకాని పాఠశాల చైర్మన్లు, సర్పంచులు ఎగురవేశారు మండల, గ్రామ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం నరేష్, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, ఎస్సై సన్నీ బాబు, విఆర్వోలు సంఘ నాయకులు కామరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, పిఎసిఎస్ వేంపాడు అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ లతోపాటు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పలు శాఖల ఉద్యోగులు ఉన్నారు.

## మహాత్ములకు ఘన నివాళులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, విప్లవ వీరుడు అల్లూరి విగ్రహాలకు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, ఎస్సై సన్నీ బాబు, రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం .నరేష్ తో పాటు వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, అల్లాడ కొండబాబు, పలువురు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు ఉన్నారు.

## ఆ.. చిన్నారులను చూసి మురిసిపోయిన ట్రైన్ ఎస్సై "సాహిబ అంజుమ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి, భరతమాత వేషాలతో వచ్చిన చిన్నారులను చూసి ట్రైన్ ఎస్సై సాహిబా అంజుమ్ మురిసి పోయారు. వారి ఎదుట వంగి ఆశీర్వదించి మిఠాయిలు పంచిపెట్టారు.

## ఆ.. సర్పంచ్కు అరుదైన అవకాశం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలంలోని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతులు మీదగా పెట్టుగొల్లపల్లి గ్రామ సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి కీ ఢిల్లీలో అరుదైన గౌరవం లభించింది.

## ప్రధానితో పెట్టుగొళ్ళుపల్లి సర్పంచ్ "వెంకట ప్రశాంతి"

నక్కపల్లి, ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్ర మోడీ ని ఎస్. రాయవరం మండలంపెట్టుగొళ్ళుపల్లి సర్పంచ్ వెంకట ప్రశాంతి భర్త నరసింహార్తులు ఢిల్లీలోని ప్రధాని నివాస గృహం వద్ద కలిశారు. ఆ సందర్భంలో ఆయనతో ఫోటో దిగారు. ప్రధానంగా రాష్ట్రం నుంచి దేశ రాజధాని లో జరిగే 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అనకాపల్లి జిల్లా నుంచి పెట్టుగొళ్ళుపల్లి సర్పంచ్ పాల్గొన్న విషయం తెలిసినదే.! ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా జీవితంలో ఇది మరుపు లేని సంఘటనని ఇటువంటి అవకాశం దొరకడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని సర్పంచ్ ఆనందం వ్యక్తం చేస్తూ అన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వీసం రామకృష్ణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, కొలనాటి దుర్గాప్రసాద్, నానాజీ, అల్లాడ కొండబాబు ,మామిడి వరహాలు బాబు ,సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ, దేవరపు వెంకట సత్తయ్య తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నక్కపల్లి, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రమైన నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జాతీయ జెండాను శివ దత్తు చేతుల మీదుగా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురం దాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, నక్కపల్లి రాజు, ఎలమంచిలి చంద్రరావు, జోగారావు లతోపాటు జి. సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణ పథకం 85వార్డులో ప్రారంభం

అగనంపూడి, ప్రభాతవార్త




జీవీఎంసీ 85 అగనంపూడి బస్ స్టాప్ లో సూపర్ సిక్స్ ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళా ప్రయాణికులు మధ్య అర్భద్వనాలతో ప్రారంభమైనది. విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర బిజెపి నాయకులు పివిఎన్ మాధవన్ ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ఆగస్టు 15 స్వతంత్రం దినోత్సవం సందర్భంగా ఏడాదికి రూ1,942 కోట్లు తో స్త్రీ శక్తి పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. విశాఖ పార్లమెంటరీ టిడిపి కార్యదర్శి గంతకోరు అప్పారావు మాట్లాడుతూ మహిళకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్స్ కు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణము ఉంటుందని. బస్సు ఎక్కిన వెంటనే గుర్తింపు కార్డు చూపించి కండక్టర్ ఉచిత టికెట్ ఇస్తారు. పూర్తిగా ఉచితము కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రైవర్ కి కండక్టర్ కి బస్సులో ఎక్కిన మహిళకు స్వీట్స్ పంచిపెట్టడం జరిగినది. 85వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 85 వ వార్డు టిడిపి నాయకులు కొర్రయి జగదీష్, వద్దాది శ్రీనివాసరావు తలారి శీను దుల్ల చెల్లారావు గజేంద్ర బిజెపి నాయకులు కోసురి తాతారావు బైలపూడి విజయ్ జనసేన పార్టీ నాయకులు విందుల నాగేంద్ర లక్కరాజు శ్రీనివాస్, కండక్టర్, డ్రైవర్ మహిళలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో "బోడపాటి"

నక్కపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కేంద్రంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొనే కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా పలువురు చిన్నారులతో కలిసి సంతోషంగా గడిపారు.

## ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న డిపి కనకారావు

అగనంపూడి ప్రభాతవార్త



అనకాపల్లిలో జరిగిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు హోమ్ మంత్రి అనిత చేతుల మీదుగా ఏపీ ఈపీడీసీఎల్ పరవాడ సెక్షన్ సంబంధించిన డిపి కనకారావు ఉత్తమ అధికారిగా అవార్డు పొందరు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది., శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు


ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త



పట్టణములోని మున్సిపల్ కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ల రామకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు,మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, డాక్టర్ త్రినాథ్, దూది నరసింహమూర్తి, కొటారు వెంకటేశ్వరరావు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుకు ఉత్తమ సేవా పురస్కారం

పాయకరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త



విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభతో పాటు ఉత్తమ సేవలు అందించిన స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ విభాగం ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర రాజధాని (అమరావతి) మంగళగిరిలో శుక్రవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్,ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుకు ఉత్తమ సేవ పురస్కారం సహా ప్రశంసా పత్రం అందజేశారు.తనకు అప్పగించిన బాధ్యతలను తూ.చ తప్పకుండా నిర్వర్తించడంతో పాటు విధి నిర్వహణలో అమితమైన కృషి, నిబద్ధతకు గుర్తింపుగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుకు ఇదివరలో వరుసగా మూడుసార్లు ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపిక కాగా సంబంధిత విభాగం ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. తాజాగా 2025 ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో క్రమశిక్షణకు మారుపేరుగా, విధి నిర్వహణలో అసాధారణ నైపుణ్యం కనపరుస్తున్న స్థానిక ఎక్సైజ్ శ్రీనివాసరావు మరలా నాలుగోసారి ఉత్తమ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల స్థానిక ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సహా ప్రజా ప్రతినిధులు పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## అరకు లోయలో ఎగరని జాతీయ జెండా..

అరకు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త




భారతదేశ మొత్తం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకుంటే, అరకు లోయ లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం జెండా వందనం కాన రాలేదు. ముఖ్యంగా అరకులోయ లోని పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం, సబ్బుల తయారీ కేంద్రం, శాఖ గ్రంథాలయం, ఆర్ డబ్ల్యు ఎస్ కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ, కార్యాలయాల్లో జెండా వందనం కాన రాలేదు అరకులోయ మండల వ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలు అంబరాన్నీ అంటితే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగరలేదు. భారతదేశానికి స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెడితే, అరకులోయలో మాత్రం పలు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి, జాతీయ జెండాను ఎగురవేయకపోవడంతో మండల వాసులు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్షయంపై ఆగ్రహిస్తున్నారు. దేశభక్తితో ప్రతి భారతీయుడు స్వాతంత్ర దినోత్సవం రోజున భక్తి శ్రద్ధలతో దేశ గీతాలాపన చేసి త్రివర్ణ పతాకాన్ని ఎగిరి వేస్తే, ఇక్కడి పలు శాఖలకి చెందిన అధికారులు మాత్రం జాతీయ జెండాను ఆవిష్కరించకపోవడం తగదని మండల వాసులు పేర్కొంటున్నారు. దీనిపై ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్షయంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి మండల వాసులు కోరుతున్నారు.

## పలు కార్యాలయాల్లో ఎగరని త్రివర్ణ పతాకం

### - అధికారులకు ఇంత నిర్లక్ష్యం. స్వాతంత్ర దినోత్సవం రోజున నిర్లక్ష్యం

చింతపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త



చింతపల్లి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఉత్సాహంతో ఘనంగా జరుగుతున్న వేళ, చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగరని త్రివర్ణ పతాకం, పట్టు పరిశ్రమ, రోడ్లు-భవనాల శాఖ (ఆర్ బి) , మండల ఇంజనీరింగ్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, చింతపల్లి సచివాలయం 2, గ్రామీణ నీటి సరఫరా, మండల విద్యాశాఖ,ఎన్ ఆర్ ఈ జి ఎస్, మండల వెలుగు కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ జాతీయ జెండా ఎగరవేయకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీ. కానీ ఈ కీలక శాఖల కార్యాలయాలు మాత్రం నిశ్శబ్దంగా, నిర్లక్షయ వాతావరణంలో మూతబడ్డ తలుపులతో కనిపించాయి. అధికారులు ఉన్నారా? లేకపోతే బాధ్యత వహించేది ఎవరు? ఉంటే దేశ గౌరవానికి చిహ్నమైన జాతీయ పతాకాన్ని ఎగరవేయడంలో ఈ నిర్లక్షయం ఎందుకు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ తరహా నిర్లక్షయం కేవలం జాతీయ పండుగ పట్ల గౌరవాభావాన్ని మాత్రమే కాకుండా, శాఖల పనితీరుపై ఉన్న అనుమానాలను కూడా పెంచుతోంది. పట్టు పరిశ్రమలకు సంబంధించిన భూములు గత కొంతకాలంగా అక్రమాలకు గురవుతున్నాయన్న ఆరోపణల మధ్య, ఉన్నతాధికారుల గైర్హాజరైన నిర్లక్ష్యం ప్రజల్లో మరింత చర్చనీయాంశంగా మారింది. ప్రజలు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయకపోవడం పై సంబంధిత శాఖలపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన మార్గదర్శకాలు అమలు చేయాలని కోరుతున్నారు.

## విశాఖ లారీఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



పోర్ట్ ఎగ్జిమ్‌పార్క్ ఏరియాలో విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లారీ పార్కింగ్ స్టాండ్ నందు జాతీయ పతాకావిష్కరణ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వి జయప్రకాష్ పతాకావిష్కరణ చేశారు ఈకార్యక్రమంలో మెఆటార్ వెహికల్ ఇన్స్పక్టర్లు బాలాజీరావు సత్యంనాయుడు, గోవింద్, సిహెచ్ సాయిరమేష్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి లక్ష్మినారాయణరావు, ఆర్ అర్జునరావు , కె కాశీవిశ్వనాధం, లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే వాల్తేరు డివిజన్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



తూర్పు తీర రైల్వేలోని వాల్తేరు డివిజన్ రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుంది. లలిత్‌బోహ్రా డివిజనల్ రైల్వే మేనేజర్ జాతీయ జెండాను ఎగురవేసి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ భారత్ స్కౌట్స్ గైడ్స్ సివిల్ డిఫెన్స్ బృందాలు అందించిన రాష్ట్రీయ సలామీని స్వీకరించారు. ఈ ప్రసంగంలో ఆయన అన్ని రైల్వే సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ యొక్క అద్భుతమైన పనితీరును సాధించడంలో వారి అవిశ్రాంత కృషిని ప్రసంసించారు. అమృత్ కాల్ సమయంలో మన పురోగతి ప్రయాణంలో స్వాతంత్ర్యదినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకలో ఏడిఆర్ఎంఇ శాంతారామ్, ఈకోఆర్‌డబ్ల్యూడబ్ల్యూఓ అధ్యక్షుడు జ్యోత్స్న బోహ్రా, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఏపి దూబే సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జుసుఫ్‌కబీర్ అన్సారీ పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో జాతీయ జెండా రెపరెపలు


పాయకరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మండల కేంద్రం పాయకరావుపేట పట్టణం సహా మండల వ్యాప్తంగా గల పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ స్వచ్ఛంద, కార్మిక సంస్థలు సహా పలుచోట్ల 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఇందులో ఎంపీడీవో ఎ.జయ ప్రకాశ రావు, మండల పరిషత్ పరిపాలన అధికారి చింతలపాటి రవికుమార్ వర్మ, మండల విద్యాశాఖ అధికారి కేఎన్ గాంధీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు. అలాగే మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ ఆధ్వర్యంలో శ్రీరాపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు సహ కూటమి పార్టీల నాయకులు పలువురు మండలంలోని శ్రీరాపురం పిఎసిఎస్ సహా పలు గ్రామాల్లోని పాఠశాలల్లో అయా విద్యా కమిటీల చైర్మన్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఇందులో భాగంగా శ్రీరాంపురం ఎస్. నరసాపురం పాఠశాలలు సహా పిఎసిఎస్ భవనం వద్ద మండల టిడిపి అధ్యక్షులు ప్రదీప్, పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు లు జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. మండల కేంద్రం పాయకరావుపేటలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రిన్సిపల్ మాణిక్యాలరావు ఆధ్వర్యంలో మండల టిడిపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఇందులో మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, ఎంపీటీసీ వేములపూడి అప్పారావు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు విజయ్, గణేష్ సహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామంలో వైద్య శిబిరం

పద్మనాభం, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలో పాండ్రంగి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం అల్లూరి సీతారామరాజు జనన గృహంలో క్షత్రియ సంఘ, కేర్ ఆసుపత్రి, విజన్ ట్రీ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజుతో పాటు సుమారు వంద మందికి కంటివైద్య పరీక్షలు, కిడ్నీ వైద్య పరీక్షలను చేసారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ బాణాల శ్రీను, నాయకులు మహంతి అప్పలరమణ, సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

## వీరులు త్యాగాలను మరవద్దు

### - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చైర్మన్ సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త



భారతమాత సంకెళ్లను తెంచి తన బిడ్డలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఇవ్వాలనే పోరాటంలో అసువులు బాసిన త్యాగధనులను ఎప్పటికీ మరవకూడదని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. వీరుల పోరాట పటిమను మనమంతా ఇముడుచుకోవాలని సూచించారు. అరకులోయ మండలం రవ్వలగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 200 ఏళ్ల పాటు భారతదేశన్ని పాలించి మన సంపద దోచుకున్న బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమికొట్టేందుకు అనేకమంది ప్రాణత్యాగం చేశారన్నారు. అందులో జాతులు, మతాలు, కులాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాలని పోరాడిన వారిలో ఉన్నారన్నారు. ఝాన్సీ, రుద్రమదేవి దగ్గర నుంచి నేటి మహాత్మా గాంధీ వరకు ప్రతి ఒక్కరూ ఇందులో కీలక భూమిక పోషించారన్నారు. ఒకరు అతివాదులుగాను మరొకరు మితవాదులుగాను స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలని భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి నేతలు చేసిన పోరాటం ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వంతల త్రినాధరావు, అరకు నియోజకవర్గం జనసేన ఇన్చార్జి శెట్టి చిరంజీవి, మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, ఏఎంసి చైర్మన్ బోరిబోరి లక్ష్మి, సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాజీ ఎంపీపీ పొద్దు అమ్మన్న, ఎంపిటిసి భీమరాజు, మాజీ సర్పంచ్ పెట్టెలి రాము, నాగరాజు, త్రినాథ్, వంతల ధర్మ, టిడిపి సీనియర్ మహిళ నాయకురాలు వార్డు నెంబర్ సన్నాయి గంగ, కొర్ర నీరజ ఆస్థాన ఆర్తి, క్లస్టర్ ఇన్చార్జి కొర్ర శేఖర్ సత్తిబాబు నాగు, రామచందర్ టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టు మోహన్‌కు ఉత్తమ సేవా అవార్డు

అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త



ఆదివాసి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చట్టు మోహన్‌కు శుక్రవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తమ సేవ అవార్డును అందజేశారు. పాడేరులో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ల్లో భాగంగా జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న చట్టు మోహన్‌కు తన సేవా అవార్డును జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తన చేతుల మీదుగా అందజేశారు. కాగా చట్టు మోహన్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఇదివరకు కూడా అవార్డు లభించింది. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఘటన తన జీవితంలో మరువలేనిదని పేర్కొన్నారు. జీవితాంతం గిరిజనులకు సేవ చేయడమే తన లక్ష్యమని సందర్భంగా తెలిపారు. కాగా చట్టు మోహన్ కు ఉత్తమ సేవా అవార్డు లభించడంతో స్థానికులు అభినందించారు .

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, ఆగస్టు 15, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వై స్ ఎంపిపి సప్పా సత్య చంద్రరాణి, ఎంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, నల్లా సత్యనారాయణ, యం. ఇ. ఓ లు కె. వి వి. సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, దాట్ల వెంకటేష్ రాజు, సి. ఆర్పీ శ్రీనివాస్, మంగరాజు, విష్ణు, ఉపాధ్యాయులు, మండల పరిషత్ సిబ్బంది, రాజశేఖర్,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు, జి. సి. సి. కార్యాలయంలో మేనేజర్ గౌరమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, పి. హెచ్. సి లో డా. సుష్మ, ఐ. సి. డి. ఎస్ కార్యాలయంలో సి. డి. పి. ఓ సుజాత లు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. యం. ఆదిలక్ష్మి అధ్యక్షతన పి ఎం సి కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ పతాక ఆవిష్కరణ చేశారు. జడ్పీటీసీ వడుగుల జ్యోతి,ఎంపీటీసీ గంగదుర్గ,ఎంపీటీసీ సత్యచంద్రరాణి, ఎంపీటీసీ పెద్దిరాజు,ముప్పన కేశవ్,ముప్పన సావిత్రి,, పెదిరెడ్ల సత్తిబాబు,కనిగిరి వీరబాబు, బివిఎస్ఎన్ గుప్త, కమిటీ సభ్యులు మిరియాల వెంకటరమణ, కె ప్రశాంత్ కుమార్, రాంబాబు, తూరంగి కృష్ణ, రవి, పాల్గొన్నారు. సచివాలయంలో ఎంపిటి సి పెద్దిరాజు, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ ఉషారాణి, విద్యుత్ శాఖ ఆఫీస్ లో జే. ఇ పోలేశ్వరరావు జెండాలను ఎగురవేశారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ చిన్నబాబు, సచివాలయంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, పి. హెచ్. సి లో డా. పావని, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ మల్లేశ్వరరావు లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, గణజాల తాతారావు, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి, కొప్పిశెట్టి దుర్గబాబు, వాసంశెట్టి గంగాధర్, తెడ్ల రాంబాబు, కోపూరి రత్నం, చిన్నమ్ములు, చెక్కా పండు, ముంగారి పొన్నాలు పాల్గొన్నారు.

## 70 మంది గిరిజన విద్యార్థులకు ఒక్కరే..ఇదేనా గిరిజన అభివృద్ధి..

### - గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రామారావు

రాజవొమ్మంగి, ఆగస్టు 15, ప్రభాతవార్త



స్వాతంత్రం వచ్చి 79 సం. అవుతున్నా గిరిజనాభివృద్ధి ఎక్కడ జరిగిందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ద్వజమెత్తారు. శుక్రవారం లోదొడ్డి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హెచ్. యం. కె. సత్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. జెండాను హెచ్. యం. సత్యనారాయణ ఎగురవేశారు. ఈ ఆశ్రమ పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకూ 70 మంది విద్యార్థులకు బోధన, వసతులు చూసే వారు ఒక్కరే ఉన్నారని సర్పంచ్ రామారావు అన్నారు. పలుమార్లు పిర్యాదు చేయగా ఒక సిఆర్టీని వేసినా మరలా వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు హెచ్. యం, వార్డెన్, టీచర్ ఒక్కరే విద్యాబోధన చేయడం ఎలా సాగుతుందన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులను భర్తీ చేయకపోతే ఐ. టి. డి. ఏ ని ముట్టడి చేస్తామని రామారావు అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. యం కాకూరి సత్యనారాయణ, వార్డు మెంబర్లు జర్తా రాజు, మేలిన రాజేశ్వరి, కోటంశెట్టి సత్యనారాయణ, తల్లిదండ్రులు, చల్లా నగేష్, తూబే సత్తిబాబు, జర్తా గంగరాజు, బూసరి కళ్యాణ్, లక్ష్మి, దేవుడమ్మ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకొన్న పోలీసులు

రాజవొమ్మంగి, ఆగస్టు 15, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అత్యంత ప్రతిభను కనబర్చిన ఇరువురు పోలీసులు ప్రశంసా పత్రాలను అందుకొన్నారు. 79 స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా రంపచోడవరంలో జరిగిన కార్యక్రమంలో డి. ఎస్. పి. సాయి ప్రశాంత్ జడ్డంగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రంగాలకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఇరువురు హెడ్ కానిస్టేబుల్స్ ను రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్, ఎస్. ఐ లు నరసింహామూర్తి, చిన్నబాబు, సిబ్బంది అభినందించారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ లో జెండాను ఎస్. ఐ చిన్నబాబు, ఏ. పి. ఎస్. పి. మూడో బె టాలియన్ ఆర్. ఐ., ఆర్.ఎస్. ఐ లు సంయుక్తంగా జాతీయ జెండాను ఎగురవేశారు. రాజవొమ్మంగి లో ఎస్. ఐ నరసింహామూర్తి జెండాను ఎగురవేశారు.

## ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు

గొలుగొండ ఆగస్ట్ 15 ప్రభాతవార్త

మండలంలో వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పథకం ఏపీవో సూర్యమణి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ కార్యదర్శి రాజు, ఉపాధి పథకం సిబ్బంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్ డివి స్వామి,సాంకేతిక సహాయకుడు యమ్ . దినేష్,ఎర్రవరం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు ఉత్తమ సేవలకు జిల్లా కలెక్టర్ హోంమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విద్యుత్ శాఖ జిల్లా అధికారి చేతుల మీదుగా ఇంజనీరింగ్ అధికారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని ఇటువంటి గుర్తింపు పొందడం హర్షం వ్యక్తం చేశారు.

## ఐ. జి. సి ఎస్ నాయుడు జ్ఞాపకార్థం 10 విద్యార్థులకు పారితోషకం

మెరకముడిదాం, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలో గురుగుబిల్లి వాస్తవ్యులు రిటైర్డ్ ఐ.జి. సిఎస్ నాయుడు జ్ఞాపకార్థంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు రూపంలో పారితోషకం ప్రతి ఏటా ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ ఏడాది గ్రామానికి చెందిన అట్టాడ రాజశేఖర్ 533 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల అప్పల నాయుడు మాజీ సర్పంచ్ కె త్రినాధరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. ఆదినారాయణమూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షులు వరపల శంకర్రావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

మెరకముడిదాం, ఆగస్టు 15, ప్రభాతవార్త

శుక్రవారం మండల కార్యాలయ ఆవరణలో79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆకుల సులోచన రాణి, మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తాసిల్దార్ సులోచన రాణి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఎందరో స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం ప్రాణాలర్పించారని, మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, మండల సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు

మెరకముడిదాం, ఆగస్టు 15, ప్రభాతవార్త



మెరకముడిదాం ఏపీ ఈపీడీసీఎల్‌లో గర్భాం కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విజినిగిరి దాలి నాయుడు సేవలకు గుర్తించి ఆగస్టు 15 సందర్భంగా నాయుడుకి ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ. లక్ష్మణరావు, డి.ఇ.త్రినాధ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం కార్యాలయ పనిలో నిమగ్నమై, వృత్తే దైవంగా భావిస్తున్న నాయుడు సేవలు అందరికీ ఆదర్శనీయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా దాలి నాయుడుని విద్యుత్ శాఖ ఎ.ఇ.దివాకర్, లైన్ మేన్ వెంకట నాయుడు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మురిసిన మువ్వన్నెల పతాకం

### గరివిడిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కళా

గరివిడి ఆగస్టు 15, ప్రభాతవార్త

గరివిడి లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడ వాడలా మువ్వన్నెల పతాకం రెప రెప లాడింది. గరివిడి తహసీల్దార్ కార్యాలయం వద్ద చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి నాయకులు సారే పాక సురేష్,తూట శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, పాకలపాటి వర్మ రాజు,బొడ్డేపల్లి ప్రసన్న కుమార్,రేగాన రామారావు, సీరపు శ్రీను,దుక్క రామకృష్ణ, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం పాల్గొ న్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను ఎమ్మెల్యే కళా వివరించారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ జె.బాలభాస్కరరావు జెండాను ఆవిష్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సి పాల్ బి.వి.రమణ,పరిపాలనాధికారి జి.అనిల్ కుమార్ పాల్గొన్నారు. గరివిడి పశువైద్య కళాశాల వద్ద కళా శాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. కళాశాల అధ్యాపకులు పాల్గొ న్నారు. కాగా ఉత్తమ పరిపాలనా అధికారిగా కలెక్టర్ అంబేద్కర్ నుండి అవార్డు పొందిన గిరీష్ కుమార్‌కి ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్,అధ్యాపకులు అభినందనలు తెలిపారు. గరివిడి ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం నిర్మల జెండాను ఆవిష్కరించగా, తాటిగూడ ఉన్నత పాఠశాల వద్ద హెచ్.ఎం.రామకృష్ణ జెండా లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మీసా విజయలక్ష్మి, ఏ.సత్య శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలర్పించారు: ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, ఆగస్టు15,ప్రభాతవార్త

భారత దేశం స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలర్పించారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.శుక్రవారం ఎస్.కోటలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు,జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్ర శేఖర్, రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఐ.సుధారాణి,ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు,తహశీల్దార్ శ్రీనువాసరావు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,ఎస్.కోట సీఐ వివిన్.మూర్తి,పలు శాఖలాధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

శృంగవరపుకోట,ఆగష్టు15,ప్రభాతవార్త



ఎస్.కోట కౌముది గ్లోబల్ స్కూల్లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, కుచేలుడు, కంసుడు, గోపికల వేషాదారణలతో అందరిని అలరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మోహంతి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఎప్పుడూ ధర్మ మార్గాన్ని అనుసరించేవాడని ఆయన మార్గంలోనే ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యఅతిధిగా డాక్టర్ రామా కార్తీక్ పాల్గొని ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రెడ్ క్రాస్ విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన

చీపురుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త



ఇండియన్ రెడ్ క్రాస్ చీపురుపల్లి డివిజన్ తరపున 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ప్రదర్శన కనబరచడం పట్ల చీపురుపల్లి డివిజన్ కోఆర్డినేటర్ బివి గోవిందరాజులు శుక్రవారం నాడు విద్యార్థులను ప్రశంసించారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల నుండి 26 మంది విద్యార్థినిలు విజయనగరం ఎస్పీ కార్యాలయం వద్ద జరిగిన మార్చ్ ఫాస్ట్ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరచడం అభినందనీయం అన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పార్వతీపురం, ఆగస్టు15, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని అన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను, అభివృద్ధి అంశాలను మంత్రి వివరించారు. స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర, జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, స్వాతంత్ర్య పోరాట సమరయోధులు, న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బలిజిపేట మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బలిజిపేట ఆగస్టు 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల వివిధ కార్యాలయంలో 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలమురళీకృష్ణ పతాకావిష్కరణ చేశారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడివాడ నాగమణి పతాక ఆవిష్కరణ చేశారు. వెంగాపురం ఎంపీపీ స్కూల్లో ఎంపిటిసి గులిపల్లి మురళి పతాకావిష్కరణ చేస్తూ విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. వివిధ కార్యాలయంలో అంగన్వాడీ కార్యాలయం ఐసిడిఎస్ పిఓ రాజ్యలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. వివిధ గ్రామాల్లో స్కూలులో సచివాలయంలో పతాకావిష్కరణ జరిగాయి.

## నేటిబాలల చేతుల్లో రేపాటి దేశ భవిష్యత్ : మాజీ డిసీఎం

సాలూరు ఆగస్ట్ 15 ప్రభాతవార్త



బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి ప్రాణాలను సైతం లెక్కచేయని మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని నేటి బాలాలే రేపటి దేశ బంగారు భవిష్యత్ అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ఆయన కార్యలయం ఆవరణలో జాతీయపతాకం ఆవిస్కరించి సెల్యూట్ చేసారు. వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, గిరిరఘ, పిరిడి రామకృష్ణ,గొర్లె మధు, మేకల శంకర్ ఇంకా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రారంభం ఎమ్మెల్యే

బొబ్బిలి ఆగస్టు 15 ప్రభాతవార్త



రాష్ట్రములో తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అన్ని సక్సెస్ఫుల్లా నిర్వహించాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే రంగారావు అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో మహిళలకు ఫ్రీబస్ ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సూపర్ సక్సెస్ చేశాయని కొనియాడారు మన ముఖ్యమంత్రి అలుపెరిగి నాయకుడిగా అన్ని వర్గాలకు అనుకూలంగా ఆర్థికంగా ఇబ్బందులు అయినా ఇచ్చిన మాట తూచా తప్పకుండా పాటించడమే ఆయన లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. అన్ని పథకాలను సక్రమంగా అవలంబించడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీకు 30 సంవత్సరాల లేని ఎన్నికలు కడపలో జరిగిన అఖండ మెజారిటీ ఇచ్చి పార్టీకి ఘనవిజయం కల్పించారంటే ప్రజలు పార్టీపై ఎంత అభిమానం ఉందో తెలిసి వస్తుంది అన్నారు. బుడ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పించిందని అన్నారు. జనసేన గిరడఅప్పలస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక ఆలోచనతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మహిళల ఉన్నతకి దోహదపడ్డారన్నారు. బిజెపి నాయకుడు రామారావు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన కల్పించడంలో మా ప్రభుత్వాలు ముందున్నాయి అన్నారు. ఆర్టిసి అధికారులు చైర్మన్ ఆర్ శరత్ బాబు తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు

## దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి-ఇంచార్జ్ వబ్బిన..

శృంగవరపుకోట,ఆగష్టు15,ప్రభాతవార్త



దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎస్.కోట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని తిమిడి ప్రభుత్వ హైస్కూల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ,ఎంపీటీసీ పి.ధర్మారావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, స్కూల్ చైర్మెన్ వి.శంకర్, హెచ్ఎం. వెంకటరావు, గ్రామ పెద్దలు వి.సతీష్, వై.వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాడంగి, ఆగష్టు15,ప్రభాతవార్త



స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో హెచ్ఎం సత్యన్నారాయణ అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు ముందుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్ కొల్లి ఈశ్వరరావు, ఉమామహేశ్వరి సారథ్యంలో స్కౌట్స్ గైడ్స్ మార్చ్ ఫాస్ట్ బాడంగి వీధుల్లో నిర్వహించి తమ దశభక్తిని చాటారు. జెండాను పిఎంసి చైర్మన్ బి.భారతి ఆవిష్కరించారు. జడ్పీటిసి రామారావు,సర్పంచ్ కె రమేష్, ఎంపిటిసి డి శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాచిపెంట మండలంలో ఘనంగా జరుపుకున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పాచిపెంట,ఆగష్టు15,ప్రభాతవార్త



మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా వాడవాడలా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పాచిపెంట తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ రవి ఆధ్వర్యంలో79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ బి.ప్రమీల జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో బీబీజే పాత్రో పాచిపెంట ఎంపీటీసీలు దండి ఏడుకొండలు ఉమామహేశ్వరరావు, పద్మాపురం మాజీ సర్పంచ్ వీరనాయుడు, విద్యార్థినిలు మినీ గురుకులం పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ అవార్డు పొందిన మీనాక్షి మాధురి

రామభద్రపురం, ఆగష్టు15,ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల తారపురం గ్రామ సచివాలయం పనిచేస్తున్న వ్యవసాయ సహాయ కురాలు బొంతు మీనాక్షీ మాధురి చేసిన ఉత్తమ సేవలకు గాను మంత్రి శ్రీను, కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ వారి చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నట్లు మీనాక్షి చెప్పింది ఇందుకై తల్లి తండ్రులు సహాయం ఉద్యోగులు ఇంకెన్నో అవార్డులు అందుకోవాలని ప్రశాంసించిరి.

## బిజెపి పార్టీ సిద్ధాంతాలే పార్టీకి బలం..

గుర్ల,ఆగస్టు 15 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలే పార్టీ బలోపేతానికి నాంది అని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా పార్టీ కర్యాలయంలో గుర్ల మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఉప్పపాటి రాజేష్ వర్మ సమక్షంలో గుర్ల మండలం దమసింగి గ్రామనకి చెందిన వైఎస్ఆర్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు నాయకులు పి.రాంబాబు, ఎం.శ్రీరామ్ బిజెపి పార్టీలో చేరడంతో పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు, జిల్లా కార్యదర్శి చింతపల్లి అప్పారావు,మండల ఉపాధ్యక్షులు పి.రాంబాబు పాల్గొన్నారు.

## మహిళలతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం... ప్రభుత్వ విప్పు జగదీశ్వరి

కురుపాం, ఆగస్టు 15 ప్రభాతవార్త



మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వము తెలుగుదేశం ప్రభుత్వం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు శుక్రవారం కురుపాం రావాడ జంక్షన్ వద్ద స్త్రీ శక్తి,స్త్రీలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ కళావతి, రాష్ట్ర డైరెక్టర్లు శేఖర్ పాత్రుడు, నెక్కిన మధు, నాయకులు దత్తి లక్ష్మణరావు మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్ నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

బొబ్బిలి ఆగస్టు 15 ప్రభాతవార్త



బొబ్బిలిలో అన్ని ప్రభుత్వ శాఖలలో 79వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు శంకర్రావు ఎంపీడీవో రవికుమార్ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఆర్ శరత్ బాబు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మొవ్వ నూరి జెండాను ఘనంగా ఎగరవేశారు. ఉత్తమ పనితీరు కనిపించిన మున్సిపల్ కమిషనర్ ఏ విజయలక్ష్మికి జిల్లా మంత్రి ఆధ్వర్యంలో ఉత్తమ అధికారిగా అవార్డు బహుకరించారు. బొబ్బిలి తహాశీల్దార్ శ్రీనుకు ఉత్తమ అధికారిగా అవార్డు అందజేశారు.

## వాడ వాడలా రేపరేపలాడిన మువ్వన్నెల జెండా

లక్కవరపుకోట, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎల్ కోట పోలిస్ స్టేషన్‌లో ఎస్ ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ వేడుక లోరూరల్ సిఐ ఎల్ అప్పలనాయుడు పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

## విశేష సేవకు ప్రతిభా పురస్కారాలు

పార్వతీపురం, ఆగష్టు15, ప్రభాతవార్త



79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకొండ విజయ హాస్పిటల్ చైర్మన్ పద్మావతికి సంజీవిని ఫౌండేషన్ తరపున, రాంబాబుకు వారు చేసిన విశేష సేవా కార్యక్రమాలకు గాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, స్థానిక ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలపై వచ్చిన వారికి అవగాహన కల్పిస్తూ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్నారు. తమ శ్రమను గుర్తించిన ప్రభుత్వం మంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## దేవసేవకుల సేవ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం


రామభద్రపురం, ఆగష్టు15, ప్రభాతవార్త



చింతల రామకృష్ణ టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైసె ప్రెసిడెంట్ రామభద్రపురం పంచాయతీ ఈదినము రామభద్రపురం పంచాయతీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని గణముగా నిర్వహించారు. పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు పరిశుభ్రత కిట్లను పంపిణీ చేసారు. ఈ వేడుకలో ప్రెసిడెంట్ రవ్వ ఈశ్వర్ రావు, సచివాలయం సిబ్బంది ఈవో, వార్డ్ మెంబెర్‌లు పాల్గొని వేడుక జరిపిరి.

## ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఘనంగా స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు

విజయనగరం, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి



నగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రీప్రైమరీ విద్యార్థులు జాతీయ పతాకం యొక్క మూడు రంగులతో కూడిన వస్త్రాలను ధరించి దేశభక్తిని పెంపొందించే నృత్యాలను ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం దేశ నాయకులు చేసిన ప్రాణత్యాగ ఫలాలను గురించి వివరించారు. పాఠశాల వైస్ చైర్మన్ చంటి , ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినా ఖాన్ డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాఠశాల సిబ్బంది పొల్గొన్నారు.

## గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు పంపిణీ

విజయనగరం, ఆగస్టు 15, ప్రభాత వార్త ప్రతినిధి.



79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో మండలంలోని జమ్ము నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆళ్ల రాజశేఖర్, జేఎం డి ఓ కే రవితేజ పాల్గొన్నారు.

## వాడవాడల జాతీయ పతాకం రెపరెపలు

గజపతినగరం, ఆగస్టు 15, ప్రభాతవార్త



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలోని వాడవాడల వేడుకగా జరిగాయి. స్థానిక కోర్టు ఆవరణంలో మెజిస్ట్రేట్ కె. విజయ్ రాజ్ కమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద జరిగిన కార్యక్రమంలో చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, జనసేన పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి, పిఏసి సభ్యురాలు పడాల అరుణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, టిడిపి కార్యాలయం వద్ద కొండపల్లి కొండలరావు, వైకాపా పార్టీ కార్యాలయం వద్ద జడ్పిటిసి గార తౌడు, బూడి వెంకటరావు, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ బొంతు రత్నకుమార్, పోలీస్ స్టేషన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ జీవివి రమణ, ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు, పిఏసిఎస్ వద్ద అధ్యక్షులు లెంక బంగారునాయుడు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నియోజవర్గం ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్, బిజెపి కార్యాలయం వద్ద జాతీయ కౌన్సిల్ మెంబర్ రెడ్డి పావని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి.. చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు

చీపురుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో 1942 కోట్ల రూపాయల వ్యయంతో స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు నిర్విరామ కృషి జరుపుతుందని చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మహిళకు ఉచిత బస్సు పథకాన్ని ఆయన ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ మాజీ విప్ గద్దె బాబురావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామ నాయుడు, మాజీ ఆర్ఎస్ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, చీపురుపల్లి మండలానికి చెందిన పలువురు అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలంలో పలు కార్యాలయాలు వద్ద, విద్యా సంస్థల వద్ద శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అంబల్ల సుధారాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో పి సుదర్శనం, డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంఘం రెడ్డి జగన్నాథం, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ ఆకృతులు అందరిని ఆకట్టుకున్నాయి.

## పోలమాంబ ఆలయంలో శాస్త్రోత్తమంగా కుంకుమ పూజలు

నెల్లిమర్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త



శంబర పోలమాంబ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం 4వ శుక్రవారం సామూహిక ఉచిత కుంకుమ పూజలు ప్రముఖ ఋత్విక్యులు చాడ ముకేష్ కుమార్ తో నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఆలయం ప్రత్యేక పుష్పాలంకరణ, పచ్చని తోరణాలతో ఆలయం మొత్తం అలంకరించారు. అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం,సామూహిక సహస్ర కుంకుమ పూజలు నిర్వహించారు.

## దత్తిరాజేరులో ఎగురే జాతీయ జెండా

దత్తిరాజేరు ఆగస్టు 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలో జాతీయ జెండా రెపరెపలాడింది తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జాతీయ జెండా ఎగరవేశారు మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు గేదె సింహాద్రి అప్పలాయుడు మువ్వన్నెల జెండా రెపరెపలాడింది జిల్లా పరిషత్ హైస్కూల్లో మరియు ప్రభుత్వం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ చైర్మన్లు జెండాను ఎగరవేశారు గ్రామ సచివాలయాల్లో సర్పంచులు జెండాను ఎగరవేశారు.

## వార్డెన్ కన్నం నాయుడుకు ఉత్తమ అధికారి అవార్డు

నెల్లిమర్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలోని అలుగోలు, మొయిద విజయరాంపురం బీసీ సంక్షేమ బాలురు వసతి గృహాల సంక్షేమ అధికారి (వార్డెన్) పతివాడ కన్నం నాయుడుకు ఉత్తమ వార్డెన్ అవార్డు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం విజయనగరంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో కన్నం నాయుడును రాష్ట్ర ఎస్ఎంఎస్ఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ప్రశంస పత్రం అందజేశారు. కన్నం నాయుడును పలువురు సహొద్యోగులు, అభినందించారు.

## గరుగుబిల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గరుగుబిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త



ఆనాటి స్వాతంత్ర సమరయోధుల వీరోచిత పోరాటమే నేటి స్వాతంత్ర్య భారత మని, ప్రపంచ దేశాల యందు గొప్ప చరిత్ర కలిగిన భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు గర్వంగా ఫీల్ అవుతూ చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా మసులుకోవాలని గరుగుబిల్లి డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఏ రజిని అన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి :జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం, ఆగస్టు 15, ప్రభాతవార్త



మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. హొటల్ అసోసియేషన్ కార్యాలయం, మంగళవీధి పులపాలక పాఠశాల, విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గురాన అయ్యలు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. హొటల్ అసోసియేషన్ నాయకులు,పురపాలక పాఠశాల సిబ్బంది,ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, జన సైనికులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు భావి తరాలకు అందేలా చూడటం మనందరి బాధ్యత

### వైఎస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

ఆముదాలవలస, ఆగస్టు 15,(ప్రభాతవార్త)



స్వాతంత్ర్య ఫలాలు భావితరాలకు అందేలా చూడటం మన అందరి బాధ్యత అని వైఎస్ఆర్సిపి నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నా రు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమదాలవలస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వైఎస్సార్సీపీ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, బూర్జ మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, జిల్లా ఇంటిలెక్చ్యువల్ ఫోరమ్ అధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి పొన్నాడ చిన్నారావు, దుంపల శ్యామలరావు, సర్పంచులు, ఎంపీటీ సీలు, మున్సిపల్ వార్డ్ ఇంఛార్జ్‌లు, వైస్సార్సీపీ నేతలు, పాల్గొన్నారు.

## స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలి - ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి, ఆగస్టు 17 (ప్రభాతవార్త)



“మహిళల శక్తి సమాజ అభివృద్ధికి మూలస్తంభం” అని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. కవిటిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే “స్త్రీశక్తి” పథకం నేటి నుంచి ప్రారంభమైందని తెలియజేస్తూ జెండా జెండా ఊపి బస్సును ప్రారంభించారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందాల కృష్ణారావు,బెందాళం తిరుమల, మరియు కూటమి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారాలు

కోటబొమ్మాళి-ప్రభాతవార్త



ఉత్తమ సేవాలందించిన పలు ప్రభుత్వశాఖల అధికారులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం శ్రీకాకుళంలో అవార్డులు అందజేశారు. అందులో భాగంగా మండలం పంచాయతీరాజ్ జీఈ అంజిత్ కుమార్ మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదుగా ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. ఆయనకు పీఆర్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సంతబొమ్మాళి కార్యదర్శికి మంత్రి చేతులు మీదుగా ప్రశంసాపత్రం

సంతబొమ్మాళి, ఆగష్టు 15,ప్రభాతవార్త



సంతబొమ్మాళి పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావుకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ చేతులు మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రం అందుకున్నారు. శ్రీకాకుళం లో జరిగిన 79స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా విధి నిర్వహణ అంకిత భావంతో చేసిన సేవలు ను గుర్తించి కార్యదర్శి ఈ ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా సంతబొమ్మాళి మండలం అధికారులు, కార్యదర్శులు శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## ప్రణవి డిగ్రీ కళాశాలకు ఎన్‌సిసి సబ్ యూనిట్ మంజూరు

*టెక్కలి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*



టెక్కలి సమీపంలోని ఇజ్జవరం గ్రామంలో ఉన్న ప్రణవి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఎన్‌సిసి సబ్ యూనిట్ మంజూరు చేస్తూ 14 ఆంధ్ర బెటాలియన్ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారని పేడాడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు తెలిపారు. ప్రణవి డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన ఎన్ సి సి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్ ఇతర సిబ్బందితో కలిసి ఆయన పాల్గొన్నారు.

16-08Pg7exHMNWJQE.qxd:16-08Pg7exHMNWJQE.qxd 1/1/02 7:43 AM Page 1



# గాంధీ, నెహ్రూ త్యాగఫలం నేటి స్వాతంత్ర్య ఫలం

## గాంధీభవన్‌లో పతాకావిష్కరణ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** గాంధీ, నెహ్రూలతో పాటు ఎందరో వీరుల త్యాగఫలం నేటి మన స్వాతంత్ర్య ఫలం అని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకవిష్కరణ చేసిన మహేష్ కుమార్‌గౌడ్ తెలంగాణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభా కాంక్షలు తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చిత్తరంజన్‌దాస్ వంటి వీరుల సాహసోపేత సాహసాలతో స్వాతంత్ర కాంక్ష ప్రజల్లో బీజం పడిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే స్వాతంత్ర్యం లేదని అన్నారు. గాంధీ నేతృత్వంలో నెహ్రూ 9 యేళ్లు జైలు జీవితం గడిపారు. వారి త్యాగాలు గుర్తు చేసుకోవాలి. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తిన వారు బిజెపి నాయకులు. స్వాతంత్రం వద్దని అన్నవాళ్లు బిజెపి వాళ్లు. అధికారమే పరమా వధిగా కుర్చీ కోసం విచ్చిన్న కరమైన రాజకీయాలు చేస్తున్నారని విభజించు, పాలించు అనే బ్రిటిషు వారి విధానంతో ఈ దేశాన్ని బిజెపి పాలిస్తున్నారని అన్నారు. పెద్దల కోసం పేదల నడ్డి విరుస్తున్నారు. డీజిల్ పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి. పెత్తందారుల కోసం పాలన చేస్తున్నారని ఆరోపించారు. గాడ్సే వారసులు దేశంలో రాజ్యాంగం కాలరాస్తూ ప్రజలపై ఆంక్షలు పెడుతూ చేయకూడని విధంగా నేడు రాజ్యాంగ వ్యవస్థలను హననం చేస్తూ పాలన చేస్తున్నారని ఆవేదన చెందారు. విపరీతంగా ఓట్ల దొంగ తనం జరిగిం దని రాహుల్‌గాంధీ నిరూపించారని తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్ల ను తొలగిం చారు. సుప్రీంకోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందని గుర్తుచేశారు. మహారాష్ట్రలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన మనం అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడి పోయామో అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ఒక సింగిల్ బెడ్ రూమ్ ఇంట్లో 45 ఓట్లు ఎలా ఉంటాయని అడిగారు. రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. భారత్ జోడో యాత్ర చేసి ప్రజల సమస్యలు రాహుల్ తెలుసుకున్నారు. జనాభా వాటా ప్రకారం రిజర్వేషన్ దక్కాలని డిమాండ్ రాహుల్ చేమడంతో ఇప్పుడు అన్ని పార్టీలు కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నాయని అన్నారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకు రావడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకున్నారని ఆయన వివ రించారు. సన్న బియ్యం చరిత్రాత్మకమని, డబుల్‌బెడ్ ఇళ్ల పేరుతో పదేళ్లు కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నామని తెలిపారు. ప్రజల కళ్లల్లో ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలనకు ఒకఅర్థం కలుగుతోందని ఆయన అన్నారు. అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం, పార్టీ ముందుకు వెళ్తుంది. బీద ప్రజల శ్రేయస్సు కోసం సంక్షేమం అందుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ను తీర్చి దిద్దటమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన తెలిపారు. పతాకావిష్కరణలో జగ్గారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ హనుమంతరావు, పీసీసీ సలహా కమిటీ సభ్యులు కుసుమ కుమార్, సేవదళ్ ఛైర్మన్ జితేందర్ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## అరణ్యభవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్‌లో 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.. అటవీ దళాల ప్రధాన సంరక్షిణాధికారిణి సువర్ణ జాతీయ జెండాను ఆవిష్క రించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం రావటం సంతోషంగా ఉందని, 200 యేళ్ల బ్రిటిష్ ఏలుబడిలో ఉన్న మన దేశం అన్ని రంగాల్లో దోపిడీకి గురైందని వాటన్నింటినీ అధిగమించి 79 ఏళ్ల స్వాతంత్రంలో ప్రపంచ అగ్ర దేశాలతో పోటీపడి అభివృద్ధి లో ముందుందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం కూడా దేశంలో నంబర్ వన్ రైజింగ్ స్టేట్ గా నిలిచిందన్నారు..పర్యావరణ రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తోందని ఆమె గుర్తు చేశారు.దీనిని శాఖలో పని చేస్తున్న ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకుని నిబద్ధతతో విధులు నిర్వ హించాలన్నారు. విధినిర్వహణలో మంచి ప్రతిభ చూపిన ఉద్యోగులకు పుర స్కారాలను సీనియర్ అధికారులు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖకు చెందిన సీనియర్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని అమరవీరులకు నివాళి అర్పించారు.

## డిజిపి జితేందర్‌కు మాతృవియోగం

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి జితేందర్‌కు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి కృష్ణగోయల్ (85) శుక్రవారం ఉదయం మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణగోయల్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అక్కడే ఆమె తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా డిజిపి జితేందర్ తల్లి మరణం పట్ల పలువురు రాజకీయ నాయకులతోపాటు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు తీవ్రసంతాపం వ్యక్తం చేశారు.

## ఎఐఎఫ్‌టిఒ ఉపాధ్యక్షుడుగా చిత్తలూరి ప్రసాద్ నియామకం

### అభినందనలు తెలిపిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఏఐఎఫ్‌టివో)ఉపాధ్యక్షులుగా సీనియర్ ఉపాధ్యాయులు చిత్త లూరి ప్రసాద్ నియామితులయ్యారు. అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులుగా చిత్తలూరి ప్రసాద్‌ను నియమిస్తూ ఏఐఎఫ్‌టివో సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పిఆర్‌టియు టిఎస్ కార్యాలయానికి పంపించారు. ఈ నియామకాన్ని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగా చిత్తలూరి ప్రసాద్‌కి శుక్రవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాకి చెందిన పిఆర్‌టియు టిఎస్ సీనియర్ నాయ కులైన చిత్తలూరి ప్రసాద్‌కి ఏఐఎఫ్ టివో ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఏఐఎఫ్‌టివో జాతీయ నాయకులుగా ప్రసాద్ నియమితులు కావడం పట్ల నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అభినలు తెలిపారు. చిత్తలూరి ప్రసాద్ జిల్లా నాయకులుగా 6 సంవత్సరాలు, 20 సం వత్సరాలు రాష్ట్ర నాయకులుగా కొనసాగుతున్నారు. పిఆర్‌టియు టిఎస్ నిర్వ హిస్తున్న అధికార మాసపత్రికలో సంపాదకవర్గ సభ్యునిగా, ఉపసంపా దకులుగా పనిచేసిన తన సేవలను గుర్తించి తనకు ఏఐఎఫ్‌టివో ఉపాధ్యక్షుడుగా నియమించిన సంఘం సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్‌కి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

### సహకార సంఘాలు, బ్యాంకుల

## పాలకవర్గాల కాలపరిమితి మరోసారి పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్), జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డిసిసిబి), తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిజి క్యాబ్) పర్సన్ ఇన్‌ఛార్జి (పిఐసి)గా వ్యవహరిస్తున్న పాలక వర్గాల కాలపరిమితిని మరోసారి పెంచుతూ రాష్ట్రసర్కార్ నిర్ణయం తీసుకుంది. మరో 6 నెలల పాటు పాలకవర్గాల కాలపరిమితిని పొడిగిస్తూ సహకార శాఖ కార్యదర్శి ఎం రఘునాద్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం ఈ నెల 14వ తేదీ నుండి అమల్లో ఉంటాయని అందులో పేర్కొన్నారు. కాగా ఇప్పటికే రాష్ట్రంలోని పిఎసిఎస్, డిసిసిబి, టిజి క్యాబ్ పాలకవర్గాల కాలపరిమితి ఫిబ్రవరి 16వ తేదీతో ముగిసింది. పాలకవర్గాలకు పదవీ కాలం ముగియడంతో వాటిని ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. సాధారణంగా పాలక వర్గాల పదవీ కాలానికి ఆరు నెలల సమయం ఉండగానే ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అయితే కొత్త పాలకవర్గాలకు ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత కనపరచకపోవడంతో వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించేందుకు సహకార శాఖ సిద్ధమైంది. అయితే పాత పాలక వర్గానికే పర్సన్ ఇన్‌చార్జిగా నియమించాలనే డిమాండ్ తెరముందుకు వచ్చింది. దీంతో ప్రభుత్వం పాత పాలక వర్గాలకే పర్సన్ ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించింది. ఆ సమయంలో వీరి పదవీ కాలం 6 నెలల పాటు పొడిగించింది. ఈ కాలపరిమితి నేటితో ముగియడంతో మరోసారి పొడిగించింది.

## మాచారంలో ఘోరప్రమాదం

### లారీని ఢీకొన్న వోల్వో బస్సు..

### నలుగురు మృతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కడప నుంచి హైదరాబాద్ బయలుదేరిన సీజీఆర్ ట్రావెల్స్ బస్సు మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలం మాచారం వద్ద అతివేగంతో వెనకాల నుంచి లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో నలు గురు మృతి చెందారు.. వివరాలిలా ఉన్నాయి.




గురువారం రాత్రి 35 మంది ప్రయాణికులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప నుంచి హైదరాబాద్ బయలుదేరిన బస్సు శుక్రవారం తెల్లవారుజామున మాచారం బ్రిడ్జి వద్ద తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో అతి వేగంతో వెనకాల నుంచి లారీని ఢీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ నరసింహాతో పాటు హైదరాబాదుకు చెందిన మరో ఇద్దరు మహిళలు గుర్రం రాధిక, లక్ష్మీదేవి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను మహబూబ్నగర్ జిల్లా దావకానకు తరలించగా చికిత్స పంతో మరో వ్యక్తి నరసింహా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ అజాగ్రత్త అతివేగంవల్లే ప్రమాదం జరిగినట్లు తోటి ప్రయాణికులు తెలిపారు. కెమెరాకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జడ్చర్ల సిఐ కమలాకర్ వెల్లడించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మర్చిపోవద్దు

### ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉన్నత విద్యాలయాల్లో, విశ్వవిద్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని నిర్వహించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ, రాష్ట్రంలో ఉన్న సాంకేతిక విశ్వవిద్యాలయమైన జేఎన్‌టియులో, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా ఏర్పాటైన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోనూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాల కిష్టారెడ్డి జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.

కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, సెక్రటరీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీరాం వెంకటేష్ తెలంగాణ ఉన్నత విద్యామండలి ఉద్యోగులు, తెలంగాణ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టిఏఎఫ్ఆర్‌సి) ఉద్యోగులు పాల్గొన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం మర్చిపోకూడదన్నారు. భారతదేశంలో అతిపిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం ఉన్నత విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అవతరిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి రానున్న సంవత్సరాలలో రైజింగ్ తెలంగాణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి తెలంగాణ రైజింగ్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు, నిరంతరం మారుతున్న పోటీ ప్రపంచంలో యువత సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన నైపుణ్యాలను వారికి అందించేందుకు కృషి చేస్తుందన్నారు.

## సంక్షేమ ఫలాల అమలు ఘనత కాంగ్రెస్ సర్కారుదే

### అనంతగిరిని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తాం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్




జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ప్రపంచ వేదికపై తెలంగాణ ను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత జిల్లా సాయుధబలగాల గౌరవవందనం స్వీకరించి, అనంతరం జాతీయ జెండా ను ఆవిష్కరించి మాట్లాడారు. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం లభిం చిందన్నారు. బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని తెలిపారు. సంక్షేమ ఫలాల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను తిరగరాసిందని పేర్కొన్నారు. యేడాది న్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయల ు ఖర్చు చేసిందన్నారు. గత యేడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి 25 లక్షల 35వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేసి ప్రభుత్వం కొత్త చరిత్ర రాసిందన్నారు. కోటి మంది మహిళల ను కోటీశ్వ రుల ను చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి క్యాంటీ న్లు ఏర్పాటు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. వికారాబాద్‌లో రైతులు, వినియోగదారుల సౌకర్యం కోసం 50 లక్షలతో రైతు బజారు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువత ను తీర్చిదిద్దేందుకు తాండూరు, వికారాబాద్, మర్పల్లి ఐటిఐల ు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చడానికి 23 కోట్లతో నిర్మిస్తున్న భవనాలు పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. పర్యాటక అభివృద్ధి కోసం జిల్లా పరిధిలో రూ. 10 కోట్ల నిధులతో అనంతగిరి, కోట్‌పల్లి, గొట్లపల్లి అంతారం, బొంరాస్‌పేట్, జాఫర్‌పల్లిలో 5 పట్టణ ఉద్యాన వనాలు మంజూరయ్యాయని తెలిపారు. అనంతగిరిగుట్ట ను వెయ్యి కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్ట ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. అనంతగిరి స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టు, సర్పన్ పల్లి, బుగ్గ రామలింగేశ్వరం 110 కోట్లు రూపాయలతో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేశామన్నారు. వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం 235 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, ఈ ప నులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతిచేతుల మీదుగా ప్రశంసపత్రాల ు అంద జేశారు. కార్యక్రమంలో పరిగి, తాండూర్ శాసన సభ్యులు టి. రామ్మోహన్‌రెడ్డి, బి. మనోహర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ కె.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్, బొగ్గు, బ్యాంకుల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలోని కొంత భాగానికి విస్తరించి ఉన్న సికింద్రాబాద్‌లోని పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్1 ప్రాంతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోమన్ యాదవ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన స్వాతంత్ర్య యోధులు కేవలం విదేశీ పాలన నుండి విముక్తి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరికి న్యాయం, సమాన అవకాశాలు, మంచి జీవితం కలిగిన దేశంగా ఉండాలని కలలుగన్నారని చెప్పారు. భారత్ అనేక భాషలు, మతాలు, సంస్కృతులతో నిండి ఉందన్నారు. ఒకరినొకరు గౌరవించి, అర్థం చేసుకుంటే, కలిసి ఎదగగలుగుతామని వెల్లడించారు. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని నయా భారత్ అనే థీమ్ తో జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో సిజిఎంలు ఏ.సి. శంకరయ్య, అరుణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకట ఎస్.వి., బి.బి. రాథ్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**ట్రాన్స్‌కోలో..**

తెలంగాణ లిమిటెడ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ట్రాన్స్‌కో)లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలోని సంస్థ ప్రధాన కార్యలయంలో సిఎండి ఎస్. హరీష్ జాతీయ జెండాను ఎగురవేశారు.

**సింగరేణిలో..**

సింగరేణిలో ఆ సంస్థ సిఎండి బలరామ్ జాతీయ జెండాను ఎగురవేశారు. దీన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడతూ సంస్థ దేశ, తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సరఫరా చేయటం జరుగుతుందని వివరించారు. అలాగే 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, మరో 245.5 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని, థర్మల్ విద్యుత్‌ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్‌ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అంతే కాకుండా కీలక ఖనిజాల రంగంలోకి కూడా ప్రవేశించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇతర సంస్థలు బొగ్గు ధరలను తక్కువకు అందిస్తున్నాయని, దీంతో సింగరేణి భవిష్యత్ ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడి పెద్ద సవాల్ అయిందన్నారు. బొగ్గు ధర తగ్గాలంటే ఉత్పత్తి ఖర్చు తగ్గించుకోవాలని, అందుకు యంత్రాలు, పని గంటల సమయాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తి పెరుగడంతో పాటు, రేట్లు తగ్గుతయాని పేర్కొన్నారు.

**స్టేట్ బ్యాంక్‌లో..**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ కోఠిలోని ప్రధాన కార్యాలయంలో సిజిఎం ఎస్ రాధాకృష్ణన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం ఇప్పుడు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసి ఆర్థిక స్థితిస్థాపకతను సాధించే దశకు చేరుకుందన్నారు. పరిశ్రమలు, సేవల నుండి విద్య, ఆరోగ్య సంరక్షణ వరకు, స్టేట్ బ్యాంక్ దేశ అభివృద్ధికి మూలస్తంభంగా ఉందని చెప్పారు. అతి పెద్ద వాణిజ్య బ్యాంకుతో పాటు, లాభదాయకంగా, ప్రపంచవ్యాంగా అత్యంత విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటిగా ఎస్‌బిఐ ఉందన్నారు. తెలంగాణలో 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది ప్రతి జిల్లాలో మార్కెట్ వాటాను 1 శాతం పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## ఓట్ల తస్కరణతోనే బిజెపి మూడుసార్లు అధికారం

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** బిజెపి ఎన్నికలకమిషన్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసి దొంగ ఓట్లతో ఎలా అధికారంలోకి ఎలా వచ్చిందో ఆ విషయాన్ని రాహుల్‌గాంధీ అని బయటకు తెచ్చాడని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిజెపి మూడు సార్లు అధికారంలోకి రావడానికి ఓట్ల దొంగతనం కారణం అని ఆరోపించారు. ఇద్దరు కూడా ఉండలేని ఇంట్లో వంద మంది ఓటర్లు నమోదు చేశారని ఆయన ఆవేదన చెందారు. బిజెపి నాయకత్వం ఇంత అక్రమాలు చేస్తున్నా ఎన్నికల కమిషన్ నిద్రపోతుందా..? ఎందుకు నివారించడం లేదు అని ప్రశ్నించారు. చనిపోయినట్లు చూపి తొలగించిన ఓటర్లు కూడా రాహుల్ గాంధీ దగ్గరికి వచ్చారని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వానికి కాలి కింద భూమి కదులుతుందని ఎన్నికల కమిషన్ బిజెపి కి తొత్తులుగా మారారని ఆయన అన్నారు. ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతుంటే సమాధానం చెప్పుకోలేని బిజెపి నేతలు సోనియాగాంధీ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పాయ్..అద్వానీ లాంటి విలువలతో నడుస్తున్న బిజెపి కాదుఅన్నారు. బిజెపి సోనియా, రాహుల్ గాంధీ కుటుంబంపై బురదజల్లడం పనిగా పెట్టుకుందని అన్నారు. దేశ ప్రజలకు భద్రతతో కూడిన పాలన రాహుల్‌గాంధీ కుటుంబం అందించిందని ఆయన తెలిపారు. దేశం కోసం త్యాగాలు చేయని వాళ్ల త్యాగాల కుటుం బంపై నిందలు వేస్తుందని ఇది బాధాకరమైన అంశమని అన్నారు. స్వతంత్ర ఉద్యమాలలో బిజెపి నేతల పాత్రనే లేదని ఆయన అన్నారు.

మోడీ, అమిత్‌షా వాళ్ల తల్లిదండ్రులను అడిగితే గాంధీ కుటుంబం గొప్పతనం చెప్తారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపినేతలు వారి వారసత్వం ఎట్లా ఉంటుందో తెలియదా?అని ప్రశ్నించారు. భర్త ఏ కులమైతే భార్యది అదే కులమవుతుందనే తెలివి కూడా లేదా? అని నిలదీశారు. ఏం మనుషులయ్యా మీరు రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్ బ్రాహ్మణ కుటుంబమని జగ్గారెడ్డి ధ్రువీకరించారు.

బిజెపి నేతలు మూర్ఖులు.. రాహుల్‌గాంధీది బ్రాహ్మణ కుటుంబమని ప్రజలు గుర్తించాలని కోరారు. సోనియాగాంధీని భారతీయ మహిళగానే దేశ ప్రజలు కూడా ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. ఈ దేశ సంప్రదాయాలకు కట్టుబడి ఉంది సోనియా గాంధీ అని ఆయన చెప్పారు. రాజీవ్‌గాంధీ చనిపోయాక ఏడేళ్లు సోనియాగాంధీ అజ్ఞాత జీవితం గడిపారని ప్రజలు కోరుకుంటే సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన వివరించారు. దేశంలో పార్టీలురాజకీయాలు అధ్యయనం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల ఆలోచన మేరకు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పనిచేశారని తెలి పారు. మిత్రపక్షాలు కోరినా ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయలేదని, సోనియా గాంధీ మన్మోహన్ సింగ్‌నే పదేళ్ళు ప్రధానమంత్రిగా కొనసాగించారని ఆమె తలుచుకొంటే రాహుల్‌ను 2009లోనే ప్రధానిగా చేసే వారని ఆయన తెలిపారు.

## ఈ ఖరీఫ్‌లో 1.08 కోట్లకు చేరిన సాగు

### అత్యధికంగా 45.20 లక్షల ఎకరాల్లో వరి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు జోరందుకుంది. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలు కలిపి 81.92 శాతం మేర 1,08,49,125 ఎకరాల్లో సాగయ్యాయి. గత సంవత్సరం ఇదే కాలానికి పోల్చి చూస్తే 17,27,748 ఎకరాలు ఎక్కువగా ఈసారి సాగైంది. గత ఏడాది ఖరీఫ్‌లో ఇదే సమయానికి 91,21,377 ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ ఖరీఫ్‌లో వరి, మొక్కజొన్న, జొనన, కంది తదితర ఆహార ధాన్యాల సాగు 57,03,978 ఎకరాల్లోను, వేరుశెనగ, సోయాబీన్ తదితర ఆయిల్ పంటలు సాగయ్యాయి. వీటిలో అత్యధికంగా వరికి సంబంధించి 45,20,974 ఎకరాల విస్తీర్ణంలో నాట్లు వేయగా, రెండో స్థానంలో 44,63,517 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. అలాగే 5,96,892 ఎకరాల్లో మొక్కజొన్న, 4,70,273 ఎకరాల్లో కంది, 3,59,055 ఎకరాల్లో సోయాబీన్ పంటలు వేశారు. కాగా రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 8,39,252 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. అత్యల్పంగా మల్కాజిగిరి జిల్లాలో 14,297 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు వేశారు.

## స్వాతంత్ర్యం కోసం ఎందరో సమరయోధుల జీవితాలు అంకితం

### ద.మ.రైల్వే జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 15, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సికిందరాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనే జర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ జాతీయ జెండాను ఎగురవేసి, ఆర్‌పిఎఫ్ బృందంచే జాతీయ గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే ఇన్‌స్పెక్టర్ జనరల్ కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమి షనర్ అరోమాసింగ్ ఠాకూర్, సీనియర్ రైల్వే అధికా రులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, రైల్వే పాఠశాల, కళాశాల నుండి విద్యార్థులు కూడా పాల్గొన్నారు. స్వాతం త్ర్య వేడుకలను పురస్కరించుకుని రైల్వే డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల రైల్వే మిక్స్‌డ్ హైస్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నిర్వహించిన కమాండో షో, డాగ్‌షో ప్రేక్షకులను అబ్బుర పరిచేలా ప్రదర్శించారు. స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు, దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఎందరో కీర్తించబడని వీరుల అపురూపమైన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. జోన్ 2025 ఏప్రిల్ నుండి జూలై వరకు, 6,960 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసి, గత సంవత్సరం ఇదే కాలంలో సాధించిన.. 6,894 కోట్లను అధిగమించింది. సరుకు రవాణా లోడింగ్లో మునుపెన్నడూ లేని విధంగా 49 మిలియన్ టన్నుల రికార్డు స్థాయి నమోదు చేసిందన్నారు. మన జోన్ చరిత్రలో ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా మొదటి నాలుగు నెలలకు ఇదే అత్యధికం. సరకు రవాణా ఆదాయం.. 4,601 కోట్లు కాగా, 96 మిలియన్ల ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చి ప్రయాణికుల విభా గంలో రూ. 1,990 కోట్ల ఆదా యం తో గుర్తించదగిన విజయాన్ని నమోదు చేసుకుందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి జోన్‌లో కొనసాగుతున్న ప్రధాన డబ్లింగ్, ట్రిప్లింగ్ ప్రాజెక్టులైన కాజీపేట విజయవాడ, కాజీపేట బల్హార్షా విజయవాడ గూడూరు ట్రిప్లింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దీనితోపాటు, అనేక కొత్త ప్రాజెక్టులు అమలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కాజీపేట రైలు తయారీ యూనిట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తవు తుందని, 2026 చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే సెలవు దినాల్లో ప్రయాణికుల అదనపు రద్దీని తగ్గించడానికి, 1,117 ప్రత్యేక రైలు సర్వీసులను నడిపిందని జనరల్ మేనేజర్ తెలియజేశారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

16- 8 pg 9 cheli.qxd:16- 8 pg 9 cheli.qxd 1/1/02 6:23 AM Page 1



# నల్లనయ్యకు నైవేద్యం



## తియ్యటి అటుకులు

**కావలిసినవి :** అటుకులు- రెండు కప్పులు, కొబ్బరిపాలు- రెండు కప్పులు, పంచదార- కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసి కలియతిప్పి కొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరుచల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

## కేసరి..

**కావలసినవి :** అటుకులు, చక్కెర-కప్పు చొప్పున, నెయ్యి-అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియ బెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే.. కేసరి సిద్ధం.



## మోదకం

**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, నెయ్యి- కప్పు, బెల్లం- పావు, యాలకుల



పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిన్-అర కప్పు, నచ్చిన ఫుడ్ కలర్ -కొద్దిగా

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిలో నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకులు పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్ కలర్ వేసికలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

# మహా దౌత్యవేత్త శ్రీకృష్ణుడు



'కృష్ణ' అన్న పేరు పరమ పవిత్రమైంది. అతి విశిష్టమైంది. కృష్ణ అన్న పదంలోని 'క' కారం బ్రహ్మ వాచకం. 'ఋ'కారం విష్ణు వాచకం, 'ష'కారం శివ వాచకం. 'ణ' కారం ధర్మవాచకం. ఆ పేరులో సకల దేవతలూ నిక్షి ప్తమై ఉన్నారు. ఒక్క కృష్ణ నామస్మరణం సర్వదేవతా ప్రార్థనా పుణ్య ప్రసాదితమై, ధర్మమార్గ ప్రబోధితమై, సకల పాపహరణమై నిలిచి, తలచిన వారికి ముక్తిని ప్రసాదిస్తుంది.

కృతయుగంలో ధ్యానం వల్ల, త్రేతాయుగంలో యజ్ఞం వల్ల, ద్వాపరయుగంలో పూజలు, వ్రతాల వల్ల పొందే ఫలితాలన్నీ కలియుగంలో కేవలం హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అన్న నామమంత్ర స్మరణతో పొందగలుగుతారు. దీన్ని స్వయంగా బ్రహ్మదేవుడు నారదుడికి వివరించాడని పురాణ వచనం. మహావిష్ణువు మహోన్నత అవతారమైన శ్రీకృష్ణుడు... అసంఖ్యాక రాక్షసుల అరాచకాలను భరించలేక, ఆ దుష్టుల భారాన్ని మోయలేక, శరణు కోరిన భూదేవి కోరికను మన్నించాడు. భూమిపై అవతరించాడు. శ్రీముఖ నామ సంవత్సరం, శ్రావణమాసం, బహుళ అష్టమి తిథి. రోహిణీ నక్షత్రం, వృషభ లగ్నంలో అత్యంత శుభ ముహూర్తాన జన్మించాడు. కంసుడి బారినపడకుండా వాసుదేవుణ్ణి గోకులంలో దించాడు వసుదేవుడు. అక్కడ పూతన, శకటాసుర, వృత్రాసుర, ధేనుకాసుర, బకాసురాది ఎందరో రాక్షసులను బాల్యంలోనే సంహరించాడు మాధవుడు. బాలకృష్ణుడిగా, చిలిపి కృష్ణుడిగా, రాధాకృష్ణుడిగా దర్శనమిచ్చాడు. శ్రీకృష్ణ లీలలంటే ఇష్టపడని వాళ్లు. కానీ ఆ లీలలు వివరించే కథలు కేవలం కాలక్షేపం కోసం కాదు. జ్ఞాన వైరాగ్యాలతో కూడుకుని, భక్తి శ్రద్ధలకు నెలవైనవి. అందులో నివృత్తి మార్గం వివరించడం విశేషం.



ఈ విశ్వానికి ఆద్యుడు శ్రీకృష్ణుడు సర్వం తెలిసిన వ్యక్తి. తాత్విక వేత్త ఎప్పుడు ఎలా మసలుకోవాలో, ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో బాగా తెలిసిన నేర్పరి మంచి రాజనీతివేత్త కురు, పాండవుల మధ్య సమరం జరుగరాదని, జరిగితే వచ్చే నష్టాన్ని కళ్ళకు కట్టనట్లుగా సయోధనునికి తెలిపిన జ్ఞాని. పాండవులకు ముఖ్య సలహాదారుడిగా అన్నిటా తానై ఉండి సంరక్షించిన మహా మనిషి. ద్రౌపది వస్త్రపహరణం జరిగిన వేళ చీరెలు ఇచ్చి చెల్లెలికి రక్షణగా నిలబడిన వ్యక్తి. మాయ జూదంలో పాండవులు ఓడి పోతారని, అది వారికే లాభా దాయకమని ముందే పసిగట్టిన భవిష్యత్ విధాత శ్రీకృష్ణుడు. అర్జునునికి రథ సారధిగా ఉండి యుద్ధ మెలకువలు తెలిసిన వ్యక్తి. సూర్యాస్తమయంలోగా సైందవుడిని సంహారిస్తానని చెప్పినప్పుడు, కాలాన్ని మార్చి వేసిన లోక దారి. అర్జునుని ప్రతిజ్ఞ సఫలం కావడానికి శ్రీకృష్ణుని లీలనే ప్రధానం అలానే శిశు పాలుని నూరు తప్పులు క్షమిస్తానని అత్తకు మాట ఇచ్చి నూటొక్క తప్పులు చేయబోతున్నప్పుడు మాట ప్రకారం సుదర్శన చక్రంతో శిశుపాలుని శిరము ఖండించి వేసే మాట జవదాటని వీరుడు. వాస్తవాలు గమనించి పాండవుల పక్షాన చేరమని జన్మ రహస్య కర్ణుడికి చెప్పిన తత్వవేత్త. శకుని మాయో పాయములు తెలిసిన సూత్రదారి. కౌరవుల పంచనే ఉండి, వారిని పాండవుల పైకి రెచ్చగొట్టి, సుయోధనుని పతనం, శకుని కుయుక్తులు తెలిసిన సర్వఙ్ఞుడు కృష్ణుడు. అష్ట మహిషులను ఒకటిగా చూసిన రసఙ్ఞుడు. సత్యభామ కోపాన్ని శాంతింప జేసిన శాంతిదాత. రుక్మిణిని ఆసాంతం తన హృదయంలో నిలుపుకున్న హృదయాలోలుడు. గోపికలచే నృత్యాలు చేస్తు ఆడుతూ, పాడుతూ వారి మనసును గెలిచిన ప్రేమ మూర్తి చిన్న తనంలోను, పెద్ద తనంలోను వెన్న అంటే మహాఇష్టముగా జుర్రుకున్న వెన్న దొంగ విధురుని భక్తిని స్వయంగా చూసిన భక్తి పరుడు. విశ్వరూపాన్ని చూపి తన ధర్మాన్ని నిర్వర్తించమని పార్థునికి భగవద్గిత బోధించిన శ్రీకృష్ణుడు నాటికీ, నేటికీ మనకు ఆద్యుడు పూజ్యుడు మహా పురుషుడు. నన్నే పూజిస్తూ నాకు తృణమో, ప్రణమో అర్పించిన వారిని నేను ఈతి బాధల నుండి తీరం చేరుస్తానని సత్యం చెప్పిన సర్వఙ్ఞుడు మన శ్రీకృష్ణుడు. ఇన్ని మంచి కార్యములు చేసిన కపట నాటక సూత్రధారి అని పేరు పడినా, మంచి చేయి వారికి సహాయంగాను, చెడు చేసిన వారిని శిక్షించిన వ్యక్తిగా లోక ప్రసిద్ధుడుగా, కోరిన వారికి వరాలు నొసంగే. దయమూర్తి శ్రీకృష్ణుడుబలరామునికి చేదోడుగా ఉండి ఆదర్శ సోదరునిగా మెలగిన శ్రీకృష్ణుడు సర్వదా మనకు ఆరాధనీయుడు. □

# పరికిణి ఓణీ జత కుదిరింది..

ఫ్యాషన్ ఫ్యాషన్









పెళ్లి వేడుకంటే ఒకప్పుడు యువతులంతా లంగా ఓణీల్లో సిద్ధమైపోయే వారు. అసలు సందడంతా వాళ్లదే. అది చూసి 'ఎవండీ ఆ అమ్మాయి' అంటూ ఆరాలూ మొదలయ్యే కానీ అమ్మాయిలకే పరికిణీ ఓణీ అన్న ముద్ర ఉండేది. మరి ఇప్పుడో? వయసు భేదాలే ముఖ్యంగా వధువుల బ్రైడల్ అటైర్లో ఒక్కటైనా పరికిణీ ఓణీ ఉండాల్సిందే! పెళ్లి కూతురు చేసేటప్పుడో, మెహందీ సమయంలోనూ లేదంటే రిసెప్షన్‌లో అయినా ఇది లేనిదే వేడుక రాదని కూడా. సమస్యల్లా ఏది ఎంచుకోవాలంటే? పరికిణీ ఓణీ అనగానే సరిపోయిందా! పట్టు పరికిణీనా ఫ్యాన్సీదా? ఓణీలు మాత్రం తక్కువా? ఎంబ్రాయిడరీ, సిట్రాస్ట్, పట్టు, నెట్... జాబితా రాయలే కానీ ఆప్షన్లు బోలెడు. ఎన్ని ఉన్నా తమకంట ప్రత్యేకత ఉండాలనుకుంటున్నారు నేటి వధువులు. వాళ్ల మనసు పడుతోంది దేనికి మీదో తెలుసా? ప్రతి కొన్నేళ్లకే ఫ్యాషన్ చక్రం వెనక్కి తిరుగుతుంది అంటుంటారు ఫ్యాషనిస్టులుఅంటే... గత డిజైన్లే మళ్లీ తెరమీదకి వస్తాయన్నమాట. ఒకప్పుడు అంచున పట్టు సరిగా ఉంటే బ్లౌజు, రంగు వేరైనా అంచుతో కూడిన ఓణీ... మహాలక్ష్మల్లా ఉండేవాడా కాదనగలమా? అదే అందాలను కోరుకుంటున్నారు నేటి వధువులు.

# కూరల కోసం అరలు..



ఎక్కువ రకాల కూరగాయలు తరిగేటప్పుడు చాపింగ్ బోర్డ్ మీద విడివిడిగా బోర్డ్ విత్ కంటెయినర్స్ దీనికి నాలుగు అరలుం టాయి. క్యారెట్, క్యాప్సికం, ఉల్లి, టొమాటో, ఇలా ఏవైనా కావచ్చు. ఒక్కో దాన్నీ తరగగానే ఒక్కో అరలో వేసేస్తే.. కలిసిపోకుండా విడిగా ఉంటాయి. అన్నీ కట్ చేశాక.. తాలింపులో ఒకదాని తర్వాత ఒకటి చొప్పున తేలిగ్గా వేసేయొచ్చు. బాగుంది కదూ! □

**చెలి చిట్కా**

పాదాలను నీళ్ళ లోనే ఉంచి ప్యూమిక్ స్టోక్‌తో పాదాల మీద మడమల మీద పగుళ్లను మూడు- నాలుగు నిమిషాలపాటు రుద్దండి. దీని వలన పాదాలపై పేరుకొన్న మట్టి వచ్చేస్తుంది. □

# పుదీనా ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది మొదలు జపాన్, చైనా, యూరోప్‌లో పురాతన కాలం నుండి సాగుచేయబడుతూ ప్రపంచ వ్యాప్తంగా అందరికి చౌకగా అందుబాటులో ఉండే పురాతన మొక్కల్లో ఒకటి అని చెప్పవచ్చు. పుదీనా అనే పదం లాటిన్ పదం మెంత లేదా మెంటా నుండి వచ్చింది. మిన్‌థా లామిమేసి అనేది దీన శాస్త్రీయ నామం సంస్కృతంలో దీన్ని పూతిహ అంటారు. పూతి అంటే వాసన చేసేది అని అర్థం. దీన్ని స్పియర్‌మింట్, పిప్పర్‌మెంట్, బ్రేన్‌మింట్ గార్డెన్ మింట్, లేడీస్‌మింట్, మార్ష్‌మింట్, పూతీహ, పొదినాక పూదినో అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. దీన్ని అన్ని రకాల వంటకాల్లో ఎక్కువగా ఉపయోగించే సువాసన గల పురాతన మూలిక అని చెప్పవచ్చును. ఇది ఏడాది పొడవునా తడినేలలో వేగంగా పెరిగే సుగంధ మూలిక. దీంట్లో 13-24 రకాల జాతులున్నాయి. దీని ఆకులు విలక్షణంగా పచ్చగా, మందంగా, మృదువుగా ఉంటాయి. ఇది ఒక రకమైన ఆకుకూర. ప్రత్యేకమైన ఔషధ గుణాలు కల్గి పిప్పర్‌మెంట్ వాసన వచ్చే దీన్ని నేరుగా నమిలి తినొచ్చు. ఇది తీపి, ఘాటైన రూచితో చక్కని సువాసనతో ఆహారంగా, హోమ్‌రెమిడీగా, ఆంటి సెప్టికీగా పనిచేసే ఆదర్శవంతమైన మొక్క. ఇది అనేక విటమిన్స్, మినరల్స్,ఆంటి ఆక్సిడెంట్స్, పాలీ ఫెనాల్స్, ఫైటో న్యూట్రియెంట్స్‌తో కూడిన స్టోర్ హౌస్ అని చెప్పవచ్చు. దీన్ని హోమియో ఆయుర్వేదంలో, యునాని వంటి సంప్రదాయ వైద్య చికిత్సలో, కాస్మోటిక్స్ లో కూడా వాడే మొక్క. ఎండిన లేదా తాజా ఆకుల్ని చాలా వాటిలో ఫ్లేవర్ ఏజెంట్‌గా పనిచేస్తాయి. ఇది శరీరంలోని వేడిని తగ్గించి చలువ చేసే సహజ శీతల కరణి. **పోషకాలు:** 100 గ్రాముల. పుదీనా ఆకుల్లోని పోషక విలువలు : కేలరీలు - 70, తేమ : 85-6 గ్రా. పిండి పదార్థాలు: 6-8గ్రా. ప్రోటీన్స్-3.8 గ్రా. పీచు: 0.26గ్రా, సోడియం: 31 మి.గ్రా, కాల్షియం : 200 మి.గ్రా. పోటిషియం : 569 మి.గ్రా. ఐరన్: 11.9 మి.గ్రా, ఫాస్ఫరస్-60 మి.గ్రా, జింక్ 1.09 మి.గ్రా, మెగ్నీషియం-63 మి.గ్రా, మిటమిన్ ఎ: 203 యుజి. మిటమిన్ సి-27 మి.గ్రా. ఫోలేట్-105 యు.జి., కెరోటిన్ : 1620 మి.గ్రా. 5 వేల 480 గ్రాముల విటమిన్లు బీటా కెరోటిన్ రూపంలో ఉంటాయి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** పుదీనాలో వెలకట్టలేని ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. పుదీనాని ఔషధాల ఖజానా అన చెప్పవచ్చు. ఇది జీర్ణ క్రియని మెరుగు పరుస్తుంది. ఇది ఆకలిని, నోటిలోని లాలా జలగ్రంథుల్ని జీర్ణకోశ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రేరేపిస్తుంది. జీర్ణక్రియ ప్రక్రియ వల్ల మెట బాలిజమ్. పెరిగి జీర్ణక్రియని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల పొట్ట ఆరోగ్యం, గట్‌హెల్త్‌కి, ప్రోటీన్ల జీర్ణక్రియకి, వికారం, ఎసిడిటీ, వాంతులు, అజీర్ణం, కడుపులో మంట నొప్పి, త్రేన్పులు, గ్యాస్ట్రయిటిస్, ఐబిఎస్‌కి మంచిది. కేలరీలు, ప్రోటీన్, క్రొవ్వు తక్కువగా ఉండి పోషకాహార నిల్వలు ఎక్కువగా ఉండడం వల్ల ముక్కు, గొంతు, శ్వాసనాళాలు, ఊపిరితిత్తులు ఆరోగ్యానికి చాలా మంచిది. జలుబు, ముక్కు కారడం, ముక్కులు మూసుకొని పోవడం, సైనాసైటీస్ గొంతునొప్పి, ముక్కు, గోంతులో ఇరిటేషన్ ఛాతీ బరువు నొప్పి ఎలర్జీలు, హై ఫీవర్, న్యూయోనియా, క్షయ, బ్రాంకైటిస్, ఆస్థా వ్యాధులకి రిలాక్సెంట్‌గా, ఆంటి ఇన్‌ఫ్లమేటరీగా పని చేస్తుంది. వాతావరణ కాలుష్యాల వల్ల, పొగ, మంచు, దుమ్ము, ధూళి, వల్ల పొగ త్రాగేవారికి వచ్చే ఊపిరితిత్తుల వ్యాధుల్లో ఊపిరితిత్తుల్ని శుభ్రపరుస్తుంది.

నొప్పుల్ని తగ్గించడం: ఆంటిస్పాస్‌మెడిక్ లక్షణాల వల్ల మైగ్రేన్ తలనొప్పి, ఒత్తిడి, కండరాల, నరాల నొప్పుల్ని, కీళ్ళనొప్పుల్ని పంటినొప్పిని తగ్గిస్తుంది. దీనిలోని ఆంటి సెప్టిక్ గుణాల వల్ల తాజాశ్వాసను కల్గిస్తుంది. చిగుళ్ళ దంత వ్యాధుల్ని, వాపుల్ని తగ్గించి, దంతాలు గార పట్టకుండా పసుపుపచ్చగా మారకుండా తెల్లగా ఉంచుతుంది. చిగుళ్ళ, దంతాల్ని శుభ్రం చేసి నోటి దుర్వాసన లేకుండా నోటిలోని బాక్టీరియాని తగ్గించి నోటిపూత, పుండ్లని నయం చేస్తుంది. □

# అలా వదిలేయకండి..

ఈతరం అమ్మానాన్నలిద్దరిదీ ఉరుకుల పరుగుల జీవితమే. ఇంటికి వచ్చాకైనా అది ఆగుతుందా అంటే... లేదు. దాంతో తొందరగా అన్నం తినిపించాలని అమ్మ, కదా మీటింగ్ పూర్తిచేయొచ్చని నాన్న, పిల్లలకు ఫోన్ ఇస్తుంటారు. మీదీ ఆ పరిస్థితేనా? అయితే, జాగ్రత్త పడాలంటున్నారు. మనం కాస్త సమయమే అనుకుంటాం కానీ, అది చాలానే... అంటున్నాయి. తాజా ఎయిమ్స్ రాయపూర్ పరిశోధనలు, మన దేశంలో ఐదేళ్ల వయసు లోపు పిల్లలు రోజుకి 2.22గం. స్క్రీన్ చూడటంలోనే గడిపేస్తున్నారట. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సూచించిన దానికంటే రెండురెట్లు ఎక్కువ. వీళ్లేకాదు, రెండేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు కూడా రోజుకి సరాసరి 1.23గం. తెరకి కళ్లప్పగించేస్తున్నారట. ఈ వయసు పిల్లలకు డబ్ల్యూహెచ్ సూచించింది జీరో టైం అధిక తేర సమయం వల్ల పిల్లల్లో భాషా నైపుణ్యాలు, కాగ్నిటివ్ సామర్థ్యం తగ్గడం కాదు, ప్రవర్తన లోపాలు, ఊబకాయం, నిద్రలేమి, ఏకాగ్రత లోపించటం వంటి అనేక సమస్యలూ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు అయితే, పిల్లలు చుట్టూ ఉన్న వాతావరణం నుంచే 1 నేర్చుకుంటారు. కాబట్టి తల్లిదండ్రులూ తర విషయంలో జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. వాళ్లకు పూర్తిగా స్క్రీన్‌ని దూరం చేయడం కష్టం. కానీ, టెక్ ఫ్రీ ఏర్పాటుచేయటం, స్క్రీన్ సమయం విషయంలో పక్కాగా ఉండటం, ఆటలకు సమయం కేటాయించడం, ముఖ్యంగా తినేటప్పుడు ఫోన్ ఇవ్వకపోవటం, ఈ ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉన్న జోన్ నిపుణులు నిపుణులు. మరి.. మీ పిల్లలకు ఎంత స్క్రీన్ సమయం ఇస్తున్నారో చెక్ చేస్తున్నారా? □



# 'తులసి'తో అందంగా !

మచ్చలేని సౌందర్యాన్ని సొంతం మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులు కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉంటే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి.



మొటిమలకు..

①. తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.

① తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్ కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు.. ముఖం కాంతివంతంగా మారుతుంది.

①తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మం రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలుక్రమంగా తగ్గుముఖం పడతాయి.

① తులసి రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముకానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమంనం కలుగుతుంది.

**నల్లమచ్చలుంటే..!**

ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకో సారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్ల మచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతి వంతంగా మారుతుంది. □

# ఉల్లాసంగా, ఉత్సాహంగా..



**నేటి తరం మహిళలకు ఆరోగ్య స్పృహ ఎక్కువే. నిత్యం ఉల్లాసంగా,** ఉత్సాహంగా ఉండటానికి చేసే ప్రయత్నాలూ అనేకం. మరి అలా ఉండాలంటే డైట్ పరంగా ఏం చేయాలో తెలుసా. మనం తినే ఆహారమే మనల్ని నిర్ణయిస్తుందంటారు. అది అక్షర సత్యం. మనం ఎంత ఆహారం తీసుకుంటున్నామనే దానిమీద అంటే అందులోని కెలొరీల పరిమాణంపై మనం జీవన కాలం ఆధారపడి ఉంటుందట. తక్కువ కెలొరీలు తీసుకునే వారిలో బ్రెయిన్ ఏజింగ్ ఆలస్యమవటమే కాకుండా వయసు పెరిగేకొద్దీ వచ్చే అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటివీ తొందరగా రాకుండా ఉంటాయి. దాంతో పాటు ఆరోగ్యం మెరుగుపడి ఆయుష్షూ పెరుగుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగటం, పంచదారతో తయారు చేసిన పదార్థాలకు దూరంగా ఉండటం, తక్కువ కార్బోహైడ్రేట్లూ ఎక్కువ ప్రొటీన్లూ ఉండే ఆహారాన్ని తీసుకోవటంతో పాటు నిత్యం వ్యాయామం చేయటం ద్వారా కెలొరీలనూ తగ్గించుకుంటే ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండొచ్చు. □



# జాతీయ జెండా ఆవిష్కరణ

**జాతీయ జెండాను** ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందన కార్యక్రమంలో అల్లు అరవింద్, సాయి ధరమ్ తేజ్, సుస్మిత, మెగా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు.ప్రతి భారతీయుడికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన పూర్వీకులు సాధించిన ఈ విలువైన స్వాతంత్ర్యాన్ని ఆనందంగా జరుపుకుందాం. ఈ స్వేచ్ఛ మన ప్రతిభ, అభివృద్ధికి బలాన్ని ఇచ్చి, మన దేశం ఎప్పటికీ ముందుకు సాగడానికి దోహదం చేయాలి. జై హింద్ .


# సైమా 2025 గ్రాండ్ ప్రె స్‌మీట్‌లో అల్లు అరవింద్

**సైమా** సక్సెస్ ఫుల్ గా 13వ ఎడిషన్‌కి చేరుకోవడం చాలా ఆనందంగా వుంది. నేషనల్ అవార్డ్ విన్నర్స్‌ని సైమా సత్కరించడం అభినందనీయం: సైమా 2025 గ్రాండ్ ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మక సైమా 2025 (సైబా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) అవార్డ్స్ వేడుక సెప్టెంబరు 5, 6 తేదీల్లో దుబాయ్‌లో అంగరంగవైభవంగా జరగనుంది. ఈ వేడుకలకు సంబంధించిన ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో గ్రాండ్ గా జరిగింది.ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్ విజేతలైన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి(భగవంత్ కేసరి), దర్శకుడు సాయి రాజేష్, సింగర్ రోహిత్ (బేబీ) దర్శకుడు ప్రశాంత్ వర్మ, విజువల్ ఎఫెక్ట్స్ వెంకట్ (హనుమాన్)లని సైమా ఘనంగా సత్కరించింది. ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ,అందరికీ ధన్యవాదాలు. విష్ణు, బృందాకి కంగ్రాజులేషన్స్ .12 ఏళ్లుగా ఈ వేడుకని విజయవంతంగా నిర్వహిస్తూ ఇప్పుడు 13వ ఎడిషన్‌కి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు పరిశ్రమకు ఏడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఇండస్ట్రీ స్పందించక ముందే సైమా వారు స్పందించి వారందరినీ ఒక స్టేజి మీద తీసుకొచ్చి సత్కరించాలని అనుకోవడం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా నేషనల్ అవార్డు విజేతలు అందరికీ అభినందనలు. నిజంగా దీన్ని ఒక పండగ లాగా జరుపుకోవాలి. సైమా దీన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నందుకు వారికి మరోసారి కంగ్రాచ్యులేషన్స్. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. భగవత్ కేసరి నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిలిం. సినిమాకి జాతి స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. సైమా విష్ణుతో నాకు చాలా మంచి అనుబంధం ఉంది. నాఫస్ట్ మూవీ పటాస్ సినిమాకి ఆయన అవార్డు ఇవ్వడం ఇప్పటికీమర్చిపోలేను. ఆ ఫస్ట్ అవార్డు నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లాస్ట్ ఇయర్ భగవంత్ కేసరి సినిమాకి బెస్ట్ ఫిల్మ్ కేటగిరీలో అవార్డు తీసుకున్నాను.. ఇది కేవలం అవార్డులు వేడుకే కాదు నాలుగు భాషల సినీ టాలెంట్ ని కనెక్ట్ చేస్తుంది. డిఫరెంట్ టాలెంట్స్ అన్నీ ఒక వేదిక మీద కలవడం చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. చాలా అద్భుతంగా ఈవెంట్ ని సెలబ్రేట్ చేస్తారు. ఈ ఏడాది కూడా అద్భుతంగా జరగబోతుంది. ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్స్ విజేతలందరికీ అభినందనలు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. ఈ సినిమాకి నేషనల్ అవార్డు వస్తుందని. సినిమాపై అంత నమ్మకం ఉంచినందుకు వారికి కృతజ్ఞతలు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ నేషనల్ అవార్డు వచ్చిన తర్వాత ఇది తొలి సత్కారం. అందరూ నేషనల్ విన్నర్స్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా విష్ణుకి బృందాకి సైమాకి ధన్యవాదాలు. అవార్డు వచ్చిన వారికే కాదు సినిమా కోసం పని చేసిన అందరికీ అభినందనలు తెలుపుతున్నాను. సైమా టాలెంట్ ని సెలబ్రేట్ చేసుకునే చాలా గొప్ప వేదిక. ఎన్నో గొప్ప సినిమాలు రావడానికి కారణం అవుతున్నందుకు ఈవెంట్ ని ఇంత బాగా ఆర్గనైజ్ చేస్తున్నందుకు బృందా కి విష్ణుకి కంగ్రాజులేషన్స్.

నాకు సౌత్ ఇండియాలో ఉన్న దాదాపు 80 కోలాబరేషన్స్ సైమా వేడుక ద్వారానే వచ్చాయి. సైమా ప్రతి ఏడాది గొప్పగా ముందుకు వెళుతుంది.. అలా అందరికీ తెలిసిన ప్రెస్టీజియస్ అవార్డ్స్‌లో సైమా ముందుంటుంది అది మన తెలుగు రాష్ట్రాల్లో పుట్టడం మనందరికీ ఆనందదాయకం. వేడుకలో పాలుపంచుకోవడం గర్వంగా భావిస్తున్నాను బృందాకి విష్ణుకి కంగ్రాజులేషన్స్ వేడుకల కోసం ఎదురుచూస్తున్నాను. హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. సౌత్ ఇండియన్ టాలెంట్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది అవార్డు వేడుక మాత్రమే కాదు సెలబ్రేషన్స్ ఆఫ్ కల్చర్. ఈ ఏడాది నేను పెర్ఫార్మ్ చేస్తున్నాను. హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ, చాలా ఎక్సైటెడ్ గా ఉన్నాము. దుబాయ్‌లో సినిమాని సెలబ్రేట్ చేయడం మోస్ట్ ఎక్సైటింగ్ థింగ్. హీరోయిన్ మంచు లక్ష్మిమాట్లాడుతూ,అందరికి నమస్కారం. సైమా13వ ఎడిషన్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. విష్ణు, బృందాకి కంగ్రాచ్యులేషన్స్. సైమా చైర్ పర్సన్ బృందా మాట్లాడుతూ అందరికి నమస్కారం. మరో రీయూనియన్ కి సైనా సిద్ధమైంది. 13 ఏళ్లంటే లాంగ్ జర్నీ. చాలా బ్యూటిఫుల్ మెమోరీస్ మైల్ స్టోన్స్ ఉన్నాయిసైమా ప్రతి ఏడాది ఇంకా అద్భుతంగా ముందుకుకొనసాగుతోంది. మమ్మల్ని గొప్పగా బిలీవ్ చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. సైమా కేవలం అవార్డు వేడుక కాదు. టాలెంట్ ని కల్చర్ ని సెలబ్రేట్ చేసుకునే గ్లోబల్ స్టేజ్. ప్రతి ఏడాది మేము కొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేస్తున్నాము. 13వ ఎడిషన్‌కి చేరుకోవడం చాలా ఆనందంగా ఉంది.




# “శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా




'అభయ్ చరణ్ ఫౌండేషన్' ,'శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్స్' సంయుక్తంగా ఒక చారిత్రక మహాకావ్యాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను తాజాగా అనౌన్స్ చేశారు. “శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహోబ్బా పేరుతో అనిల్ వ్యాస్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుండగా, కథ, స్క్రీన్ ప్లే , దర్శకత్వం ముకుంద్ పాండే వహిస్తున్నారు.

ఇస్కాన్-ఢిల్లీకి చెందిన సీనియర్ ప్రీచర్ జితామిత్ర ప్రభు శ్రీ ఆశీస్సులతో ఈ నవ్య కావ్యం రూపొందుతోంది. ఇది 1112వ శతాబ్దాల నాటి 'మహోబ్బా సాంస్కృతిక వైభవాన్ని, అలాగే భగవాన్ శ్రీ కృష్ణుడి దివ్యత్వాన్ని, ధీరత్వాన్ని, ఆధ్యాత్మిక ప్రభావాన్ని చూపించాబోతుంది. చలన చిత్ర పరిశ్రమలో తొలిసారిగా శ్రీ కృష్ణుడిని ఒక యుద్ధవీరుడి పాత్రలో చూపించబోయే సినిమా ఇది. 'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబ్బా ఒక పాన్‌వరల్డ్ ప్రాజెక్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతోంది. ప్రపంచస్థాయి టెక్నీషియన్లతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, చరిత్ర, సాంస్క ృతిక వారసత్వం, ఆధ్యాత్మికతను కలగలుపుతుంది. ఈ ప్రకటనలో టైటిల్, నిర్మాణ సంస్థలు, మరియు క్రియేటివ్ టీమ్ వివరాలు వెల్లడించారు. నటీనటులు, సాంకేతిక బృందం, ఇతర వివరాలు త్వరలో ప్రకటించబడతాయి.

శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహోబా వివరాలు

నిర్మాణ సంస్థలు: అభయ్ చరణ్ ఫౌండేషన్, శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాణ నిర్వహణ: అనిల్ వ్యాస్‌కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ముకుంద్ పాండే ఆశీస్సులు: జితామిత్ర ప్రభు శ్రీ (ఇస్కాన్ – ఢిల్లీ)

సినిమా నేపథ్యం: 1112వ శతాబ్దాల నాటి మహోబా సాంస్క ృతిక వైభవం ,శ్రీ కృష్ణుడి పాత్ర .

# 'భీమవరం టాకీస్ లో15 చిత్రాలు విడుదల

**అంగరంగ వైభవంగా** అతిరధమహారధుల సమక్షంలో భీమవరం టాకీస్ 15 చిత్రాలు ప్రారంభం

కిక్కిరిసిన సారధి స్టూడియోస్

వెల్లువెత్తిన అభినందనలు

భీమవరం టాకీస్ పతాకంపై ఇప్పటికే 114 చిత్రాలను నిర్మించి ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకేసారి 15 చిత్రాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ లోని సారధి స్టూడి యోలో కిక్కిరిసినసినీ అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరధ మహారధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



మురళీమోహన్, రేలంగి నరసింహారావు, సుమన్, శ్రీకాంత్, జె.డి.చక్రవర్తి, తనికెళ్ళ భరణి, 30 ఇయర్స్ పృథ్వీ, అజయ్ ఘోష్,సి.కళ్యాణ్, తమ్మా రెడ్డిభరద్వాజ, తుమ్మల ప్రసన్నకుమార్, చదలవాడ శ్రీనివాసరావు, భరత్ భూషణ్, వల్లూరిపల్లి రమేష్ బాబు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్, కె.ఎల్.స్టూడియో అధినేత కొంతం లక్ష్మణ్, గజల్ శ్రీనివాస్, చీకటి ప్రవీణ్, ఇమ్మడి రమేష్, వంశీ రామరాజు, కె.ధర్మారావు, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ తదితర దిగ్గజాలు హాజరై రామసత్యనారాయణను అభినందించారు.

15 చిత్రాలదర్శకుల వివరాలు!..

1) జస్టిస్ ధర్మ: (యండమూరి వీరేంద్రనాథ్), 2) నాగపంచమి :(ఓం సాయిప్రకాష్)

3) నా పేరు పవన్ కల్యాణ్ : (జె.కె.భారవి), 4) టాపర్:(ఉదయ్ భాస్కర్), 5) కె.పి.హెచ్.బి. కాలని : (తల్లాడ సాయికృష్ణ), 6) పోలీస్ సింహం : (సంగకుమార్), 7) అవంతిక 2 (శ్రీరాజ్ బళ్ళా), 8) యండమూరి కథలు: (రవి బసర),9) బి.సి.(బ్లాక్ కమాండో): (మోహన్ కాంత్), 10) హనీ కిడ్స్ (హర్ష) 11) సావాసం, (ఏకరి సత్యనారాయణ)12) డార్క్ స్టోరీస్:(కృష్ణ కార్తీక్),13) మనల్ని ఎవడ్రా ఆపేది (బి.శ్రీనివాసరావు),14) ది ఫైనల్ కాల్: (ప్రణయ్ రాజ్ వంగరి),15) అవతారం: (డా: సతీష్) ఈ 15 చిత్రాలకు 15 కెమెరాలతో క్లాప్, స్విచ్చాన్, గౌరవ దర్శకత్వం చేయించడం విశేషం. తెలుగు సినిమాకు ప్రపంచరికార్డు సాధించేలా ఒకేసారి 15 చిత్రాలు మొదలు పెట్టిన రామసత్యనారాయణను అతిధులంతా అభినందించారు. 2025, ఆగస్టు 15న కొబ్బరికాయలు కొట్టిన ఈ 15 చిత్రాలకు 2026 ఆగస్టు 15కి పూర్తి చేసి గుమ్మడికాయలు కొట్టేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నామని రామసత్యనారాయణ పేర్కొన్నారు. ఈ 15 చిత్రాలకు రీలిస్టూడియోను 25 డిస్కౌంట్ తో ఇస్తున్నందుకు కొంతంకు కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా పేరొందిన 9 సంస్థలు ఈ ప్రారంభోత్సవాన్ని వరల్డ్ రికార్డ్ బుక్స్ లో నమోదు చేశాయి. ఒకేరోజు మొదలై ప్రపంచ రికార్డ్స్ లో నమోదైన ఈ 15 చిత్రాలకు సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ అప్పాజీ పి.ఆర్.ఓ. కావడం విశేషం!!

# వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో కొత్త చిత్రం ప్రారంభం

**సినీ ప్రియులంతా** ఎంతగానో ఎదురుచూస్తున్న వెంకటేష్‌త్రివిక్రమ్ కలయికలో చిత్రానికి మొదటి అడుగు పడిందివిక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో చిత్రం కోసం తెలుగు సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ఇద్దరు ప్రసిద్ధులు ఎట్టకేలకు కొత్త సినిమా కోసం చేతులు కలిపారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభించబడింది. దీంతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచే చిత్రానికి తొలి అడుగు పడింది.సినీ వర్గాలతో పాటు, ప్రేక్షకులలో కూడా వెంకటేష్‌త్రివిక్రమ్ కలయికలో సినిమా పట్ల ఎంతో ఆసక్తి ఉంది. త్రివిక్రమ్ యొక్క ప్రత్యేకమైన కథా శైలి ద్వారా రూపుదిద్దుకున్న పాత్రలో వెంకటేష్ ను చూడటం ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. స్వచ్ఛమైన వినోదం, లోతైన భావోద్వేగాలతో నిండిన కుటుంబ కథా చిత్రాలను అందించడంలో త్రివిక్రమ్ పేరుగాంచారు. ఇప్పుడు త్రివిక్రమ్ మరో ఆకర్షణీయమైన, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే చిత్రాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు.సుప్రసిద్ధ హారిక హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది.ప్రముఖ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేయడం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇది అరుదైన, మాయాజాల కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఇప్పటికే ఆకాశాన్ని తాకుతున్నాయి. త్రివిక్రమ్ శైలి కథలో వెంకటేష్ ను వెండితెరపై చూడటానికి అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు .



# హిందీ రైట్స్ సొంతం చేసుకున్న 'మిరాయ్'

**సూపర్ హీరో** తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్ష హిందీ రైట్స్ సొంతం చేసుకున్న బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్

హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిరాయ్ష్‌లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న మిరాయ్ ఈ సంవత్సరం బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌లలో ఒకటిగా మారనుంది.ఉత్సాహాన్ని మరింత పెంచుతూ బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ 'మిరాయ్ష లోకి వచ్చారు. తన ప్రతిష్టాత్మక బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్, మిరాయ్ హిందీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ సొంతం చేసుకుంది. మిరాయ్ నార్త్ లో మ్యాసివ్ గా రిలీజ్ కానుంది. బాహుబలి, దేవర వంటి తెలుగు బ్లాక్‌బస్టర్‌లతో ధర్మ ప్రొడక్షన్స్ కు సక్సెస్ ఫుల్ ట్రాక్ రికార్డ్ వుంది. ఈ కొలాబరేషన్ మిరాయ్ పై మరింత ఎక్స్ యిట్మెంట్ పెంచింది. ఈ చిత్రం గ్లింప్స్, టీజర్‌కు నేషనల్ వైడ్ గా అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి సింగిల్ వైబ్ ఉంది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. మిరాయ్‌లో మనోజ్ మంచు విలన్‌గా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. మిరాయ్ 2డి , 3డి ఫార్మాట్‌లలో ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇది ట్రూ పాన్‌ఇండియన్ విజువల్ వండర్‌గా ఉండబోతుంది. తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, శ్రియశరణ్, జయరామ్, జగపతి బాబు.





# ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు

**మాహిష్మతి ప్రొడక్షన్స్** బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శకనిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం ఒక పార్వతి ఇద్దరు దేవదాసులుయువతను ఆకట్టుకునేలా ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు కథ. పార్వతి దేవదాసుల ప్రేమ కథకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈసారి ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు టైటిల్ తో ఓ విభిన్నమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

మాహిష్మతి ప్రొడక్షన్స్ బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శక నిర్మాత గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సిద్దార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా రాశి సింగ్ హీరోయిన్ గా నటించారు. రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత ఇతర కీలక పాత్రలు పోషించారు.

రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది.

ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదొక కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ట్రయాంగిల్ లవ్ స్టోరీ. యువతను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు దర్శకనిర్మాత తోట రామకృష్ణ తెలియజేశారు. సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ తో పాటు సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల ఆకట్టుకునే సాహిత్యం అందించారు.

చిత్రం : ఒక పార్వతి ఇద్దరు దేవదాసుల.

నటీ నటులు : సిద్దార్థ్ మీనన్, దిలీప్, రాశి సింగ్, రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత. బ్యానర్ : మాహిష్మతి ప్రొడక్షన్స్

రచన, దర్శకత్వం, నిర్మాత : తోట రామకృష్ణ

మ్యూజిక్ డైరెక్టర్ : మోహిత్ రహమానియాక్

సినిమాటోగ్రాఫర్ : శ్రీనివాసరాజు,

ఎడిటర్ : గన్, గీత రచయితలు : చంద్ర బోస్ (ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్), సుద్దాల అశోక్ తేజ, భాస్కర భట్ల,

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : శరత్ వర్మ,

పిఆర్ఓ : బిరీ (గణేష్, కుమార్) తదితరులు.

# బివిసి బ్యానర్లపై 'మటన్‌సూప్' విడుదల

**రామకృష్ణ వట్టికూటి** సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు(బివిసి) బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి తెరకెక్కిస్తున్న 'మటన్ సూప్షటైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన ప్రముఖ నిర్మాత కె.ఎస్.రామారావు రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మటన్ సూప్ష విట్‌నెస్ ది రియల్ క్రైమ్ ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత కె.ఎస్.రామారావు విడుదల చేశారు.ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్ట్ 15న ఈ నూతన సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నిర్మాత కె.ఎస్.రామారావు మాట్లాడుతూ,పర్వతనేని రాంబాబు సారథ్యంలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి దర్వకత్వంలో రాబోతోన్న చిత్రం 'మటన్ సూప్ష. టైటిల్ పోస్టర్ బాగుంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు.చిత్ర నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ,మా మటన్ సూప్ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన లెజెండరీ ప్రొడ్యూసర్ కె.ఎస్.రామారావుకి ధన్యవాదాలు. మా టీం అందరికీ ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే మేం ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం. మంచి చిత్రంతో రాబోతోన్న మా అందరినీ ఆడియెన్స్ ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. హీరో రమణ్ మాట్లాడుతూ, నా ఫ్రెండ్ రామచంద్ర మంచి కథతో 'మటన సూప్ష తెరకెక్కిస్తున్నారు. మా టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్ అద్భుతంగా వచ్చింది. సినిమా అద్భుతంగా వస్తోంది. పగలు రాత్రి అన్న తేడా లేకుండా మేం అంతా కష్టపడుతున్నాం. మేం తీస్తున్న ఈ మంచి చిత్రాన్ని అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.చిత్ర దర్శకుడు రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ,రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై పర్వతనేని రాంబాబు సారథ్యంలో నేను తెరకెక్కిస్తున్న చిత్రం 'మటన సూప్ష. నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ,రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా చేసుకుని మటన్ సూప్ సినిమాను రూపొందించాం. త్వరలోనే విడుదల చేసేలా సన్నాహాలు చేస్తున్నాం. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు, నిర్మాత అరుణ్ చంద్ర వట్టికూటి, లైన్ ప్రొడ్యూసర్ కొమ్మా రామ కృష్ణ, ఎడిటర్ లోకేష్ కడలి, నటుడు గోవింద్ రాజ్ నీరుడి తదితరులు పాల్గొని కె.ఎస్. రామారావుగాకి ధన్యవాదాలుతెలియజేశారు. నటీనటులు: రమణ్, వర్ష విశ్వనాథ్, జెమినీ సురేష్, గోవింద్ శ్రీనివాస్, శివరాజ్, ఎస్ఆర్‌కే, చరణ్, కిరణ్, గోపాల్ మహర్షి, సునీత మనోహార్, మాస్టర్ విహార్ తదితరులు.



16-08pg10.qxd:16-08pg10.qxd 1/1/02 6:28 AM Page 1



# భారత్, పాక్ మధ్య భీకర పోరు




## సెప్టెంబరు 14న హై ఓల్టేజ్ మ్యాచ్

## ఆసియా కప్‌లో ఆధిపత్యమెవరిదో?

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025కు ఇంకా ఒక నెల కన్నా తక్కువ సమయం మాత్రమే ఉంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. నిరసనలు, బహిష్కరణ పిలుపులు, సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య, భారత్ వర్సెస్ పాకిస్తాన్ సెప్టెంబర్ 14న తమ మొదటి మ్యాచ్‌లో తలపడనున్నాయి. రెండు జట్లు సూపర్ 4కు చేరుకుంటే, ఆ మ్యాచ్ కూడా యుఎఇలోనే జరుగుతుంది. అక్కడి నుంచి ఫైనల్‌కు చేరుకుంటే, ఈ మైదానం మూడోసారి ఇరు జట్ల మధ్య జరిగే మూడో మ్యాచ్‌కు సాక్ష్యంగా నిలుస్తుంది. 8 జట్ల టోర్నమెంట్ విజేతను సెప్టెంబర్ 28న నిర్ణయిస్తారు. ఈ టోర్నమెంట్ యుఎఇలో టి20 ఫార్మాట్‌లో జరగనుంది. ప్రతి ఈవెంట్ లాగానే, భారత్ వర్సెస్ పాకిస్తాన్ ఇందులో కూడా ఒకే గ్రూప్ (ఎ)లో ఉన్నాయి. యుఎఇ లేదా ఒమన్ ఓటమిని చవిచూడకపోతే, ఇరు జట్లు సూపర్4 రౌండ్‌లో కూడా తలపడటం దాదాపు ఖాయం. రెండు జట్లు సూపర్4లో కూడా మొదటి, రెండవ స్థానంలో నిలిచినట్లయితే, ఫైనల్‌లో కూడా తలపడతారు. ఇక ప్రస్తుత ఫామ్‌ను పరిశీలిస్తే, గత ఏడాదిలో టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీం ఇండియా పైచేయి సాధించినట్లు కనిపిస్తోంది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి జట్లను ఓడించింది. మరోవైపు, పాకిస్తాన్ ప్రదర్శన ఒడిదుడుకులతో నిండి ఉంది. రెండు జట్ల మధ్య గ్రూప్ దశతో సహా అన్ని మ్యాచ్‌లు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతాయి. ఇక్కడ పాకిస్తాన్ స్వల్ప పైచేయి సాధించింది. ఈ స్టేడియంలో భారత్, పాక్ మధ్య మొత్తం 3 టి20 మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో పాక్ 2 గెలిచింది. భారత జట్టు ఒక మ్యాచ్ గెలిచింది. మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఆసియా కప్‌లో, భారత్ వర్సెస్ పాకిస్తాన్ ఈ మైదానంలో రెండుసార్లు తలపడ్డాయి. ఒక్కొక్క మ్యాచ్ గెలిచాయి. పాక్ గెలిచిన ఒక అదనపు మ్యాచ్ 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఇండియాను ఓడించింది. యాదృచ్ఛికంగా, ఆ ప్రపంచ కప్, ఆ తర్వాత ఆసియా కప్‌లో ఇండియా ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. అయితే సూర్యకుమార్ నాయకత్వంలో, గౌతమ్ గంభీర్ శిక్షణలో ఉన్న భారత జట్టు బలాన్ని చూస్తే, పాత రికార్డు దానిపై ఎలాంటి ప్రభావం చూపదని అనిపిస్తుంది. ఈ జట్టు గత ఏడాదిలో విభిన్న సామర్థ్యాలు, విభిన్న పరిస్థితులలో ఉన్న జట్లను ఓడించింది. ఇటువంటి పరిస్థితిలో, మరోసారి భారత జట్టు టైటిల్ కోసం పోటీదారుగా ఉంటుంది.




## మహిళల 50 ఓవర్ల

# సిరీస్ భారత్‌దే

## ఆస్ట్రేలియాపై 2 వికెట్లు తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల 50 ఓవర్ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించింది. బ్రిస్బేన్‌లో శుక్రవారం ఆస్ట్రేలియాతో జరిగిన రెండో మ్యాచ్‌లో యాస్టికా భాటియా, రాధా యాదవ్, తనూజా కన్వర్ అర్ధ సెంచరీలు చేయడంతో రెండు వికెట్ల తేడాతో టీమిండియా కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న అలిస్సా హీలీ 87 బంతుల్లో 91 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 265/9 పరుగులు చేసింది. మిగిలిన బ్యాటింగ్ లైనప్ అత్యుత్తమ ప్రదర్శనలు ఇవ్వలేదు భారత్ తరఫున, ఆఫ్‌స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ మిన్ను మణి (3-46), పేసర్లు సైమా ఠాకూర్ (2-30) అత్యుత్తమ వికెట్లు పడగొట్టగా, రాధా, తనూజ, ప్రేమ రావత్, టిటాస్ సాధు తలా ఒక వికెట్ తీసుకున్నారు. ఇక 266 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, యాస్టికా భాటియా 71 బంతుల్లో 66 పరుగులు చేసి నిలదొక్కుకుంది. ఇది ఈ సిరీస్‌లో ఆమె వరుసగా రెండో అర్ధ సెంచరీ. కానీ షఫాలీ వర్మ, తేజల్ హసబ్నిస్, రాఘవ్వీ బిస్ట్ 37 పరుగులు సాధించడంతో, ఇండియా 39వ ఓవర్‌లో 193/7కి పడిపోయింది. కెప్టెన్ రాధా 78 బంతుల్లో 60 పరుగులు చేసి ఔటవడంతో, భారత ఓటమి ఖాయమని చాలామంది భావించారు. కానీ తనుజ, ప్రేమ 8వ వికెట్‌కు 62 బంతుల్లో 68 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. తనుజ 57 బంతుల్లో కీలకమైన 50 పరుగులు చేసి స్క్వేర్ షాట్‌లకు మద్దతును అందించగా, ప్రేమ 33 బంతుల్లో అజేయంగా 32 పరుగులు చేసి ఆటను మలుపు తిప్పింది. దీంతో ఒక బంతి మిగిలి ఉండగానే టీమిండియా 49.5 ఓవర్లలో 266/8తో గెలుపొందింది.

## ప్రపంచ క్రీడల్లో.. ఆనంద్‌కు

# తొలి రోలర్ పతకం




**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రీడలు-2025లో భారత దేశపు మొట్ట మొదటి రోలర్ స్పోర్ట్స్ పతకాన్ని ఆనంద్‌కుమార్ వెల్‌కుమార్ గెలుచుకున్నాడు. శుక్రవారం చైనాలోని చెంగ్డులో జరిగిన ఇన్‌లైన్ స్పీడ్ స్కేటింగ్ ట్రాక్ ఈవెంట్‌లో కాంస్యం సాధించడం ద్వారా ఆనంద్ చరిత్ర సృష్టించాడు. దీంతో ప్రపంచ క్రీడల్లో భారతదేశం తొలిసారిగా రోలర్ స్కేటింగ్ పతకాన్ని గెలుచుకున్న రికార్డు నమోదు చేసింది. పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్ ఈవెంట్‌లో ఆనంద్ 1:22.482 సెకన్లసమయంతో పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ మెడల్‌తో భారతదేశం యొక్క పతకాల సంఖ్యను 3 పతకాలకు (1 రజతం, 2 కాంస్య) తీసుకువెళ్లాడు. ఒకే ఎడిషన్‌లో భారత్ సాధించిన అత్యధిక పతకాల సంఖ్య ఇది. ఆనంద్ 1:22.151 సెకన్ల సమయంతో ప్రాథమిక రౌండ్‌లో మూడవ స్థానంలో నిలిచి, తోటి భారత ఆటగాడు ఆర్యన్‌పాల్ సింగ్ ఘుమాన్‌తో కలిసి సెమీఫైనల్‌కు చేరాడు. ఆ తర్వాత అతను సెమీఫైనల్స్‌లో తన సమయాన్ని మెరుగుపరుచుకుని, మొదటి హీట్‌లో అద్భుతమైన 1:20.355 సెకన్లతో రెండవ స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. తదుపరి అదే హీట్‌లో 6వ స్థానంలో నిలిచిన ఆర్యన్‌పాల్ పోటీ నుండి నిష్క్రమించాడు. ఆనంద్‌కుమార్ చాలా వ్యూహాత్మకంగా ఫైనల్ రేసును చేరుకున్నాడు. అక్కడ అతను ఇద్దరు కొలంబియన్లు, ఒక స్పానిష్ స్కేటర్ తరువాత 4వ స్థానంలోనిలిచాడు. కానీ అదృష్టం అతనికిఅనుకూలంగాఉండటంతో, కొలంబియన్ స్కేటర్లలో ఒకరైన జువాన్ జాకోబో మాంటిల్లా పినిల్లా అనర్హుడిగా ప్రకటించబడ్డాడు. దీంతో ఆనంద్‌కుమార్ కాంస్య పతక విజేతగా ఎంపికయ్యాడు.

## పురుషుల హాకీ నేషనల్స్..

# చండీఘర్, ఉత్తరాఖండ్ విజయం

### హిమాచల్, కాశ్మీర్ డ్రా




**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్‌లో డివిజన్ బి మ్యాచ్‌లలో చండీగఢ్, ఉత్తరాఖండ్‌లు విజయం సాధించగా, హిమాచల్, జమ్మూ కాశ్మీర్‌లు డ్రాతో సరిపెట్టుకున్నాయి. హిమాచల్, జమ్మూ కాశ్మీర్ మధ్య శుక్రవారం జరిగిన మ్యాచ్ 5-5తో డ్రాగా ముగియగా, ఇరు జట్లు ఒక పాయింట్‌ను పంచుకున్నాయి. కాశ్మీర్ తరపున కెప్టెన్ రాజ్‌వీర్ సింగ్ (1, 19, 34) స్కోరింగ్ ఫామ్‌లో ఉండి హ్యాట్రిక్ సాధించాడు. అతని జట్టులో రోహన్‌ప్రీత్ సింగ్ (51), గమన్‌ప్రీత్ సింగ్ (56)లు కూడా గోల్స్ చేశారు. హిమాచల్ తరపున గౌరవ్ కుమార్ (43, 53) రెండు గోల్స్ సాధించగా, అనుజ్ (15), ప్రన్షు చౌదరి (18), సుఖ్‌మన్‌ప్రీత్ సింగ్ (27) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు. రెండవ మ్యాచ్‌లో చండీగఢ్ పూల్ ఎ మ్యాచ్‌లో అరుణాచల్‌పై 4-3 తేడాతో స్వల్ప విజయం సాధించింది. విజేత జట్టుకు రిషవ్ (8), ముహమ్మద్ జాయిద్ (19), ఫతే సింగ్ (31), ప్రభ్జోత్ సింగ్ (33) గోల్స్ చేశారు. కెప్టెన్ అమర్‌జీత్ సింగ్ (17, 36, 53) హ్యాట్రిక్ గోల్స్ చేయడం ద్వారా అద్భుత నైపుణ్యాలను ప్రదర్శించాడు. అయితే, నాలుగు క్వార్టర్లలో అరుణాచల్ ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. ఈ రోజు జరిగిన చివరి మ్యాచ్‌లో ఉత్తరాఖండ్, అస్సాంపై 8-1 తేడాతో ఆధిపత్య విజయం సాధించింది. ఉత్తరాఖండ్ తరపున మహేంద్ర సింగ్ బిష్ట్ (33, 37), రోహిత్ ఐరీ (32, 45), సూరజ్ కుమార్ (55, 60), విశాల్ కుమార్ (2), నవీన్ ప్రసాద్ (14) గోల్స్ సాధించారు. అస్సాం తరపున రోహన్ ఎక్కా (29) ఏకైక గోల్ చేశాడు.




## స్టీపుల్‌చేజ్‌లో..స్వర్ణంతో

# మెరిసిన అంకిత

**న్యూఢిల్లీ:** డబ్ల్యూఎటిసి-సిల్వర్ లెవల్ మీట్, గ్రాండ్‌స్లామ్ జెరూసలేంలో ఒలింపియన్ అంకితా ధ్యాని 2000 మీటర్ల మహిళల స్టీపుల్‌చేజ్ జాతీయ రికార్డును బద్దలు కొట్టి బంగారు పతకాన్ని గెలుచుకుంది. శుక్రవారం జరిగిన ఈవెంట్‌లో అంకిత 6:13.92 సెకన్ల సమయంతో టైటిల్‌ను గెలుచుకుని, పరుల్ రికార్డును 0.46 సెకన్ల తేడాతో అధిగమించింది. దీంతో ఆమెను ఈ విభాగంలో ఆల్‌టైమ్ ఆసియా టాప్ లిస్ట్‌లో రెండవ స్థానానికి చేర్చింది. ఈసారి ఆమెను 2025లో టాప్ 10 అత్యుత్తమ ర్యాంకుకు తీసుకువెళుతుంది. ఈ విజయం మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేస్ ఈవెంట్‌లో రోడ్ టు టోక్యో రేసుకు భారీ ర్యాంకింగ్ పాయింట్లను పొందడంలో ఆమెకు సహాయపడుతుంది. దాదాపు 1,200 పాయింట్ల లాభంతో, అంకిత రోడ్ టు టోక్యో ర్యాంకింగ్స్‌లో 35వ స్థానానికి ఎగబాకుతుందని అంచనా. ఈ టోర్నమెంట్ ఈ నెలాఖరులో ముగియనుంది. కాగా అంకిత ఈ సంవత్సరం అసాధారణ ఫామ్‌లో ఉంది. ఈ సంవత్సరం తన 3000 మీటర్ల స్టీపుల్‌చేస్ వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన నుండి దాదాపు ఒక నిమిషం తక్కువ చేసి 2025 ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలలో చారిత్రాత్మక రజత పతకాన్ని సాధించింది.

## అక్టోబరునాటికి ఇండో-యుఎస్

# వాణిజ్య ఒప్పందం

### 25న అమెరికా బృందం భారత్‌కు రాక: వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వల్



**న్యూఢిల్లీ,ఆగస్టు 15:** అమెరికాభారత్ వాణిజ్య ఒప్పందం చివరి దశకు వచ్చింది. ఇరు దేశాల మధ్య ఒప్పందం సెప్టెంబర్, అక్టోబర్ నాటికి పూర్తవుతుందని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వల్ తెలిపారు. ఇందుకోసం అమెరికా ముమ్మరంగా చర్చలు చేస్తున్నట్లు చెప్పారు. తదుపరి చర్చల కోసం అమెరికా బృందం ఆగస్టు 25న భారత్‌కు వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదు సార్లు వాణిజ్య ఒప్పంద చర్చలు జరిగాయి. తాజాగా ఆరో విడత చర్చల కోసం ఆగస్టు చివరి వారంలో అమెరికా బృందం భారత్‌కు రానుంది. భారత్‌తో వాణిజ్య చర్చలపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ కీలక వ్యాఖ్యలు చేసిన తరుణంలో భారత్ ఈ మేరకు స్పందించింది. అంతకుముందు అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో భారత్ కాస్త మొండిగా వ్యవహరిస్తోందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ వ్యాఖ్యానించారు. సుంకాలు విధించినప్పటికీ వాణిజ్య చర్చల విషయంలో భారత్ కాస్త కూడా వెనక్కి తగ్గడం లేదని అన్నారు. దీనివల్ల చర్చలు నెమ్మదిగా సాగుతున్నట్లు వెల్లడించారు. స్విట్జర్లాండ్, భారత్ సహా ఇంకా కొన్ని పెద్ద వాణిజ్య ఒప్పందాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. అక్టోబర్ నాటికి సుంకాలకు సంబంధించిన చర్చలను ముగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు అనుగుణంగా ట్రంప్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారత్‌పై 50శాతం సుంకాల భారాన్ని మోపారు. ముందుగా 25శాతం సుంకాలను విధించిన ఆయన, ఆ తర్వాత దానిని మరో 25 శాతం పెంచి 50 శాతానికిచేశారు. అయితే, ట్రంప్ టారిఫ్‌లకు భారత్ కూడా దీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, పాలఉత్పత్తుల రంగం, మత్స్య కారుల ప్రయోజ నాలే తమకు ముఖ్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామని భరోసా ఇచ్చారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు కొనసాగు తున్నప్పటికీ భారత్‌తో పూర్తిస్థాయి చర్చల్లో పాల్గొంటామని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ ఇప్పటికే స్పష్టం చేశారు. అమెరికా తాజాగా పెంచిన సుంకాలు అమల్లోకి రాకముందే ఆదేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కోసం ప్రధాని నరేంద్ర మోడీ త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికార వర్గాలు చెప్పాయి.




## జిఎస్టీలో ఇక రెండే శ్లాబులు!

### దీపావళినాటికి అమలుచేసే లక్ష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** నిత్యావసరాల ఉత్పత్తుల్లో కొనుగోలుచేసే వస్తువులపై జిఎస్టీ రేట్లు తగ్గిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. దీపావళి నాటికి రేట్లు తగ్గించి పండగ ఆనందం రెట్టింపు చేస్తామన్నారు. ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా జిఎస్టీపై కీలకప్రకటనచేసింది. జిఎస్టీలో ఇకపై రెండు శ్లాబులే ఉంటాయని కొన్ని ఉత్పత్తులకు మాత్రమే ప్రత్యేక రేట్లు వర్తిస్తాయని తెలిపింది. ప్రస్తుతం 5,12,18,28 శాతం శ్లాబులున్నాయి. గత ఎనిమిదేళ్లలో జిఎస్టీపరంగా తమ ప్రభుత్వం అనేకసంస్కరణలు తెచ్చిందని ప్రధానిమోడీ ఎర్రకోట బురుజుపైనుంచి ప్రసంగిస్తూ చెప్పారు. మలివిడత సంస్కరణలు తెస్తున్నామని సామాన్యులకు ఉపశమనం కలుగుతుందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా మేలుజరుగుతుందన్నారు. నిత్యం వినియోగించే వస్తువులు ధరలు తగ్గడంవల్ల దేశ ఆర్థికవ్యవస్థ మరింతశక్తివంతం అవుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్రాలకు చెందిన మంత్రులతో కూడిన బృందాన్ని జిఎస్టీ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. వీటిలో స్టాండర్డ్, మెరిట్ వంటి రెండురేట్లు మాత్రమే ఉంటాయని వివరించింది.

## 27.35 బిలియన్ డాలర్లకు

# పెరిగిన వాణిజ్యలోటు!

## వాణిజ్యం




ఎచెౌ=క్ష్లోఫ్ర్మ్స్యు?(న్మీస్నబ'**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ ఎగుమతులు రెండునెలలుగా క్షీణత నమోదుచేసిన తర్వాత జులైలో మళ్లీ పుంజుకున్నాయి. 7.29శాతం వృద్ధితో 37.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దిగుమతులు 8.6శాతంపెరిగి 64.59 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫలితంగా వాణిజ్యలోటు 8 నెలల గరిష్టమైన 27.35 బిలియన్ డాలర్లుగా ఉంది. గత ఏడాది నవంబరులో 31.77 బిలియన్ డాలర్ల లోటు తర్వాత ఇదే అత్యధిక వాణిజ్యలోటు. ఏప్రిల్ జులై నెలలమధ్యలో ఎగుమతులు 149.2 బిలియన్ డాలర్లు ఉంటే దిగుమతులు 125.52 బిలియన్ డాలర్లకుపెరాగాయి. గత ఏడాదితోపోలిస్తే ఎగుమతులు 3.07శాతం, దిగుమతులు 5.36శాతం చొప్పున పెరిగాయి. వాణిజ్యలోటు 94.81 బిలియన్ డాలర్లుగా ఉంది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ వస్తుసేవల ఎగుమతులు మెరుగైన వృద్ధిని సాధించాయని వాణిజ్యకార్యదర్శి సునీల్‌వర్త్వాల్ అన్నారు. ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ రత్నాభరణాలు, ఔషధ,రసాయనాల రంగాలు ఇందుకుదన్నుగా నిలిచాయి. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధికంటే మన ఎగుమతుల వృద్ధి అధికంగా ఉంది. జులైలో ఇంజినింగ్ 13.75శాతం వృద్ధితో 10.42 బిలియన్‌డాలర్లు ఎలక్ట్రానిక్స్ 34శాతం వృద్ధితో 3.76 బిలియన్ డాలర్లు, రత్నాభవరణాలు 29శాతంపెరిగి 2.4బిలియన్ డాలర్లు, ఔషధాలు 14శాతంపెరిగి 2.7 బిలియన్ డాలర్లు, రసాయనాలు 7.19శాతం పెరుగుదలతో 2.46 బిలియన్ డాలర్లు నమోదుచేసాయి. ఇక పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 25శాతం తగ్గి 4.34 బిలియన్ డాలర్లకుచేరాయి. ముడిచమురు పసిడి దిగుమతులు వరుసగా 7.46శాతం, 13.83శాతం పెరిగి 15.57 బిలియన్ డాలర్లు, 3.93 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. సేవలరంగంలో ఎగుమతులు జులైలో 30.60 బిలియన్ డాలర్లుకాగా ఈఏడాది గతనెలలో 31.03 బిలియన్ డాలర్లు అయ్యాయి. అలాగే సేవలరంగ దిగుమతులు కూడా 15.40 బిలియన్ డాలర్లవరకూ ఉన్నట్లు అంచనా. జులైలో అమెరికాకు 19.94శాతంపెరిగి 8.01 బిలియన్ డాలర్ల ఎగుమతులుజరిగితే దిగుమతులు 13.78శాతంపెరిగి 4.55 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. చైనాకు ఎగుమతులు 27.39శాతంపెరిగి 1.34బిలియన్ డాలర్లు, దిగుమతులు 19.97శాతం పెరిగి 5.75 బిలియన్‌డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

# వారాంతంలో స్వల్పంగా తగ్గిన పసిడి!

**ముంబయి, ఆగస్టు 15:** వారాంతంలో పసిడిధరలు కొంతమేర తగ్గాయి. లక్ష రూపాయలు దాటిన బంగారం ధరలు మళ్లీ కిందకు దిగివస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం బులియన్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రోజు 100 గ్రాముల పసిడి ధర రూ.1100 తగ్గింది. ఇండియా అమెరికా దేశాల మధ్య జరుగుతున్న సుంకాల వార్ దెబ్బకి పసిడి ధరల్లో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆగస్టు తొలి వారంలో 10 గ్రాముల ధర దాదాపు రూ. 7 వేలకు పైగానే పెరిగింది. వచ్చే పండుగ సీజన్ నేపథ్యంలో ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 శుక్రవారం బంగారం ధరలను పరిశీలిస్తే 24 క్యారట్ల గ్రాము బంగారం 11 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,124 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,280 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,593 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1100 తగ్గి రూ. 10,12,400 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.1000 తగ్గి రూ. 9,28,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర రూ.800 తగ్గి 100 గ్రాములు రూ.7,59,300 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,930 గా నమోదైంది. విజయవాడ విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,930 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,700 గా నమోదైంది. ముంబైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,930 గా నమోదైంది.



## ఎస్ అండ్ పి గ్లోబల్..

## భారత్ రేటింగ్ 'ట్రిపుల్ బి'



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ సార్వభౌమ క్రెడిట్‌రేటింగ్ ట్రిపుల్ బికి పెరిగింది. ఎస్ అండ్ పి గ్లోబల్‌రేటింగ్స్ 18 ఏళ్ల తర్వాత మన దేశ క్రెడిట్‌రేటింగ్ సవరించింది. బలమైన ఆర్థికవృద్ధి ఉందని, భవిష్యత్ అంచనాను స్థిరత్వంగా సవరించింది. ప్రపంచంలోని అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటి అని వెల్లడించింది. ఐదారేళ్లనుంచి ప్రభుత్వ వ్యయాల్లో ఉన్నత ప్రమాణాలున్నాయని వెల్లడించింది. అమెరికా ట్యారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపించవని కూడా స్పష్టంచేసింది. అమెరికాకు మన దేశ ఎగుమతులపై 50శాతంసుంకాలు విధించినా వృద్ధి మందగించబోదని వాణిజ్యంపై భారత్ తక్కువ ఆధారపడిందని, సుమారు 60శాతం ఆర్థికవృద్ధి దేశీయ వినియోగంనుంచే వస్తోందని వెల్లడించింది. రేటింగ్ సవరణపై ఆర్థిక మంత్రిత్వశాఖ సంతోషం వ్యక్తంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో మన దేశ ఆర్థికవ్యవస్థ చురుగ్గా ముందుకుసాగుతోందని ఎస్‌అండ్‌పి తన సోషల్‌మీడియాలోపోస్టుచేసింది.

## భారీ రుణభారంలో అమెరికా!

### 37 లక్షలకోట్ల డాలర్లకు చేరిన రుణం

**న్యూయార్క్, ఆగస్టు 15:** ప్రపంచదేశాలపై సుంకాలు విధించి అమెరికా తన ఆర్థికలోటును తగ్గించుకోవాలని చూస్తున్నప్పటికీ రుణభారంలో అగ్రగామిగా నిలిచింది. మొత్తం రుణదాతలకు అమెరికా ఇప్పటివరకూ 37 లక్షలకోట్ల డాలర్లు చెల్లించాల్సి ఉంది. అమెరికా జిడిపిలో 122శాతానికి సమానం. మూడునెలలకు రుణభారం సుమారు లక్షలకోట్ల డాలర్లుపెరుగుతోంది. 2020 కొవిడ్‌సమయంలో అత్యధికంగా రుణాలు, జిడిపి నిష్పత్తిలో రుణాలు 133శాతానికి చేరింది. ప్రపంచంలోనే ఈనిష్పత్తి అధికంగా ఉన్న మొదటి పదిదేశాల్లో అమెరికా కూడాఉంది. అమెరికా ఆర్థికవ్యవస్థ పరిమాణం 30.3 లక్షలకోట్లు డాలర్లుకాగా ఆదేశ రుణభారం అంతకుమించి 37 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. పన్నువసూళ్ల కంటే వ్యయాలు అధికంగాచేస్తే లోటు వస్తుంది. ఈ లోటు భర్తీకి రుణాలపైనే ఆధారపడాలి. ప్రస్తుతం రుణపరిమితిని అమెరికా కాంగ్రెస్ నిర్దేశిస్తుంది. పరిమితి చేరుకున్న తర్వాత కాంగ్రెస్ పెంచకపోతే ప్రభుత్వ రుణాలు తీసుకోవడం సాధ్యంకాదు. 37 లక్షలకోట్ల డాలర్లలో 27 లక్షలకోట్లు డాలర్లు దేశీయంగా తీసుకున్నవే. మొత్తంరుణాల్లో అమెరికా ప్రైవేటు పెట్టుబడిదారులు 42శాతం వాటాగా ఉంటే ప్రభుత్వసంస్థలు ట్రస్టుల వాటా 20శాతంగాను ఫెడ్‌రజర్వువాటా 13శాతంగాను విదేశీ పెట్టుబడి దార్ల వాటా 25శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.